అనుదినం... జనస్వరం
నవతెలంగాణ
శుక్రవారం 11-8-2023 సమగ్ర తెలుగు దినపత్రిక
సంపుటి : 9 సంచిక : 173 | Published from Karimnagar, Rangareddy, Hyderabad, Khammam | www.navatelangana.com | 10 పేజీలు వెల : 6.50



వ్యాపారులకు పరిహారం ఇవ్వాలి

- నూహ్‌లో దుకాణాలను కూల్చిన అధికారులపై చర్యలు తీసుకోవాలి
- హర్యానాలో పర్యటించిన సీపీఐ(ఎం) బృందం

2లో

ఎందుకింత కక్ష?

న్యూస్‌క్లిక్ పోర్టల్‌పై కొనసాగుతున్న వేధింపుల పర్వం

- 2021లోనే దాడులు...సోదాలు
- తాజాగా ఫ్లాటు జప్తు
- ఆర్థిక అవకతవకలంటూ నిరాధార ఆరోపణలు



న్యూఢిల్లీ : తనకు వ్యతిరేకంగా గొంతు విప్పే వారంటే ప్రధాని నరేంద్ర మోడీ ఎంతమాత్రం ఇష్టపడరు. అలాంటిది ఓ స్వతంత్ర మీడియా సంస్థ తన ప్రభుత్వంపై ఆధారాలతో సహా విమర్శలు చేస్తుంటే ఆయనకు రుచిస్తుందా? నిజాలు నిర్భయంగా చెబుతుంటే ఊరుకుంటారా? అందుకే తన చెప్పుచేతల్లో నడిచే సీబీఐ, ఈడీ, ఐటీ వంటి దర్యాప్తు సంస్థలను ఉసిగొల్పుతారు. దాడులు చేయిస్తారు. ఆస్తులు జప్తు చేయిస్తారు. కోర్టుల చుట్టూ తిప్పుతారు. అప్పుడు కానీ ఆయన మనసు శాంతించదు.

తాజాగా ఆన్‌లైన్ న్యూస్ పోర్టల్ 'న్యూస్‌క్లిక్' ఎడిటర్-ఇన్-చీఫ్ ప్రబీర్ పుర్కాయస్థకు చెందిన ఫ్లాట్‌పై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు దాడి చేసి జప్తు చేసిన ఉదంతం భావ ప్రకటనా స్వేచ్ఛకు గొడ్డలిపెట్టు లాంటిది. వాస్తవానికి న్యూస్‌క్లిక్ పోర్టల్‌పై కక్షసాధింపు చర్యలు చేపట్టడం ఇది మొదటిసారి కాదు. పోర్టల్ కార్యాలయం పైన, పుర్కాయస్థ నివాసం పైన 2021 ఫిబ్రవరి 9న ఈడీ దాడి చేసింది. వరుసగా ఐదు రోజుల పాటు పోర్టల్‌తో సంబంధమున్న ఎనిమిది ప్రాంతాలలో ఒకేసారి విస్తృతంగా సోదాలు చేసింది. పుర్కాయస్థతో పాటు మరో సంపాదకుడు ప్రంజల్ పాండే నివాసం పైన, ఎడిటోరియల్, అకౌంట్స్ విభాగాలకు చెందిన ఐదుగురు సిబ్బంది నివాసాల పైన కూడా దాడులు జరిగాయి. అదే రోజు రాత్రి మరో ఆరుగురు సిబ్బంది నివాసాలపై దాడి చేశారు. కార్యాలయంలో 38 గంటల పాటు జరిగిన సోదాలు 10వ తేదీ రాత్రి ముగిశాయి. కానీ పుర్కాయస్థ నివాసంలో ఏకంగా 113 గంటల పాటు సోదాలు ...9లో

నిర్భయంగా ముందడుగు

న్యూస్‌క్లిక్ వైఖరిని ప్రభుత్వం జీర్ణించుకోలేకపోతోంది. అయితే ప్రభుత్వ దాష్టీకాన్ని చూసి న్యూస్‌క్లిక్ సిబ్బంది భయపడడం లేదు. వేధింపులకు వెరవడం లేదు. ఆర్థిక అవకతవకల ఆరోపణలు వారిని ఏ మాత్రం బాధించడం లేదు. ఇంత జరుగుతున్నా పోర్టల్ సిబ్బంది రాత్రింబవళ్లూ పని చేస్తూ విధినిర్వహణలో తలమునకలై ఉన్నారు. హ్యాట్సాఫ్....




నెరవేరిన ప్రతిపక్షాల లక్ష్యం

ప్రధానిని సభకు రప్పించి, మాట్లాడించిన అవిశ్వాసం

ప్రధాని మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం మూజువాణి ఓటుతో వీగి పోయింది. అయితే ప్రతిపక్షాల లక్ష్యం మాత్రం నెరవేరింది. ప్రధాని మోడీని సభకు రప్పించి, మాట్లాడించాలనే ప్రతిపక్షాల వైఖరి విజయ వంత మైంది. ప్రధాని మోడీ సుదీర్ఘంగా 2:13 నిమిషాలు మాట్లాడారు. ప్రతిపక్ష సభ్యులు వాకౌట్ చేశారు. కాంగ్రెస్ ఎంపీ గౌరవ్ గొగోయ్ ప్రతిపాదించిన ఈ అవిశ్వాస తీర్మానంపై మంగళవారం ప్రారంభమైన చర్చలో ప్రధాని మోడీ, తీర్మానం ప్రవేశపెట్టిన కాంగ్రెస్ ఎంపీ గౌరవ్ గొగోయ్‌తో కలిపి దాదాపు 27 పార్టీలకు చెందిన మొత్తం 59 మంది సభ్యులు పాల్గొన్నారు. గురువారం ప్రధాని సమాధానం తరువాత చర్చ ముగిసింది.

- ప్రతిపక్షాల వాకౌట్... చర్చకు టీడీపీ దూరం
- మూజువాణి ఓటుతో వీగిన అవిశ్వాసం

- చర్చలో 27 పార్టీల నుంచి 59 మంది సభ్యులు
- మూజువాణి ఓటుతో వీగిన అవిశ్వాసం

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

లోక్‌సభ ప్రారంభం కాగానే ప్రతిపక్ష ఎంపీలు ప్రధాని ఎక్కడని ప్రశ్నిస్తూ వెల్‌లోకి దూసుకెళ్లారు. ప్లకార్డులు చేబూని నినాదాల హోరెత్తించారు. ప్రతిపక్షాల ఆందోళన మధ్యే లోక్‌సభ స్పీకర్ ప్రశ్నోత్తరాలను ప్రారంభించారు. కొద్ది సేపు ప్రశ్నోత్తరాలు ...9లో

అధిర్ రంజన్ చౌదరి సస్పెండ్

వివరాలు 2లో

మణిపూర్‌లో శాంతి నెలకొల్పుతాం

లోక్‌సభలో ప్రధాని మోడీ

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

మణిపూర్‌లో త్వరలో శాంతిని నెలకొల్పుతామని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పేర్కొన్నారు. లోక్‌సభలో అవిశ్వాస తీర్మానంపై జరిగిన చర్చకు సమాధానం ఇస్తూ సుదీర్ఘంగా 213 నిమిషాల పాటు మాట్లాడారు. "ఈశాన్య రాష్ట్రాల భావోద్వేగాలను అర్థం చేసుకోవడానికి కాంగ్రెస్ ఎన్నడూ ప్రయత్నించలేదు. నేను 50 సార్లు సందర్శించాను. మణిపూర్‌లో ప్రభుత్వ కార్యాలయాల్లో మహాత్మాగాంధీ ...2లో

ఆత్మస్తుతి...పరనింద


ప్రధాని సుదీర్ఘ ప్రసంగం

అవిశ్వాస తీర్మానంపై లోక్‌సభలో జరిగిన చర్చకు ప్రధాని నరేంద్ర మోడీ ఇచ్చిన సమాధానం ఆత్మస్తుతి, పరనిందతో సాగింది. అవిశ్వాస తీర్మానం వీగిపోతుందని ప్రతిపక్షాలకు తెలియనిదేమీ కాదు. అయితే మణిపూర్‌లో జరుగుతున్న అకృత్యాలపై నెలల తరబడి మౌనం వహించిన ప్రధాని, చివరికి విధిలేక తప్పనిసరి పరిస్థితులలో తీర్మానంపై చర్చకు సమాధానం ఇవ్వాల్సి ...2లో

అవిశ్వాసం శక్తివంతమైనది

ప్రధానమంత్రిని సభకు రప్పించింది

లోక్‌సభలో కాంగ్రెస్ పక్షనేత అధిర్ రంజన్ చౌదరి



ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలోని ప్రభుత్వంపై ప్రతిపక్షాలు ప్రతిపాదించిన అవిశ్వాస తీర్మానంపై చర్చలో పాల్గొన్న కాంగ్రెస్ ప్రతిపక్ష నేత అధిర్ రంజన్ చౌదరి బీజేపీపై తీవ్రంగా విరుచుకు పడ్డారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా బుధవారం చేసిన 'క్విట్ ...2లో

వీఆర్ఏల సర్దుబాటు నిలిపివేత

విచారణ నాలుగు వారాలకు వాయిదా : హైకోర్టు



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

వీఆర్ఏల సర్దుబాటును హైకోర్టు నిలిపివేసింది. వీఆర్ఏలను ఇతర శాఖల్లో సర్దుబాటు చేస్తూ ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులను హైకోర్టు సస్పెండ్ చేసింది. జులై 24న జీవోకు ముందున్న స్థితిని యథాతథంగా కొనసాగించాలని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. 16,758 వీఆర్ఏలకు పే స్కేల్ అమలు చేస్తూ లోయర్ గ్రేడ్ సర్వీస్, రికార్డు అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్లుగా ఇతర శాఖల్లోకి బదిలీ చేస్తూ ఇటీవల ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న విషయం విదితమే. అందులో భాగంగానే జీవోను, మార్గదర్శకాలను విడుదల చేసింది. ఉద్యోగ విరమణ వయసు దాటిన మరో 3,797 వీఆర్ఏల వారసులకు కారుణ్య నియామకాలు చేపట్టాలని నిర్ణయించింది. సర్వీసు నిబంధనలకు విరుద్ధంగా వీఆర్ఏల సర్దుబాటు ప్రక్రియ జరిగిందనీ, తమను రెవెన్యూ శాఖలోనే కొనసాగించాలని ...9లో


గ్రూప్-2 అభ్యర్థులపై లాఠీచార్జీ

చెదరగొట్టే సమయంలో పోలీసుల అత్యుత్సాహం



- టీఎస్‌పీఎస్సీ కార్యాలయం ముట్టడి ఉద్రిక్తం
- వేలాదిగా తరలొచ్చిన బాధితులు
- రాతపరీక్షలను వాయిదా వేయాల్సిందే
- కమిషన్ కార్యదర్శిని కలిసిన అభ్యర్థులు
- రెండు రోజుల్లో నిర్ణయం తీసుకుంటామని హామీ

వివరాలు 9లో





హైదరాబాద్ భవిష్యత్ కోసమే

మెట్రో విస్తరణ

నగరంలో రద్దీ, కాలుష్యం తగ్గేలా చర్యలు


- విశ్వనగరంగా మారాలంటే ప్రజారవాణా వ్యవస్థను బలోపేతం చేయాల్సిందే : మంత్రి కేటీఆర్
- ఎయిర్‌పోర్టు మెట్రో ఎక్స్‌ప్రెస్ వేపై ప్రత్యేక చర్చ

వివరాలు 2లో

రుణాలపై స్థిర వడ్డీ రేట్లు

గృహ, వాహన ఇతర వాటికీ వర్తింపు

- త్వరలో విధివిధానాలు : ఆర్బీఐ వెల్లడి
- కీలక వడ్డీ రేట్లు యథాతథం



ముంబయి : రుణ గ్రహీతలకు అధిక వడ్డీ రేట్ల నుంచి ఉపశమనం కల్పించేలా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిర్ణయం తీసుకుంది. తరుచుగా మారుతున్న వడ్డీ రేట్లతో అయోమయంలో ఉన్న వారికి ఇది ఊరట కల్పించనుంది. ముఖ్యంగా ప్రయివేటు విత్త సంస్థలు అప్పులిచ్చే సమయంలో ...2లో

బుద్వేల్ భూముల వేలంలో

ఆదాయం రూ.3625.73 కోట్లు

స్టే విధించేందుకు నిరాకరించిన హైకోర్టు



- 100 ఎకరాల్లో 14 ప్లాట్లు ఆన్‌లైన్‌లో వేలం
- ఎకరం అత్యధిక ధర రూ.41.25 కోట్లు
- అత్యల్పంగా రూ.33.25 కోట్లు

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి

రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ పరిధిలోని బుద్వేల్ భూములు ప్రభుత్వ భూములేనని హైకోర్టు స్పష్టం చేసింది. ఆ భూముల వేలంపై స్టే ఇచ్చేందుకు నిరాకరించింది. దీంతో హెచ్ఎమ్‌డీఏ అధికారులు గురువారం ఆన్‌లైన్‌లో ప్లాట్లు వేలం వేశారు. షెడ్యూల్ ప్రకారం గురువారం ఉదయం 11 గంటలకు వేలం ప్రారంభమైంది. మొత్తం వంద ఎకరాల్లో 14 ప్లాట్లకు వేలం ...9లో

పింఛన్ నిధులు ప్రచారానికి!

మోడీ ప్రభుత్వ నిర్వాకం | ఆయుష్మాన్ భారత్‌లోనూ అవకతవకలు | నిగ్గు తేల్చిన కాగ్



వృద్ధాప్య పింఛన్ల కోసం కేటాయించిన నిధులను నరేంద్ర మోడీ ప్రభుత్వం దారి మళ్లిస్తోంది. పోనీ ఆ నిధులను వేరే ఇతర ప్రజోపయోగ పథకాలకు ఖర్చు చేస్తున్నారా అంటే అదీ లేదు. ప్రభుత్వ పథకాల ప్రచారం కోసం ఈ సొమ్మును ఖర్చు చేస్తున్నారట. ఇదేదో ప్రతిపక్షాలో, గిట్టని వారో చేసిన ఆరోపణ కాదు. కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ పనితీరుపై లోక్‌సభకు సమర్పించిన ఆడిట్ నివేదికలో కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ ఆఫ్ ఇండియా (కాగ్) ఈ విషయాన్ని వేలెత్తి చూపింది. వృద్ధాప్య పెన్షన్లు సహా జాతీయ సామాజిక సహాయ కార్యక్రమాల (ఎన్ఎస్ఏపీ) కోసం ఖర్చు చేయాల్సిన డబ్బును కూడా గ్రామీణాభివృద్ధి శాఖ ప్రచార ఆర్భాటాలకు వెచ్చిస్తోందని కాగ్ తన నివేదికలో తెలియజేసింది.



న్యూఢిల్లీ : 'వివిధ ఎన్ఎస్ఏపీ ఉప పథకాల కింద పెన్షన్ చెల్లింపుల కోసం రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు ఈ కేటాయింపులను ఉద్దేశించారు. అయితే ఈ నిధులను కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ దారి మళ్లించినట్లు మా ఆడిట్‌లో తేలింది' అని కాగ్ వివరించింది. గ్రామీణాభివృద్ధి శాఖ తన కార్యక్రమాలు, పథకాలకు ప్రచారం కల్పించేందుకు దేశంలోని వివిధ ప్రాంతాలలో హోర్డింగులు ఏర్పాటు చేసింది. ఇందుకోసం 2017 జూన్‌లో రూ.39.15 లక్షలు, అదే సంవత్సరం ఆగస్టులో రూ.2.44 కోట్లు మంజూరు చేసింది. గ్రామ సమృద్ధి, స్వచ్ఛ భారత్ సహా పలు పథకాల ప్రచారానికి ఈ నిధులను వెచ్చించారు. సొమ్మొకడిది సోకొకడిది అన్న చందంగా ఖర్చు చేసిందేమో ఎన్ఎస్ఏపీ కార్యక్రమాలకు కేటాయించిన నిధులు. కానీ ప్రచారం కల్పించిన పథకాల జాబితాలో ఆ కార్యక్రమాల ఊసే లేదు. మరోవైపు ఎన్ఎస్ఏపీ కింద ...9లో

అర్వింద్‌వి దిగజారుడు మాటలు

నిజామాబాద్ ఐటీ గురించి అవాకులు..చవాకులు



- బండికి ఎక్కడేం మాట్లాడాలో తెలియదు
- కాళేశ్వరంపై బీజేపీది తప్పుడు ప్రచారం : ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఫైర్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

'రాష్ట్రం అన్ని రంగాల్లో నూతన ఉత్తేజంతో అభివద్ధిలో దూసుకుపోతోంది. నిజామాబాద్ జిల్లా కూడా దీనికి మినహాయింపు కాదు. అక్కడి ఐటీ హబ్ గురించి ఎంపీ ధర్మపురి అర్వింద్ దారుణాతి దారుణంగా మాట్లాడుతున్నారు. ఆయనవి అవాకులు చవాకులే. పదేండ్లల్లో నిజామాబాద్ జిల్లాలో జరిగిన అభివృద్ధిలో బీజేపీ భాగస్వామ్యం సున్నా. ఐటీ హబ్‌తో జిల్లా దశ దిశ మారబోతోంది. ఉద్యోగాల కల్పనపై అర్వింద్ మాట్లాడినవన్నీ అబద్ధాలే' అని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విమర్శించారు. ఎమ్మెల్యే గణేష్ బిగాల, ఆర్టీసీ ...9లో

నవతెలంగాణపై స్పందన
ఫోన్ చేయాల్సిన నంబరు : 9490099016

పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నవతెలంగాణలో మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తెస్తే.. పత్రికకు మరింత పదునుపెట్టే వీలుంటుంది. ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 6 గంటలవరకూ పత్రికపై మీ అభిప్రాయాలను 9490099016కు తెలియచేయవచ్చు. మీరు చెప్పేది స్పష్టంగా, సూటిగా, క్లుప్తంగా ఉండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే మా అడ్రస్ : స్పందన, నవతెలంగాణ తెలుగు డైలీ, ఎం.హెచ్ భవన్, ప్లాట్ నెం.21/1, ఆజామాబాద్, ఆర్టీసీ కళ్యాణ మండపం దగ్గర, బాగ్‌లింగంపల్లి, హైదరాబాద్ - 20.

హైదరాబాద్‌లో.. బంగారం ధరలు
(10 గ్రాములకు రూ.లలో)

24 క్యారెట్లు	- 59,670	▼ 280
22 క్యారెట్లు	- 54,700	▼ 250
కిలో వెండి	- 76,200	▼ 500

చికెన్ ధరలు
హైదరాబాద్
బ్రాయిలర్ చికెన్

ఫారం రేటు	రూ. 96
రిటైల్ (లైవ్)	రూ. 118
స్కిన్‌తో	రూ. 171
స్కిన్‌లెస్	రూ. 195

మణిపూర్‌లో శాంతి నెలకొల్పుతాం



(మొదటిపేజీ తరువాయి)

చిత్రపటాన్ని అనుమతించనప్పుడు ఎవరి ప్రభుత్వం ఉంది, పాఠశాలల్లో జాతీయ గీతాన్ని అనుమతించకూడదని నిర్ణయం తీసుకున్నప్పుడు మణిపూర్‌లో ఎవరి ప్రభుత్వం ఉంది?... వారి (ప్రతిపక్ష) బాధ సెలెక్టివ్. వారు రాజకీయాలకు అతీతంగా ఆలోచించలేరు" అని అన్నారు. మణిపూర్‌లో శాంతిని నెలకొల్పేందుకు ప్రతిజ్ఞ చేశారు. "నిందితులను శిక్షించి రాష్ట్రంలో శాంతి భద్రతలను నెలకొల్పేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పగలు రాత్రి శ్రమిస్తున్నాయి. మణిపూర్ ప్రజలకు దేశం మొత్తం అండగా ఉంటుందని నేను వారికి భరోసా ఇవ్వాలనుకుంటున్నానుసస అని ప్రధాని మోడీ అన్నారు. నిందితులను శిక్షించడానికి ప్రభుత్వం సాధ్యమైనదంతా చేస్తుందని, త్వరలో శాంతి నెలకొంటుందని మణిపూర్ ప్రజలకు భరోసా ఇచ్చారు. "ఈశాన్య రాష్ట్రాల సమస్యలన్నింటికీ మూల కారణం కాంగ్రెస్ మునుపటి విధానాలే" అని విమర్శించారు. "ప్రపంచం భారతదేశాన్ని గౌరవిస్తుంది. ఎందుకంటే దేశంలోని ప్రజలు తమపై, దేశంపై నమ్మకం ఉంచడం ప్రారంభించారు. ప్రజల విశ్వాసాన్ని విచ్ఛిన్నం చేయవద్దు" అని అన్నారు.

ప్రతిపక్షాలు కేంద్రంపై పదేపదే అవిశ్వాసం పెట్టి అభాసుపాలవుతున్నాయని, వారి అవిశ్వాస తీర్మానాల వల్ల ప్రభుత్వంపై ప్రజలకు మరింత విశ్వాసం పెరుగుతోందని అన్నారు. బహుశా ఆ భగవంతుడే దిగొచ్చి.. ప్రతిపక్షాలకు అవిశ్వాసం పెట్టమని చెప్పి ఉంటాడంటూ అన్నారు. ప్రతిపక్షం ప్రవేశపెట్టిన ఈ అవిశ్వాసం తమకు అదృష్టమేనన్న మోడీ, తాము మరోసారి అఖండ మెజార్టీతో అధికారంలోకి రావాలని ప్రతిపక్షాలు నిర్ణయించాయని, అందుకే ఈ అవిశ్వాసం తీసుకొచ్చాయని అన్నారు. ఇదే సమయంలో.. 2018లో ప్రవేశపెట్టిన అవిశ్వాసాన్ని మోడీ గుర్తు చేసుకున్నారు. తమ ప్రభుత్వంపై ప్రజలు అనేకసార్లు విశ్వాసం చూపించారని ఉద్ఘాటించారు. ప్రతిపక్షాలు వరుసగా నోబాల్స్ వేస్తుంటే, అధికార పక్షం ప్రతీసారి ఫోర్లు, సిక్సులు కొడుతోందని అన్నారు. వచ్చే ఎన్నికల్లోనూ.. అన్ని రికార్డులు బద్దలుకొట్టి ఎన్‌డిఎ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

అవిశ్వాసం శక్తివంతమైనది
కాంగ్రెస్ ప్రతిపక్ష నేత అధిర్ రంజన్ చౌదరి

(మొదటిపేజీ తరువాయి)

ఇండియా అని స్పష్టంచేశారు. కాషాయీకరణ, పోలరైజేషన్, మతతత్వం భారత దేశం నుంచి వెళ్లిపోవాలన్నారు. అవిశ్వాస తీర్మానం చాలా శక్తిమంతమైనదని, ప్రధాన మంత్రిని పార్లమెంట్‌కు తీసుకొచ్చింది వ్యాఖ్యానించారు. అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టాలని తాము అనుకోలేదన్నారు. ప్రధాని మోడీ పార్లమెంట్‌కు రావాలని, మణిపూర్ సమస్యపై మాట్లాడాలని మాత్రమే తాము డిమాండ్ చేశామన్నారు. ధృతరాష్ట్రుడు అంధుడు కాబట్టి ఆయన పాలనలో నిండు సభలో ద్రౌపదికి వస్త్రాపహరణం జరిగిందని, నేడు కూడా రాజు గుడ్డివాడిగా కూర్చున్నారని, మణిపూర్, హస్తినాపూర్ మధ్య తేడా ఏమీ లేదని మోడీని దుయ్యబట్టారు. దీంతో అధికార పక్ష సభ్యులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి మాట్లాడుతూ ప్రధాన మంత్రి మోడీపై నిరాధార ఆరోపణలు ఆమోదయోగ్యం కాదన్నారు. అధిర్ రంజన్ క్షమాపణ చెప్పాలని, ఆయన వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. స్పీకర్ ఓం బిర్లా స్పందిస్తూ, మోడీని ఉద్దేశించి అధిర్ రంజన్ చౌదరి చేసిన వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించినట్టు తెలిపారు. అధిర్ రంజన్ చౌదరి మాట్లాడుతూ, మణిపూర్ సమస్య కేవలం ఓ రాష్ట్రానికి పరిమితం కాదని, ఇది ఇప్పటికే అంతర్జాతీయ కోణాన్ని సంతరించుకుందని చెప్పారు. అందుకే ప్రధాన మంత్రి జోక్యం తప్పనిసరి అని అన్నారు.

ప్రజలకు చేరువైన అభివృద్ధి ఫలాలు
నిర్మల సీతారామన్

అవిశ్వాస తీర్మానంపై చర్చలో పాల్గొన్న కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ 1:14 గంటల పాటు మాట్లాడారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం సాధించిన విజయాలను వివరించారు. తొమ్మిదేళ్ల మోడీ పాలనలో దేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతమైందన్నారు. గత ప్రభుత్వాల హయాంలో 'వస్తాయి, అందుతాయి' అని ప్రజలు ఎదురు చూసేవారని, ప్రస్తుతం 'వచ్చాయి. అందాయి' అని ప్రజలు అంటున్నారని తెలిపారు.

రుణాలపై స్థిర వడ్డీ రేట్లు

(మొదటిపేజీ తరువాయి)

ఆకర్షణీయ వడ్డీ రేట్లను ఆఫర్ చేస్తూ.. ఆ తర్వాత ఇబ్బడిముబ్బడిగా పెంచడం, అసంబద్ధ చార్జీలను వసూలు చేయడం లాంటివి చేస్తున్న ఘటనలు చోటు చేసుకుంటున్న నేపథ్యంలో ఆర్బీఐ ఈ నిర్ణయం తీసుకుంది. గృహ, వాహన, రిటైల్ ఇతర రుణాలపై స్థిర వడ్డీ రేటు విధానాన్ని అమలు చేయడానికి త్వరలోనే విధివిధానాలు రూపొందిస్తామని ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ అన్నారు. మూడు రోజుల పాటు సాగిన ఆర్బీఐ మానిటరీ పాలసీ కమిటీ సమీక్షా నిర్ణయాలను గురువారం దాస్ మీడియాకు వెల్లడించారు.

ఫ్లోటింగ్ వడ్డీ రేటు నుంచి స్థిర వడ్డీ రేటుకు మారడానికి రుణగ్రహీతలను అనుమతించనున్నామన్నారు. ఈ విధివిధానాలు త్వరలోనే అమలులోకి రానున్నందున రుణ కాలపరిమితి, ఈఎంఐల గురించి రుణగ్రహీతలకు స్పష్టంగా తెలియజేయాలని బ్యాంకులకు సూచించారు. రుణగ్రహీతలకు సమాచారం అందించకుండానే, వారి సమ్మతి లేకుండానే బ్యాంకులు ఫ్లోటింగ్ రేట్ రుణాల కాల పరిమితులను అసమంజసంగా పొడిగించిన అనేక ఉదంతాలు తాము చేపట్టిన పర్యవేక్షక సమీక్షలు, ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదుల ద్వారా తమ దృష్టికి వచ్చిందన్నారు. ఆర్బీఐ రెపో రేటులో మార్పుల ఆధారంగా బ్యాంక్‌లు అనుసరించే వడ్డీ రేటునే ఫ్లోటింగ్ రేటు అంటారు.

ఫిక్స్‌డ్ రేట్ రుణాలకు మారడం లేదా రుణాలను ముందే చెల్లించి ఖాతా మూసుకోవడానికి సంబంధించిన ఆప్షన్ల గురించి సమాచారం అందించాల్సి ఉంటుందన్నారు. అలాగే వివిధ చార్జీలను పారదర్శకంగా వెల్లడించేలా.. సవివరమైన మార్గదర్శకాలను త్వరలో విడుదల చేస్తామని శక్తికాంత దాస్ తెలిపారు. రుణగ్రహీతలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిష్కరించడానికి బ్యాంకులు, ఇతర రుణ సంస్థలు అనుసరించేలా నూతన విధానాన్ని ప్రతిపాదించనున్నామన్నారు.

మూడో సారి యథాతథం..

కీలక వడ్డీ రేట్లను యథాతథంగానే కొనసాగించాలని ఆర్బీఐ మోనిటరీ పాలసీ కమిటీ (ఎంపీసీ) నిర్ణయించింది. రెపోరేటును 6.5 శాతంగానే ఉంచినట్టు శక్తికాంత దాస్ తెలిపారు. వడ్డీ రేట్లను మార్చకపోవడం వరుసగా ఇది మూడవసారి. ఆర్థిక, మార్కెట్ నిపుణుల అంచనాల మేరకు ఆర్బీఐ నిర్ణయం వెలుపడటం విశేషం. ఆర్థిక సంవత్సరం 2023-24 ఏప్రిల్, జూన్‌లో నిర్వహించిన ఆర్బీఐ ద్వైమాసిక ద్రవ్య పరపతి విధాన సమీక్షలోనూ వడ్డీ రేట్లలో మార్పులు చేయలేదు. హెచ్చు ద్రవ్యోల్బణ కట్టడికి 2022 మే నుంచి ఈ ఏడాది ఫిబ్రవరి కాలంలో రెపోరేటును 250 బేసిస్ పాయింట్లు పెంచడంతో 4 శాతం నుంచి 6.5 శాతానికి చేరింది.

ద్రవ్యోల్బణాన్ని అదుపు చేశాం : శక్తికాంత దాస్

ద్రవ్యోల్బణం కారణంగా ప్రపంచంలోని అనేక దేశాల ఆర్థిక వ్యవస్థలు సవాళ్లను ఎదుర్కొంటుంటే.. భారత్ మాత్రం ద్రవ్యోల్బణాన్ని అదుపు చేయగలిగిందన్నారు. రానున్న రోజుల్లో కూరగాయల ధరలు తగ్గుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. 2023-24 ఆర్థిక సంవత్సరం మొత్తం ద్రవ్యోల్బణం 6.5 శాతంగా ఉండొచ్చన్నారు.

పిన్ లేకుండా రూ.500 బదిలీ

డిజిటల్ చెల్లింపులకు సంబంధించి రిజర్వ్ బ్యాంక్ మరో కీలక నిర్ణయం తీసుకుంది. చెల్లింపుల వ్యాలెట్ల నుంచి ఎలాంటి పాస్‌వర్డ్, పిన్ లేకుండానే రూ.500 వరకు నగదు బదిలీ చేయడానికి అనుమతించింది. యుపిఐ లైట్‌లో పేమెంట్ కోసం ప్రస్తుతం ఉన్న రూ.200 పరిమితిని రూ.500కు పెంచుతున్నామని శక్తికాంత దాస్ తెలిపారు. యుపిఐ లైట్ చెల్లింపుల పరిమితిని పెంచాలన్న డిమాండ్ నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. కాగా.. లైట్ వ్యాలెట్‌లో లోడ్ చేసుకునేందుకు ఉన్న మొత్తాన్ని రూ.2,000కే పరిమితం చేశారు. చెల్లింపుల పరిమితికి సంబంధించిన సూచనలను త్వరలోనే వెల్లడిస్తామన్నారు.

అదే విధంగా డిజిటల్ చెల్లింపులకు టెక్నాలజీని జోడించే ఉద్దేశంతో కొత్తగా కన్వర్షేషనల్ పేమెంట్స్ ను తీసుకొస్తున్నట్లు వెల్లడించారు. ఇందుకోసం యుపిఐకి కృత్రిమ మేధా (ఏఐ)ని జోడించను న్నామని తెలిపారు. దీంతో ఏఐ ఆధారిత సిస్టమ్స్‌తో మాట్లాడుతూ సురక్షితంగా లావాదేవీలు పూర్తి చేయొచ్చన్నారు. దీనికి సంబంధించి ఎన్‌పీసీఐకి త్వరలోనే మార్గదర్శకాలు జారీ చేస్తామని దాస్ తెలిపారు.

అధిర్ రంజన్ చౌదరి సస్పెండ్

- ప్రివిలేజ్ కమిటీకి సిఫారసు
- లోక్‌సభ ప్రతిపక్షనేతను సస్పెండ్ చేయడం తొలిసారి

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

కాంగ్రెస్ లోక్‌సభ పక్షనేత అధిర్ రంజన్ చౌదరిని సస్పెండ్ చేశారు. ప్రధాని మోడీ, ఇతర కేంద్ర మంత్రుల ప్రసంగానికి భంగం కలిగించారని సభ నుంచి కాంగ్రెస్ నాయకుడు అధిర్ రంజన్ చౌదరిని సస్పెండ్ చేయాలని పార్లమెంటు వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్ జోషి తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ఈ తీర్మానాన్ని లోక్‌సభ ఆమోదించింది. ఈ అంశాన్ని ప్రివిలేజ్ కమిటీకి పంపించారు. ప్రివిలేజ్ కమిటీ రిపోర్టు వచ్చేంత వరకు ఆయనను సభకు రానీయకుండా కేంద్ర ప్రభుత్వం అడ్డుకుంది. లోక్‌సభ ప్రతిపక్షనేతను సస్పెండ్ చేయడం చరిత్రలో ఇదే తొలిసారి.అధిర్ రంజన్ చౌదరి మాట్లాడుతూ "వాకౌట్ చేయాల్సి వచ్చింది. ఎందుకంటే మణిపూర్ సమస్యపై ప్రధాని 'నీరవ్'గానే ఉన్నారు. కాబట్టి, కొత్త 'నీరవ్ మోడీ'ని చూసి ఏం లాభం అనుకున్నాను. దేశం మొత్తం తన వెంటే ఉందని చెబుతున్న ప్రధాని కాంగ్రెస్‌కు ఎందుకు భయపడుతున్నారు" అని ప్రశ్నించారు. మరోవైపు కేంద్ర హోం మంత్రి అమిత్ షాపై కాంగ్రెస్ ప్రివిలేజ్ నోటీసు ఇచ్చింది. కేంద్ర హోంమంత్రి అమిత్ షా సభను తప్పుతోవ పట్టించారని కాంగ్రెస్ విప్ మాణికం ఠాగూర్ నోటీసులు స్పీకర్‌కు అందజేశారు.

ప్రశంసలందుకుంటున్న "ఆపరేషన్ మేరీ సహేలి"

- దక్షిణ మధ్య రైల్వే

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రైలు ప్రయాణ సమయంలో మహిళా ప్రయాణికుల రక్షణ, భద్రత కోసం దక్షిణ మధ్య రైల్వేలోని రైల్వే రక్షక దళం ఆపరేషన్ మేరీ సహేలీ అనే కార్యక్రమాన్ని తలపెట్టింది. ఇందులో భాగంగా దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని సికింద్రాబాద్ డివిజన్‌లో 5 స్టేషన్లు, హైదరాబాద్ డివిజన్‌లో 2 స్టేషన్లు, విజయవాడలో 4 స్టేషన్లు, గుంతకల్‌లో 4 స్టేషన్లు, గుంటూరులో ఒకటి, నాందేడ్‌లో 4 స్టేషన్లు సహేలీ జట్లను కలిగి ఉన్నాయి. ఒక్కో టీమ్‌కి 2 నుంచి 24 మంది సభ్యులతో పాటు అంకితమైన మహిళా సబ్ ఇన్స్పెక్టర్ నాయకత్వం వహిస్తున్నారు. దక్షిణ మధ్య రైల్వే నుంచి బయలుదేరే 15 రైళ్లలో, ఈ జోన్ గుండా వెళ్లే 35 రైళ్లలో మేరి సహేలీ జట్లు సహాయాన్ని అందిస్తున్నాయి. ఈ మేరకు దక్షిణ మధ్య రైల్వే గురువారం ఒక ప్రకటన విడుదల చేసింది.

సర్కారు ప్లాట్ల వ్యాపారంతో మధ్యతరగతికి అన్యాయం

- కాంగ్రెస్ అధికార ప్రతినిధి నిజాముద్దీన్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

బీఆర్ఎస్ ప్రభుత్వ ప్లాట్ల వ్యాపారంతో మధ్యతరగతి వర్గాలకు అన్యాయం జరుగుతున్నదని టీపీసీసీ అధికార ప్రతినిధి నిజాముద్దీన్ ఆవేదన వ్యక్తం చేశారు. గ్రేటర్ హైదరాబాద్‌లో సొంతిల్లు కొనాలనుకునే వారికి ఈ నిర్ణయంతో కలగా మారిందని చెప్పారు. గురువారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. భూముల ధరలను కృత్రిమంగా పెంచడం ద్వారా సామాన్యులు, మధ్యతరగతి ప్రజలు సొంత ఇల్లు,ప్లాట్‌ను కొనలేని పరిస్థితి ఏర్పడిందన్నారు.కోకాపేటలో ఎకరం భూమిని రూ. 100 కోట్లకు పెంచడంతో నగరమంతటా భూముల ధరలు పెరిగి సామాన్యులకు ఇబ్బందికరంగా మారిందన్నారు. పెరిగిన భూముల ధరలు అశాస్త్రీయంగా ఉన్నాయని చెప్పారు. మధ్యతరగతి ప్రజలకు మేలు జరిగేలా భూముల ధరల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం తన విధానాలను పున: పరిశీలించాలని ఆయన డిమాండ్ చేశారు.

హైదరాబాద్ భవిష్యత్ కోసమే మెట్రో విస్తరణ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

హైదరాబాద్ నగరంలో ప్రజా రవాణా వ్యవస్థను భారీగా విస్తరిస్తూ, బలోపేతం చేయాలన్న దిశగా ప్రణాళికలను ప్రభుత్వం సిద్ధం చేస్తున్నదని, ఈ దిశగా మెట్రో రైల్ విస్తరణ పనులను కూడా ముందుకు తీసుకెళ్లాలని మంత్రి కేటీఆర్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. అంతకంతకు విస్తరిస్తున్న నగరంలోని ట్రాఫిక్ రద్దీని, కాలుష్యాన్ని తగ్గిస్తూ విశ్వ నగరంగా మార్చాలన్నదే తమ ప్రభుత్వ ధ్యేయమన్నారు. ప్రజా రవాణా వ్యవస్థను బలోపేతం చేయడంతో నగరానికి మరిన్ని భారీ పెట్టుబడులు వచ్చే అవకాశం కూడా ఉంటుందని ఈ సందర్భంగా కేటీఆర్ అభిప్రాయపడ్డారు.

మెట్రో రైల్ మాస్టర్ ప్లాన్, ఎయిర్‌పోర్ట్ మెట్రో వ్యవస్థపై గురువారం హైదరాబాద్‌లో కేటీఆర్ ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకవైపు మెట్రో రైల్‌ను విస్తరించే కార్యక్రమాల తాలూకు ప్రణాళికలను సిద్ధం చేస్తూనే ప్రస్తుత మెట్రో కార్యకలాపాలు నిర్వహిస్తున్న కారిడార్లలో మరిన్ని అదనపు కోచ్‌లని పెంచాలని సూచించారు. మెట్రో లాస్ట్ మైల్ కనెక్టివిటీపై దృష్టి సారించి మరిన్ని ఫీడర్ సర్వీస్‌లను ప్రారంభిస్తే ప్రస్తుతం ఐదు లక్షల మంది ప్రయాణిస్తున్న సామర్థ్యాన్ని రెట్టింపు చేసేందుకు అవకాశాలు ఉన్నాయన్నారు. ఈ ఉన్నత స్థాయి సమీక్షాసమావేశంలో మెట్రోరైల్ ఎండీ ఎన్వీఎస్‌రెడ్డి, ఎయిర్‌పోర్ట్ మెట్రో ఎక్స్‌ప్రెస్ వేతో పాటు ప్రభుత్వం ప్రకటించిన మెట్రో రైల్ మాస్టర్ ప్లాన్‌పై తమ వద్ద ఉన్న ప్రణాళికల గురించి సవివరమైన ప్రజెంటేషన్‌ను అందించారు. అనేక సవాళ్లను అధిగమించి హైదరాబాద్ మెట్రోరైల్ మొదటి దశను విజయవంతంగా పూర్తిచేశామని తెలిపారు. తమ అనుభవాల వల్ల భవిష్యత్‌లో మెట్రో ప్రాజెక్టులను మరింత వేగంగా పూర్తి చేసేందుకు వీలుగా సామర్థ్యాలను మెరుగుపర్చుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా మెట్రో రైల్ మొదటి దశ నిర్మాణంలో ఎదురైన సవాళ్లను, సమస్యలను వివరించి అదేవిధమైన సమస్యలు తదుపరి మెట్రో నిర్మాణ దశల్లో ఎదురైతే అధిగమించేందుకు అందుబాటులో ఉన్న పరిష్కారాలను కూడా తన ప్రజెంటేషన్‌లో పేర్కొన్నారు. ఈ సమావేశంలో మంత్రి కేటీఆర్ పలు ఆదేశాలను జారీ చేశారు. జీఎంఆర్ ఆధ్వర్యంలోని ఎయిర్‌పోర్ట్ అథారిటీ వర్గాలు, వెంటనే 48 ఎకరాల స్థలాన్ని మెట్రో డిపో కోసం కేటాయించాలని ఆదేశించారు. ఇందుకు సంబంధించిన భూమిని వెంటనే అందించాలన్నారు. మెట్రో విస్తరణ ప్రణాళికలపై ఎప్పటికప్పుడు సమీక్షించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారిని మంత్రి కేటీఆర్ కోరారు. లక్డికాపూల్ నుంచి బీహెచ్‌ఇఎల్, ఎల్బీనగర్ నుంచి నాగోల్ వరకు విస్తరించాలనుకుంటున్న మార్గానికి కేంద్ర ప్రభుత్వం నుంచి రూ.9100 కోట్ల అంచనా వ్యయంలో కొంత ఆర్థిక సాయాన్నిఇప్పటికే అడిగామని, దీనికి సంబంధించిన అంశాన్ని కేంద్ర ప్రభుత్వ ఉన్నతాధికారులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు.

తాజాగా మెట్రోలైన్‌ని భారీగా విస్తరించాలన్న ప్రభుత్వ నిర్ణయం మేరకు ఆయా మార్గాల్లో వెంటనే అవసరమైన సర్వేలను చేపట్టి ప్రాథమిక రిపోర్టులను, తర్వాత డీటెయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్‌లను సిద్ధం చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. మెట్రో విస్తరణ కోసం అవసరమైన నిధుల సేకరణకు ఉన్న అవకాశాలను వేగంగా పరిశీలించాలని ఈ సందర్భంగా ఆర్థిక, పురపాలక శాఖ అధికారులకు ఆయన సూచించారు. స్టేషన్లతో పాటు కారు పార్కింగ్ కాంప్లెక్స్‌ల నిర్మాణం కోసం ప్రభుత్వ ఆధీనంలో ఉన్న ఖాళీ జాగాలను గుర్తించాలని హైదరాబాద్, మేడ్చల్, సంగారెడ్డి, జిల్లాల కలెక్టరను కేటీఆర్ ఆదేశించారు. అనంతరం ఎంఐఎం శాసనసభ పక్షనేత అక్బరుద్దీన్ ఓవైసీ కేటీఆర్‌తో సమావేశమయ్యారు. పాతబస్తీ మెట్రో కారిడార్ పనులను వేగంగా ముందుకు తీసుకెళ్లాలని ఆయన విజ్ఞప్తి చేశారు. భూ సేకరణ ప్రక్రియను చేపట్టామని, త్వరలోనే కారిడార్ నిర్మాణ పనులు ప్రారంభమవుతాయని కేటీఆర్ తెలిపారు. మహాత్మా గాంధీ బస్ స్టేషన్ నుంచి ఫలక్‌నుమా వరకు ఉన్న ప్రస్తుత ఎయిర్‌పోర్ట్ మెట్రో కారిడార్‌ను శంషాబాద్ విమానాశ్రయం వరకు పొడిగించేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలని అధికారులకు సూచించారు.

ఆత్మస్తుతి... పరనింద

(మొదటిపేజీ తరువాయి)

వచ్చింది. ఇది మోడీపై ప్రతిపక్షాలు సాధించిన నైతిక విజయమేనని చెప్పాలి. ప్రధాని పెదవి విప్పేలా చేసేందుకే తాము అవిశ్వాసాన్ని ప్రతిపాదించామని ఇండియా కూటమి మొదటి నుండీ చెబుతూనే ఉంది. ఆ విషయంలో ప్రతిపక్షాలు సఫలీకృతమయ్యాయి.

అవిశ్వాసం ఎందుకు పెట్టారో ప్రతిపక్షాలకే స్పష్టత లేదని మోడీ సెలవిచ్చారు. మోడీతో మాట్లాడించేందుకే అవిశ్వాసం పెట్టామని ప్రతిపక్షాలు చెబుతూనే ఉన్నాయి కదా. ఇంకా ఇందులో ఏం స్పష్టత కావాలి? చట్టసభ ప్రజల సొమ్ముతో నడుస్తోందని, సభా సమయాన్ని దుర్వినియోగం చేయకూడదని కూడా ఆయన సుద్దులు చెప్పారు. ఆ పని చేస్తున్నది ప్రభుత్వమే కదా. మణిపూర్‌పై ప్రధాని ముందే ప్రకటన చేసి ఉంటే ఈ రాద్ధాంతం జరిగి ఉండేదే కాదు. దేశ అభివృద్ధి, సమగ్రత కోసం అర్థవంతమైన చర్చ జరగాలని ప్రధాని చెప్పారు. కానీ చర్చకు అధికార పక్షం ఎక్కడ అవకాశం ఇచ్చింది? సభలో జరుగుతున్న గందరగోళాన్ని సాకుగా చూపి వాయిదాలు వేయడానికే సభాపతులు పరిమితమయ్యారు తప్పించి సామరస్యపూర్వక వాతావరణాన్ని కల్పించడానికి ఎలాంటి ప్రయత్నం చేయలేదు. ఇక ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధికి తమ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందని మోడీ చెప్పుకొచ్చారు. కళ్లు తెరిచి చూస్తే అభివృద్ధి కన్పిస్తుందని కూడా అన్నారు. కానీ జాతులు, కులాల మధ్య ఘర్షణలతో ఈశాన్య రాష్ట్రాలు అట్టుడు కుతున్న విషయం ప్రధానికి తెలియదా? అభివృద్ధిలో ఇప్పటికీ ఈశాన్య రాష్ట్రాలు వెనుకబడే ఉన్నాయని ఆయన గ్రహించడం లేదా? పైగా ఎప్పుడో తొమ్మిది సంవత్సరాల క్రితం వరకూ దేశాన్ని పాలించిన యూపీఏ ప్రభుత్వంపై నిందలు వేయడం ఏమిటి? మోడీ తన ప్రసంగం యావత్తూ ప్రతిపక్షాలను దుమ్మెత్తి పోయడానికే పరిమితం చేశారు తప్పించి అసలు మణిపూర్ హింసపై మాట్లాడింది చాలా తక్కువ. ఆ రాష్ట్రంలోని పరిస్థితులపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా రెండు గంటల పాటు వివరించారంటూ ముక్తసరిగా చెప్పి, దాటవేశారు. మొత్తంగా చూస్తే మోడీ ప్రసంగం చప్పగా సాగింది. ప్రతిపక్షాలను నిందించడం తప్పించి తమ ప్రభుత్వం ఏం చేసిందో వివరించడంలో విఫలమయ్యారు. అవిశ్వాసం వీగిపోయినా నైతిక విజయం మాత్రం ఇండియా కూటమిదేననడంలో సందేహం లేదు.

వ్యాపారులకు పరిహారం ఇవ్వాలి

- నూహ్‌లో దుకాణాలు కూల్చిన అధికారులపై చర్యలు తీసుకోవాలి
- ఇంటర్‌నెట్‌ను పునరుద్ధరించాలి
- హర్యానాలోని నూహ్‌ను సందర్శించిన సీపీఐ(ఎం) బృందం
- బాధితులు కన్నీరు మున్నీరు

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో



ఇటీవలి మతోన్మాద హింసకు బలైన హర్యానాలోని నూహ్‌లో అధికారులు అన్యాయంగా కూల్చివేసిన వ్యాపారాల యజమానులకు ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లించాలని సీపీఐ(ఎం) డిమాండ్ చేసింది. గురువారం సీపీఐ(ఎం) ప్రతినిధి బృందం ఆ ప్రాంతాన్ని సందర్శించింది. దుకాణాలను కూల్చివేసేందుకు బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని, నూహ్‌లో ఇంటర్నెట్‌ను పునరుద్ధరించాలని, ప్రార్థనా స్వేచ్ఛను కూడా ఈ బృందం డిమాండ్ చేసింది. సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు నీలోత్పల్ బసు, సీపీఐ(ఎం) ఎంపీలు వి. శివదాసన్, ఎఎ రహీం, సీపీఐ(ఎం) హర్యానా రాష్ట్ర కార్యదర్శి సభ్యుడు ఇందర్‌జిత్ సింగ్‌లతో కూడిన బృందం నూహ్‌లోని వివిధ ప్రాంతాలను సందర్శించింది. బృంద సభ్యుల వద్ద బాధితులు కన్నీరు మున్నీరు అయ్యారు. అల్లర్లు, మైనార్టీలను ప్రభుత్వం బుల్డోజింగ్ చేసిన తరువాత నూహ్‌ను సందర్శించిన మొదటి ప్రతిపక్ష పార్టీ సీపీఐ(ఎం). నూహ్‌లో సామాన్యులు పడుతున్న ఇబ్బందులను పార్లమెంట్‌లో లేవనెత్తుతామని ఎంపీలు తెలిపారు.

ఎన్‌హెచ్‌ఎం కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్
ఉద్యోగులందర్నీ క్రమబద్ధీకరించాలి
ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు ఎండీ యూసుఫ్



నవతెలంగాణ -సుల్తాన్ బజార్

నేషనల్ హెల్త్ మిషన్ అండ్ హెచ్ఎం స్కీములో 20ఏండ్లుగా పనిచేస్తున్న సుమారు 15 వేల మంది కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను వెంటనే పర్మనెంట్ చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు ఎండి యూసుఫ్, ఉప ప్రధాన కార్యదర్శి ఎం నరసింహ, యూనియన్ ప్రధాన కార్యదర్శి రామా రాజేష్ ఖన్నా డిమాండ్ చేశారు. గురువారం ఎన్‌హెచ్‌ఎం కాంట్రాక్ట్ అండ్ అవుట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో హైదరాబాద్ కోఠిలోని కమిషనరేట్ ఎదుట వందలాదిమంది కార్మికులతో మహాధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎండీ యూసుఫ్ మాట్లాడుతూ.. అర్బన్ హెల్త్ సెంటర్‌లో పీ.హెచ్.ఎం. స్టాఫ్ నర్సులు, ల్యాబ్ టెక్నీషియన్, ఫార్మసిస్టులు, అకౌంటెంట్స్, సపోర్టింగ్ స్టాఫ్, ముగ్గురు మెడికల్ అసిస్టెంట్ / ఎం.ఎన్.ఓ. వాచ్‌మెన్, స్వీపర్, బస్తీ దవఖానా స్టాఫ్‌నర్స్, సపోర్టింగ్ స్టాఫ్, బ్లడ్ బ్యాంకు డి.ఈ.ఓ, ల్యాబ్ అటెండర్, ఎస్.ఎస్.సి.యూ.డి.ఈ.ఓ, సెక్యూరిటీ గార్డ్స్, టీ-హబ్ మేనేజర్, అవుట్‌సోర్సింగ్ స్టాఫ్ నర్సులు, ఎఎన్ఎమ్‌లు లాంటి అనేక క్యాడర్ల సిబ్బందికి సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. అధికారులు విడుదల చేసిన 510 జీవోతో వీరికి నష్టం జరుగుతుందని, చట్ట ప్రకారం ప్రభుత్వ ఉద్యోగుల బేసిక్ వేతనం ఈ సిబ్బందికి అమలు చేయాల్సినప్పటికీ అధికారులు పట్టించుకోవట్లేదని విమర్శించారు. ఎన్‌హెచ్‌ఎం స్కీములో పనిచేస్తున్న డాక్టర్లను ఏ విధంగా రెగ్యులరైజ్ చేశారో అదే పద్ధతిలో మిగతా క్యాడర్‌నూ క్రమబద్ధీకరించాలని, లేనిపక్షంలో సమ్మెకు వెళతామని హెచ్చరించారు. కార్యక్రమంలో బాల సుబ్రమణ్యం, బాపు యాదవ్, సుమన్, మురళి. హరీష్. నరసింహ, చిరంజీవి, రేవతి, నీలం, మీనాక్షి, రజిత, జయలక్ష్మి, భవాని, బాలకృష్ణమ్మ పాల్గొన్నారు.

ఆందోళన చేస్తే అరెస్టులు చేస్తారా?
బీఆర్ఎస్ సర్కారుపై రేవంత్ ఆగ్రహం

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

కాంగ్రెస్ నాయకుల అక్రమ అరెస్టుల పట్ల టీపీసీసీ అధ్యక్షులు, ఎంపీ ఎనుముల రేవంత్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రూప్ 2 పరీక్షలు వాయిదా వేయాలంటూ విద్యార్థులు చేస్తున్న ఆందోళనకు మద్దతు పలికితే, ప్రజల పక్షాన ఆలోచించాల్సిన పాలకులు...నియంతల్లా ప్రవర్తిస్తున్నారని ఒక ప్రకటనలో విమర్శించారు. కాంగ్రెస్ అధికార ప్రతినిధి రియాజ్‌ను మఫ్టీ పోలీసులు తన కోచింగ్ సెంటర్‌లో అరెస్ట్ చేసి ఎక్కడికి తీసుకెళ్లారో తెలియదని ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షులు బలమూరి వెంకట్‌ను అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారని తెలిపారు. విద్యార్థుల సమస్యల కోసం ప్రజాస్వామిక పోరాటం చేస్తున్న నాయకులను అరెస్టు చేయడం అప్రజాస్వామిక చర్య అని అభిప్రాయపడ్డారు. అరెస్టు చేసిన నాయకులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గ్రూప్ 2 విద్యార్థుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిశీలించి పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.లేదంటే కాంగ్రెస్ పార్టీ పక్షాన, విద్యార్థులకు మద్దతుగా రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత బలోపేతం చేస్తామని హెచ్చరించారు.

త్రిశంకు స్వర్గంలో 16 వేల మంది

అంధకారంలో మిషన్ భగీరథ కార్మికులు • అతి తక్కువ వేతనాలతో అవస్థలు

మిషన్ భగీరథ. భారీ తాగునీటి పథకం. భవిష్యత్ అవసరాల కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టు. రాష్ట్రవ్యాప్తంగా రూ.45 వేల కోట్లతో చేపట్టారు. మంచినీటి సమస్య తగ్గడానికి ఉపయోగపడింది. ఇందులో ఆయా అవసరాల కోసం నియమించిన దాదాపు 16 వేల మంది కార్మికుల బతుకు ప్రస్తుతం అగమ్యగోచరంలో ఉంది. వారి భవిష్యత్ అంధకారాన్ని తలపిస్తున్నది. అడకత్తెరలో పోకచెక్కలా తయారైంది. ఇటు ప్రభుత్వం, అటు కంపెనీలు పట్టించుకోకపోవడంతో ఆత్మహత్యలకు పాల్పడుతున్న దుస్థితి ఏర్పడింది. కనీసం వేతనాలు చెల్లించకుండా ప్రయివేటు కంపెనీలు ఇష్టారాజ్యంగా పనిప్రదేశాల్లో వసతులను కల్పించడంలోనూ నిర్లక్ష్యం వహిస్తున్నాయి. నిరుపేద కార్మికులను నిలువు దోపిడి చేస్తున్నాయి. బకాయిలు సైతం చెల్లించకుండా కార్మికుల పస్తులకు కారణమవుతున్నాయి.



'కనీసా'నికి చెల్లుచీటి
నెలల తరబడి బకాయిలతో పస్తులు
ఆత్మహత్యలకు పాల్పడుతున్న అభాగ్యులు

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

మిషన్ భగీరథ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రశంసించింది. ఈ పథకాన్ని అమలుచేయాలంటూ సమగ్ర ప్రాజెక్టు రిపోర్ట్ (డీపీఆర్)ను దేశంలోని అన్ని రాష్ట్రాలకు పంపించింది. ఇందులో భారీగా ఇంజినీర్లు, ఉద్యోగులు, కార్మికులు, సిబ్బంది పనిచేశారు. అలాగే సుమారు 16 వేల మంది కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ కార్మికులు విధులు నిర్వర్తించారు. ప్రాజెక్టు ప్రధాన పనుల నుంచి ఇంట్రా విలేజ్ నెట్‌వర్క్ వరకు వేగంగా పూర్తికావడానికి సహకరించారు. ప్రాజెక్టును పూర్తిచేసి ప్రభుత్వానికి దేశవ్యాప్తంగా మంచిపేరు తెచ్చారు. కానీ, తమకు కావాల్సిన కనీస అవసరాలను నెరవేర్చుకోవడంతో ఇబ్బంది పడుతున్నారు.

ఏంచేయాలి ?

కార్మికుల సమస్యలు పరిష్కారం కావాలంటే ప్రభుత్వం చొరవ చేయాల్సి ఉంటుంది. నేరుగా ప్రభుత్వమే కార్మికులకు వేతనాలు ఇవ్వాలనే డిమాండ్ వస్తున్నది. కనీస వేతనం జీవో 60ని అమలుచేయాలి. అన్‌స్కిల్డ్ వర్కర్లకు రూ. 15,600, సెమీ స్కిల్డ్ వర్కర్లకు రూ.19000, స్కిల్డ్ వర్కర్లకు రూ.22,600 ఇవ్వాలి. కనీస వేతనమైన రూ.18,400ల్లో ఇప్పుడు కంపెనీలు సగం సైతం చెల్లించడం లేదు. దీంతో వారి జీవనం ఒక అడుగు ముందుకు, రెండడుగులు వెనక్కిలా ఉంది.

అసలు సమస్యేంటి ?

ప్రాజెక్టులో వేలాదిగా పనిచేసిన కార్మికులకు కనీస వేతనాలు అందడం లేదు. ఇచ్చేవి సైతం సమయానుకూలంగా రావడం లేదు. స్వయానా ప్రభుత్వం ఇచ్చిన జీవోలు 11, 60 అమలు కావడం లేదు. జీవో నెంబరు 107 సైతం పెండింగ్‌లోనే ఉంది. మేఘా, ఎల్ అండ్ టీ, రాఘవ, ఎన్‌సీసీ, జీవికే, కెఎల్‌పీఆర్, హెచ్‌పీ తదితర కంపెనీలు మిషన్ భగీరథ పనులు దక్కించు కున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా కార్మికులందరికీ ఒకేరకమైన వేతనాలు ఇవ్వాల్సి ఉంది. అయితే ఒక్కో కంపెనీలో ఒక్కోరకంగా వేతనాలు ఇస్తు న్నాయి. ఒక్క ఎల్అండ్‌టీ లోనే నెలకు రూ.12 వేల వేతనం ఇస్తున్నారు. అది కూడా ఒక్క ఖమ్మంలో మాత్రమే. చట్టబద్ధహక్కులేవి అమల్లో లేవు. పీఎఫ్, ఈఎస్ఐ, బోనస్, వారాంతపు సెలవులు అసలే లేవు. ఎనిమిది గంటల పని విధానం ప్రశ్నార్థకమైంది. కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ విధానంలో ఆయా కంపెనీలు తీసుకుంటే తమకేమీ సంబంధమని మిషన్ భగీరథ అధికారులు చెబుతున్నారు. పంపు అపరేటర్లు, లైన్‌మెన్లు, ఫిట్లర్లు, ఎలక్ట్రిషియన్లు తదితర కేటగిరీల్లో వీరు పనిచేస్తున్నారు. బాండ్ పేపర్ రాయిం చుకుని బానిసల్లా పని చేయించుకుంటున్నారు. పెరిగే ధరలు, ఇచ్చే జీతాలకు పొంతనే ఉండటం లేదు. కొన్ని కంపెనీలు ఐదు నుంచి ఏడు నెలలు బకాయిలు చెల్లిం చాల్సి ఉంది. పస్తులుండలేక, పిల్లలను చదివించుకోలేక నల్లగొండ జిల్లాకు చెందిన పుష్పలత 17 పేజీల నోట్ రాసి ఇటీవల ఆత్మహత్య చేసుకున్న సంగతి అందరికీ తెలిసిందే. ఏడాది క్రితమే ఆమె భర్త ఆత్మహత్య చేసుకున్నాడు. దీంతో వారి ఇద్దరు పిల్లలు అనాథలయ్యారు. అలాగే సూర్యాపేటలోనూ మరో కార్మికుడు అసువులు బాశాడు.

2018లో..

ప్రతిరోజూ కార్మికులు 40 నుంచి 50 కిలోమీటర్ల పాటు టూవీలర్ల మీద తిరగాల్సి ఉంటుంది. పెట్రోల్ అలవెన్స్ సైతం పక్కన పెట్టేశారు. భద్రతా ప్రమాణాలను కంపెనీలు గాలికొదిలేశాయి. రాత్రిపూట కూడా పనిచేయాల్సి వస్తున్నది. ప్రమాదాలు జరుగుతున్నాయి. కాళ్లు, చేతులు విరిగి వికలాంగులవుతున్నారు. ఇటు కంపెనీలు, అటు ప్రభుత్వం దాటవేత ధోరణితో వ్యవహరిస్తున్నాయి. 2018లో వీరిని నియమించినా, ఇప్పటికీ కనీస వేతనాలు అందడం లేదు. పనిచేసే ప్రదేశాల్లో సౌకర్యాలు అంతంతే. ప్రభుత్వం బిల్లులు చెల్లించడంలో చేస్తున్న జాప్యం మూలంగా వేతనాలు చెల్లించలేకపోతున్నామని కాంట్రాక్టు కంపెనీలు చెబుతుండటం గమనార్హం. ప్రభుత్వం నుంచి దాదాపు రూ. .2 వేల కోట్లు బకాయిలు రావాల్సి ఉందని అంటున్నారు.

కనీస వేతనాలు అమలుచేయాలి



భగీరథ కార్మికులను కనీసం వేతనాలు అమలు చేయడంలేదు. ఇప్పటివరకు మూడుసార్లు ఆందోళన చేశాం. కంపెనీలతో మాట్లాడుకోవాలని ప్రభుత్వం చెబుతున్నది. ప్రభుత్వమే నేరుగా కార్మికులకు వేతనాలు ఇవ్వాలి. ఇప్పుడు వీఆర్ఏలను భగీరథలోకి తెచ్చారు. కానీ, ఇక్కడున్న కార్మికులను మాత్రం పర్మినెంట్ చేయడం లేదు. ఇది అన్యాయం.

- వంగూరి రాములు, మిషన్ భగీరథ కాంట్రాక్టు ఎంప్లాయీస్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ)



వలస పాలకుల దోపిడీ బాటలోనే కేసీఆర్ ప్రభుత్వం

- సీతారామ ప్రాజెక్టు నీళ్లను ఆంధ్రాకు తరలించి జిల్లాకు ద్రోహం
- నీళ్ల సాధన కోసం ఉద్యమించాలి : అఖిలపక్ష రాజకీయ పార్టీల నేతల సదస్సులో పిలుపు

నవతెలంగాణ-ఇల్లందు

సీతారామ ప్రాజెక్టు నీళ్లను సత్తుపల్లి, పాలేరు మీదుగా ఆంధ్రాకు తరలించేందుకు టెండర్లు నిర్వహించి, కాలువల పనులను పూర్తి చేశారని, వలస పాలకుల దోపిడీ బాటలోనే కేసీఆర్ ప్రభుత్వం నడుస్తోందని సీతారాం ప్రాజెక్టు నీళ్లను ఆంధ్రాకు తరలించి జిల్లాకు ద్రోహం చేశారని అఖిలపక్ష రాజకీయ పార్టీల నేతలు విమర్శించారు. సీతారామ ప్రాజెక్ట్ సాధన కమిటీ ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు మండలంలోని ఐతా ఫంక్షన్ హాల్‌లో గురువారం అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు. తొలుత ప్రజాయుద్ధనౌక, ప్రజాకళాకారుడు, అమరుడు గద్దర్‌కు నివాళి అర్పించి రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం నిర్వహించిన సదస్సులో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్ పాషా, మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య, న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు గౌని ఐలయ్య, కాంగ్రెస్ జిల్లా నాయకులు భూక్య దల్ సింగ్, ఎన్డీ డివిజన్ సహాయ కార్యదర్శి తుపాకుల నాగేశ్వరరావు, టీడీపీ జిల్లా నాయకులు ముద్రగడ వంశీ మాట్లాడారు.

2016 ఫిబ్రవరి 16న రోళ్లపాడు చెరువు వద్ద సీతారామ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్ సీతారామ ప్రాజెక్టు నీళ్లను జిల్లాలోని అన్ని మండలాలతో పాటు ఇల్లందు నియోజకవర్గానికి సాగు నీరు అందిస్తామని, జిల్లాను సస్యశ్యామలం చేస్తామని చేసిన వాగ్దానాన్ని విస్మరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గోదావరి నీళ్లను ఖమ్మం జిల్లా నుంచి ఆంధ్రాకు తరలిస్తూ వలస పాలకుల దోపిడి బాటలోనే కేసీఆర్ ప్రభుత్వం సాగుతుందని తెలిపారు. సీతారామ ప్రాజెక్టు ద్వారా జిల్లాలో ఆరున్నర లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తామని హామీ ఇచ్చారని రోళ్లపాడు ప్రాజెక్టులో శంకుస్థాపన చేసిన రోజే భక్త రామదాసు ప్రాజెక్టుకూ శంకుస్థాపన చేశారని, భక్తరామదాసు పనులను రెండేండ్లలోనే పూర్తి చేసిన ప్రభుత్వం.. రోళ్లపాడు చెరువును మాత్రం తొమ్మిదేండ్లుగా పట్టించుకోకుండా వదిలేసిందని విమర్శించారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం సీతారామ ప్రాజెక్టు నీళ్లకోసం కాంగ్రెస్ నుంచి అధికారపార్టీలో చేరుతున్నట్టు ప్రకటించుకున్న స్థానిక ఎమ్మెల్యే హరిప్రియా నాయక్‌తో పాటు జిల్లాలో బీఆర్ఎస్ తీర్థం పుంజుకున్న ఎమ్మెల్యేలు.. జిల్లాకి తీరని ద్రోహం జరుగుతుంటే నోరెందుకు విప్పటంలేదని ప్రశ్నించారు. రోళ్లపాడు ప్రాజెక్టు ద్వారా సీతారామ సాగర్ నీళ్లను తెచ్చుకునేందుకు జిల్లా అభివృద్ధి కోసం ఐక్యంగా పోరాడేందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సదస్సులో అఖిలపక్ష నేతలు నబి, కె.శంకర్, సీతారామయ్య, చంద్ర అరుణ, రాసుద్దీన్, ఉక్లా, బిచ్చు, మోకాళ్ళ రమేష్, దేవరకొండ శంకర్, బంధం నాగయ్య, సక్రు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కరీంనగర్‌లో ఎన్ఐఏ సోదాలు

- పీఎఫ్ఐతో అనుబంధం ఉన్న వారిపై నిఘా
- తఫ్రీజ్ ఖాన్ ఇంట్లో 5 గంటలు తనిఖీ



నవతెలంగాణ - కరీంనగర్

కేంద్ర ప్రభుత్వం నిషేధించిన పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా (పీఎఫ్ఐ) కార్యకలాపాలు కరీంనగర్‌లో బయటపడ్డాయి. ఆరు నెలల క్రితమే మస్కట్ వెళ్లి జీవిస్తున్న జిల్లా కేంద్రంలోని అశోక్ నగర్ వాసి తఫ్రీజ్ ఖాన్ ఇంట్లో గురువారం ఎన్ఐఏ అధికారులు సోదాలు నిర్వహించారు. ఉదయం 3.30 గంటల సమయంలో కరీంనగర్‌లోని తఫ్రీజ్ ఇంటికి చేరుకున్న అధికారులు ఉదయం 8.30 గంటల వరకు అక్కడే ఉన్నారు. గతంలో పీఎఫ్ఐ ఇన్‌చార్జిగా వ్యవహరించిన తఫ్రీజ్‌ఖాన్ ఇంట్లో ఎన్ఐఏ అధికారులు తనిఖీలు చేపట్టి కొన్ని డాక్యుమెంట్లు, బ్యాంకు అకౌంట్లతో పాటు ఇంటి నెంబర్లకు సంబంధించిన వివరాలను సేకరించినట్టుగా తెలుస్తోంది. అయితే ఈ సందర్భంగా ఎన్ఐఏ అధికారులు తఫ్రీజ్ ఖాన్ కుటుంబ సభ్యుల నుంచి కూడా వివరాలు అడిగి తెలుసుకున్నట్టు సమాచారం. ఈ సందర్భంగా కరీంనగర్ ఏసీపీ నరేందర్‌తో ప్రత్యేకంగా మాట్లాడటం ప్రాధాన్యత సంతరించుకుంది. ముందస్తుగానే స్థానిక పోలీసు అధికారులకు సమాచారం ఇచ్చిన ఎన్ఐఏ ఆఫీసర్లు బందోబస్తు నడుమ సోదాలు చేపట్టారు. ఆయన ఇంటి ఆవరణలోకి ఎవ్వరిని అనుమతించకుండా తనిఖీలు చేపట్టారు. పీఎఫ్ఐతో జరిగిన ఆర్థిక లావాదేవీలతో పాటు ఆయనకి కాంటాక్టులో ఎవరెవరు ఉన్నారు, మస్కట్‌లో ఆయన చేస్తున్న కార్యకలాపాలు తదితర అంశాలపై వివరాలు సేకరించే పనిలో నిమగ్నం అయినట్టుగా తెలుస్తోంది. పీఎఫ్ఐ మూలాలను సమూలంగా క్లోజ్ చేయడంతో పాటు ఈ సంస్థను నిషేధించిన తరువాత ఉగ్రవాదులు కొత్త సంస్థలను ఏర్పాటు చేసే అవకాశాలు కూడా ఉన్నాయన్న కోణంలో పీఎఫ్ఐతో అనుబంధం ఉన్న వారిపై నిఘా కట్టుదిట్టం చేస్తున్నట్టు సమాచారం.

చెట్టుకు ఉరేసుకుని.. గీత కార్మికుడు ఆత్మహత్య

నవతెలంగాణ-చిట్యాల

చెట్టుకు ఉరేసుకుని గీత కార్మికుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన నల్లగొండ జిల్లా చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామంలో గురువారం జరిగింది. చిట్యాల ఎస్ఐ రవికుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన కల్లు గీత కార్మికుడు సత్తయ్య (63) మద్యానికి బానిసయ్యాడు.ఈ క్రమంలో మద్యం సేవించడానికి డబ్బులు లేక.. మనస్తాపం చెంది గ్రామ శివారులోని వ్యవసాయ పొలంలో వేప చెట్టుకు ఉరేసుకున్నాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

టెట్‌కు 1.65 లక్షల దరఖాస్తులు

- ఆన్‌లైన్‌లో సమర్పణకు గడువు 16

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్)కు ఇప్పటి వరకు 1,65,513 దరఖాస్తులొచ్చాయి. ఈ మేరకు ఎస్‌సీఈఆర్టీ డైరెక్టర్, టెట్ కన్వీనర్ ఎం రాధారెడ్డి గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఇప్పటి వరకు 1,74,734 మంది ఫీజు చెల్లించారని తెలిపారు. వారిలో పేపర్-1కు 52,329 మంది, పేపర్-2కు 7,960 మంది, రెండింటికీ కలిపి 1,05,224 మంది కలిపి 1,65,513 మంది దరఖాస్తు చేశారని వివరించారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తుల సమర్పణకు తుది గడువు ఈనెల 16 వరకు ఉన్న విషయం తెలిసిందే. వచ్చేనెల 15న ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పేపర్-1, మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు పేపర్-2 టెట్ రాతపరీక్షలను రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల్లోనూ నిర్వహిస్తారు. ఇతర వివరాలకు https://tstet.cgg.gov.in వెబ్‌సైట్‌ను సంప్రదించాల్సి ఉంటుంది.

ఆదర్శం సరళాదేవి జీవితం

- డాక్టర్ వైఆర్‌కే సతీమణిగా ఉద్యమాలకు అండ
- సీపీఐ (ఎం)కు పోరాటాలకు ఆమె దన్ను: పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం నివాళి



నవతెలంగాణ - ఖమ్మం కార్పొరేషన్

మాజీ ఎంపీ, డాక్టర్ యలమంచిలి రాధాకృష్ణమూర్తి (వైఆర్‌కే) సతీమణి సరళాదేవి (94) జీవితం ఆదర్శప్రాయమని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. అనారోగ్యంతో ఖమ్మంలోని ఆమె స్వగృహంలో గురువారం తెల్లవారుజామున 1.15 గంటలకు కన్నుమూశారు. ఆమె భౌతికకాయాన్ని తమ్మినేని సందర్శించారు. కాల్వొడ్డులోని హిందూ శ్మశాన వాటికలో సరళాదేవికి నివాళి అర్పించారు. అమె కుమారులు డాక్టర్లు యలమంచిలి రవీంద్రనాథ్, రామకోటేశ్వరరావుతో పాటు ఇతర కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలిపారు. సరళాదేవి సీపీఐ(ఎం)కి అందించిన సేవలను మననం చేసుకున్నారు. సీపీఐ(ఎం) ప్రజా ఉద్యమాల్లో సరళాదేవి వైఆర్‌కేకు అండగా నిలబడ్డారని తెలిపారు. ప్రజా పోరాటాల్లో భాగంగా రాధాకృష్ణమూర్తి జైలు జీవితం గడిపినప్పుడు కుటుంబాన్ని ఆమె ముందుకు నడిపించారన్నారు. వారి ఇద్దరు కుమారులను డాక్టర్లుగా తీర్చిదిద్దడంలోనూ ఆమె పాత్ర ఎనలేనిదని తెలిపారు. సరళాదేవి మృతి పార్టీకి తీరని లోటని అన్నారు. నివాళి అర్పించిన వారిలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, మేయర్ పునుకొల్లు నీరజ, మాజీ ఎమ్మెల్యే పువ్వాడ నాగేశ్వరరావు, మంత్రి అజయ్ పీఏ రవికిరణ్, ఖమ్మంలోని ప్రముఖ వైద్యులు, సీపీఐ (ఎం) జిల్లా నాయకులు, వివిధ పార్టీల నేతలు ఉన్నారు.

ఆదివాసీల అభివృద్ధి దేశ ప్రగతికి సూచిక

- గవర్నర్ తమిళిసై సౌందర రాజన్
- ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-బేగంపేట్

ప్రకృతిలో భాగమై నిజాయితీకి మారుపేరుగా నిలిచే ఆదివాసీలు అన్నిరంగాల్లో ఎదిగినప్పుడే దేశం ప్రగతి సాధించినట్టు అవుతుందని రాష్ట్ర గవర్నర్ తమిళి సై సౌందర రాజన్ అన్నారు. గురువారం సికింద్రాబాద్‌లోని హరిహర కళాభవన్‌లో జరిగిన అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవ వేడుకలకు ఆమె హాజరై మాట్లాడారు. రాజ్యాంగంలో పొందుపరచిన ఆదివాసీ హక్కుల పరిరక్షణకు తన పూర్తి సహాయ సహకారాలు అందిస్తానన్నారు. రాజభవన్ ఇప్పటికే నాలుగు ఆదివాసీ గ్రామాలను దత్తత తీసుకొని అక్కడ అన్ని ప్రాథమిక సదుపాయాలు కల్పించేలా కృషి చేస్తున్నట్టు తెలిపారు. అటవీ ప్రాంతాల్లో నివసించే ఆదివాసీ మహిళలు రక్తహీనత వంటి ఎన్నో అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారన్నారు. ఐరన్ టాబ్లెట్స్ వంటి అలోపతి మందులను వేసుకునేందుకు వారు నిరాకరిస్తున్నారని, దాంతో ఐరన్ ఎక్కువగా లభించే సహజ సిద్ధమైన మెగువ పూలతో తయారుచేసిన లడ్డూలను పంపిణీ చేస్తున్నామని చెప్పారు. రోడ్లు లేని ప్రాంతాల్లో టూ వీలర్ అంబులెన్స్‌లు అందుబాటులోకి తీసుకొచ్చి వైద్య చికిత్సలు అందేలా చూస్తున్నామన్నారు. తమ దృష్టికి వచ్చిన పోడు భూముల పట్టాలు కేటాయింపు, రిజర్వేషన్ల అమలు విద్యా, వైద్యం తదితర ఆదివాసీలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్యలు చేపడతామని చెప్పారు. అనంతరం రిటైర్డ్ జడ్జి జస్టిస్ చంద్రకుమార్ మాట్లాడుతూ.. ఆదివాసీల హక్కుల అమలు విషయంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహించడం తగదన్నారు. గుత్తి కోయలు, చెంచులు తదితర ఆదివాసీ తెగలు నేటికీ నిర్లక్ష్యానికి గురి కావడం బాధాకరమన్నారు. ఐటీడీఏ పరిధిలో ఉన్న గుత్తి కోయలకు అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. ఎన్ని చట్టాలు ఉన్నా వాటి అమలుతీరులో ఉన్న లోపాల కారణంగా ఆదివాసీలు వెనుకబాటు తనానికి గురవుతున్నారన్నారు. వారు అన్ని రంగాల్లో ఎదగాలంటే చట్టాల అమలులో లోపాలు తొలగాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆదివాసీలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ చీఫ్ మెడికల్ ఆఫీసర్, ఆదివాసీ మహిళా చైతన్య శక్తి అధ్యక్షులు డాక్టర్ పద్మజ, ఆదివాసీ నేత అశోక్ చౌదరి, మాజీ ఎమ్మెల్యే సత్యవతి, విద్యులత, ప్రొఫెసర్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సేవల్లో ఘనం.. సిబ్బందిలో నిరుత్సాహం

ఉద్యోగుల్లో ఆందోళన తీవ్రతరం

- వైద్యరంగంలో దేశంలోనే మూడో స్థానం
- నిరసన బాట పట్టిన సెకెండ్ ఏఎన్ఎంలు
- వైద్యగర్జన దిశగా డాక్టర్ల అడుగులు
- నర్సింగ్ డైరెక్టరేట్ కోసం నర్సుల వినతులు
- ఉపకారవేతనాల పెంపు కోసం ఆయుష్ విద్యార్థుల దీక్షలు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

వైద్యారోగ్యరంగం దేశంలోనే మూడో స్థానంలో నిలిచింది. కేరళ, తమిళనాడు తర్వాత మనమే. పలు కొలమానాలు, ప్రమాణాల్లో నెంబర్‌వన్. వంద శాతం ఆస్పత్రుల డెలివరీల్లో నెంబర్‌వన్. ప్రభుత్వాస్పత్రుల్లో ప్రసూతిలను పదేండ్లలో రెట్టింపు చేసిన ఘనత. కేసీఆర్ కిట్, కేసీఆర్ న్యూట్రిషన్ కిట్, ఆస్పత్రుల్లో పరికరాలకు వెంటనే మరమ్మతులు చేసేందుకు ఆన్‌లైన్ మానిటరింగ్ వ్యవస్థ, మూడు నెలల ముందే అయిపోయే మందులకు ఇండెంట్, అన్ని మందులు అందుబాటులో ఉంచేలా చర్యలు...ఇలా పలు విషయాల్లో ప్రజారోగ్య వ్యవస్థ గతంతో పోలిస్తే మెరుగైంది. అదే సమయంలో ఆ శాఖలో ఉద్యోగులు మాత్రం నిత్యం అసంతృప్తి గళం వినిపిస్తూనే ఉన్నారు. ఈ శాఖలో ఎక్కువ సంఖ్యలో కాంట్రాక్టు, పొరుగు సేవల ప్రాతిపదికన సేవలందించే వారి సంఖ్య అధికంగా ఉంది. తాము అందిస్తున్న సేవలను క్రమబద్ధీకరించడం లేదనీ, శ్రమకు తగ్గ ఫలితం రావడం లేదనీ, సకాలంలో పదోన్నతులు కల్పించడం లేదనీ....ఇలా రకరకాలుగా కేడర్ల వారీగా ప్రభుత్వానికి తమ సమస్యలను ఏకరవు పెడుతూనే ఉన్నారు.

వైద్యారోగ్యశాఖలోని రాష్ట్ర వైద్యవిద్య సంచాలకులు, రాష్ట్ర ప్రజారోగ్య సంచాలకులు, వైద్యవిధాన పరిషత్ విభాగాల్లో పని చేస్తున్న డాక్టర్లు తమ దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని అల్టిమేటం జారీ చేశారు. ఈ క్రమంలో విభాగాల వారీగా కొంత కాలం పోరాడిన డాక్టర్లు ఉమ్మడి ఐక్యచరణకు పూనుకున్నారు. తమ డిమాండ్లను విడుదల చేశారు. తమ సత్తా చాటాలని నిర్ణయించారు.

ఈ క్రమంలో ఆయా విభాగాల అధిపతులతో పాటు ఆ శాఖ కార్యదర్శి రిజ్వీ కలిసి వినతిపత్రం సమర్పించారు. 2016 పీఆర్సీ వేతన బకాయిలు 2023 వరకు విడుదల, వైద్యవిధాన పరిషత్ సిబ్బందికి ట్రెజరీ జీతాలు, డీహెచ్ పరిధిలో, ఈఎస్ఐలో వైద్యులకు నిర్ణీత కాల వ్యవధి ప్రమోషన్లు, పల్లె ధవాఖానాల్లో డాక్టర్ల క్రమబద్ధీకరణ డిమాండ్లతో త్వరలో వైద్యగర్జన నిర్వహిస్తామని అల్టిమేటం జారీ చేశారు. ఈ క్రమంలో త్వరలో ప్రభుత్వంతో వైద్యుల సమావేశం ఏర్పాటు చేస్తామని రిజ్వీ హామి ఇవ్వడం గమనార్హం.

సెకెండ్ ఏఎన్ఎంలు రాష్ట్రంలో నాలుగు వేలకు పైగా ఉన్నారు. వీరితో పాటు వివిధ పేర్లతో కాంట్రాక్టు పద్ధతిలో ఏఎన్ఎంలు సేవలం దిస్తున్నారు. తమ సేవలను రెగ్యులర్ చేయాలని ఎంతో కాలంగా డిమాండ్ చేస్తున్నారు. 15 ఏండ్లకు పైబడి సేవలందిస్తున్న తమలో చాలా మందికి రెగ్యులర్ ఉద్యోగ వయోపరిమితి కూడా దాటిపోయింది. వీరి డిమాండ్‌ను కాదని ప్రభుత్వం వెయ్యికిపైగా రెగ్యులర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. దీంతో గత 10 రోజులుగా సెకెండ్ ఏఎన్ఎంలు, ఇతరులు ఆందోళన బాట పట్టారు. వివిధ రూపాల్లో తమ నిరసనలు తెలుపుతున్నారు.

ఇప్పటికే ఆగస్టు 15 నుంచి సమ్మెకు వెళ్లనున్నట్టు తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్) ప్రకటించిన విషయం విదితమే.

ఆయుష్ విద్యార్థులు ప్రతి రెండేండ్లకు ఒకసారి పెంచాల్సిన 15 శాతం ఉపకారవేతనాన్ని పదేండ్లుగా పెండింగ్ లో పెట్టారంటూ నిరసన బాట పట్టారు. పీజీలు, హౌస్ సర్జన్లు గత 10 రోజులుగా విధులు బహిష్కరించి ఆస్పత్రుల ముందు ధర్నాలు చేస్తున్నారు. మరోవైపు రెగ్యులర్ ల్యాబ్ టెక్నీషియన్ పోస్టుల భర్తీ కోసం కాంట్రాక్ట్ ఉద్యోగులకు వెయిటేజీ కల్పించడం, అవుట్ సోర్సింగ్ వారికిచ్చిన వెయిటేజీపై న్యాయవివాదం నెలకొనడంతో వారంతా ప్రభుత్వం వైపు చూస్తున్నారు.

నర్సులకు సంబంధించి నర్సింగ్ ఆఫీసర్‌గా పేరు మార్పుతో పాటు నర్సింగ్ డైరెక్టరేట్ ఏర్పాటు వంటివి ఏండ్ల తరబడి నాన్చుతుండటం కూడా వారిని అసహనానికి గురి చేస్తున్నది. డాక్టర్లు, నర్సులు, పారామెడికల్ కేడర్ల వారీగా ప్రభుత్వం చర్చించి సమస్యలను పరిష్కరించాలని ఆయా కేడర్ల ఉద్యోగులకు కోరుకుంటున్నారు.

విద్యారంగ అభివృద్ధి, ఉపాధ్యాయుల సంక్షేమమే లక్ష్యంగా యూటీఎఫ్ పోరాటం

- సీనియర్ నాయకులు మోతుకూరి నరహరి
- హైదరాబాద్‌లో స్వర్ణోత్సవ వేడుకలు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ప్రభుత్వ విద్యారంగ అభివృద్ధి, ఉపాధ్యాయుల సంక్షేమ కోసమే ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యూటీఎఫ్) పోరాటాలు నిర్వహిస్తోందని ఆ సంఘం సీనియర్ నాయకులు, ప్రముఖ సాహితీవేత్త మోతుకూరి నరహరి చెప్పారు. యూటీఎఫ్ 50వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం హైదరాబాద్‌లోని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్‌యూటీఎఫ్) రాష్ట్ర కార్యాలయంలో స్వర్ణోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆ సంఘం పతాకాన్ని నరహరి ఆవిష్కరించారు. అనంతరం టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కె జంగయ్య అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ప్రాంతాలు, యాజమాన్యాలు, కులాలు, క్యాడర్ల అంతరాలను అధిగమించి ఉపాధ్యాయులందరి కోసం ఏర్పాటైన మొట్ట మొదటి రాష్ట్ర వ్యాప్త ఉపాధ్యాయ సంఘం యూటీఎఫ్ అని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో 40 ఏండ్లు, తెలంగాణలో గత తొమ్మిదేండ్లుగా అది నిరంతరం పోరాడుతున్నదని వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లలకు నాణ్యమైన విద్యను అందించేందుకు అంతరాల్లేని విద్యావిధానం కోసం కొట్లాడుతున్నదని చెప్పారు. ఉపాధ్యాయులు ఈనాడు అనుభవిస్తున్న సౌకర్యాలన్నీ సంఘాల ఐక్య పోరాటాల ఫలితమేనని ఉద్ఘాటించారు. నేటి పాలకులు ఒక్కొక్క హక్కును హరించే ప్రయత్నిన్నారని విమర్శించారు. ఉపాధ్యాయులు అప్రమత్తంగా ఉండి ఐక్య ఉద్యమాలద్వారా వాటిని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఎస్టీఎఫ్ఐ జాతీయ ఉపాధ్యక్షులు ఎం సంయుక్త మాట్లాడుతూ అధ్యయనం, అధ్యాపనం, సామాజిక స్పృహ లక్ష్యాలతో, హక్కులు, బాధ్యతలే ఉద్యమ నేత్రాలుగా యూటీఎఫ్ ప్రస్థానం సాగుతోందన్నారు. ఈ సంఘం ఆవిర్భవించాకే ఉపాధ్యాయ ఉద్యమ చరిత్రలో నూతన ఒరవడి ప్రారంభమైందని చెప్పారు. మహిళలను నాయకత్వ స్థానాలకు ప్రోత్సహించటంలోనూ యూటీఎఫ్ ముందు వరుసలో ఉందన్నారు. టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి మాట్లాడుతూ వచ్చేఏడాది ఆగస్టు 10 వరకు ఏడాదిపాటు స్వర్ణోత్సవ కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. స్వర్ణోత్సవ కానుకగా ఈ ఏడాది టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో కుటుంబ సంక్షేమ నిధిని ప్రారంభించామని చెప్పారు. సభ్యుడు సర్వీసులో ఉండగా మరణిస్తే పది రోజుల్లో రూ.ఐదు లక్షల ఆర్థిక సహాయం అందిస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ సీనియర్ నాయకులు పి మాణిక్‌రెడ్డి, కొండలరావు, మస్తాన్‌రావు, నరసింహాచారి, వందన, రామకృష్ణ, వెంకటేశ్వర్లు, వెంకటేశ్వరరాజు, భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

సంపాదకీయం

నైగర్‌లో పశ్చిమ దేశాల కుట్ర!

ఒక నాడు ఫ్రాన్సు, ఇటలీ వలసగా ఉండి సాహేల్ ప్రాంతంగా పిలిచే ఆఫ్రికా ఖండ పశ్చిమ దేశాల్లో ఒకటైన నైగర్‌లో పశ్చిమ దేశాలు తమ తొత్తు పాలకుడికి రక్షణగా మిలిటరీ జోక్యానికి దిగుతాయా? గత కొద్ది రోజులుగా అక్కడ జరుగుతున్న పరిణామాలు అనేక అనుమానాలకు తావిస్తున్నాయి. గత నెల 26న నైగర్‌లో సైనిక తిరుగుబాటు జరిగింది. పశ్చిమ దేశాలకు వంత పలికే అధ్యక్షుడు మహమ్మద్ బజౌమ్ ప్రస్తుతం

ఐఎంఎఫ్, ప్రపంచబ్యాంకు, పశ్చిమ దేశాలు విధించే షరతులతో కూడిన రుణాలు, పెట్టుబడులకు భిన్నంగా ఇటీవలి కాలంలో ఆఫ్రికా దేశాలలో పెద్ద ఎత్తున చైనా పెట్టుబడులు పెడుతున్నది. సహజంగానే వాటి పట్ల అక్కడి దేశాలు ఆసక్తి చూపుతున్నాయి. ఈ కారణంగా కూడా నైగర్‌ను తమ అదుపులో ఉంచుకొనేందుకు పశ్చిమ దేశాలు జోక్యానికి సిద్ధపడుతున్నట్లు చెప్పవచ్చు. అదే జరిగితే ఆఫ్రికాలో, ప్రపంచంలో పరిణామాలు మరో మలుపు తిరుగుతాయి.

గృహనిర్బంధంలో ఉన్నాడు. మిలిటరీ జనరల్ మహమ్మద్ చియానీ అధికారంలోకి వచ్చినట్లు ప్రకటించుకున్నాడు. గతంలో వలస పాలకులుగా ఉన్న ఫ్రాన్స్, దానికి మద్దతు ఇస్తున్న అమెరికా, ఇతర ఐరోపా ధనికదేశాల మీద ఇప్పుడు నైగర్‌లో తీవ్ర నిరసన వెల్లువెత్తుతున్నట్లు, దానికి తిరుగుబాటు మిలిటరీ అధికారుల మద్దతు ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి.

దీన్ని బట్టి నైగర్‌లో పశ్చిమ దేశాల కుట్రలు, ఎత్తుగడలకు వ్యతిరేకంగానే ఈ తిరుగుబాటు జరిగినట్లు కనిపిస్తోంది. రెండు కోట్ల 70 లక్షల మంది జనాభాతో ప్రపంచంలో అతి పేద దేశాల్లో ఒకటిగా ఉన్న నైగర్‌లో సహజ సంపదలకు కొదవ లేదు. వాటిని సమాజపరం చేయని కారణంగానే అక్కడ దరిద్రం తాండవమాడుతోందని చెప్పవచ్చు.

బంగారం, సిలికాన్‌తో పాటు రెండువందల కోట్ల పీపాల ముడి చమురు నిల్వలు ఉన్న నైగర్ మీద సహజంగానే పశ్చిమ దేశాలు కన్నువేశాయి. ప్రపంచంలో యురేనియం ఉత్పత్తి చేసే దేశాల్లో అది ఆరవ స్థానంలో ఉంది. ఐరోపా సమాఖ్య తనకు అవసరమైన యురేనియం అవసరాల్లో నాలుగో వంతు నైగర్ నుంచే తీర్చుకుంటున్నది. ఫ్రాన్స్ రెండు గనుల మీద ఆధిపత్యం కలిగి ఉంది. ఇంత విలువైన వనరులు ఉన్నప్పటికీ ప్రపంచబ్యాంకు 2021 నివేదిక ప్రకారం జనాభాలో కేవలం 18.6శాతం మందికే విద్యుత్ అందుబాటులో ఉంది. ఐరోపా దేశాలలో వెలుగులు నింపే అణు విద్యుత్ రియాక్టర్లకు ఇంధనాన్ని సరఫరా చేసే దేశం చీకటిలో మగ్గటం నిజంగా దారుణం. యురేనియంతో ఒక్క విద్యుత్ మాత్రమే కాదు, అణ్వాయుధాలను కూడా తయారు చేస్తారు. అందుకే



నైగర్‌ను తమ పట్టులో ఉంచుకోవాలంటే తిరుగుబాటు చేసిన మిలిటరీ అధికారులను తప్పించేందుకు మిలిటరీ చర్యకు దిగుతామని పశ్చిమ దేశాలు బెదిరిస్తున్నాయి. తమను వలస చేసుకొని దుర్భరపరిస్థితిలోకి నెట్టిందన్న కోపం ఇప్పటికీ ఫ్రాన్సు మీద నైగర్ పౌరుల్లో ఉంది. తాజా పరిణామాలతో అది మరింతగా పెరిగింది. జనం వీధుల్లో జరుపుతున్న ప్రదర్శనల్లో రష్యా పతాకాలు కూడా దర్శనమిచ్చినట్లు దృశ్యాలు వెల్లడించాయి. నైగర్ పరిసర దేశాల్లో ఐఎస్ తీవ్రవాదుల మీద పోరాటం పేరుతో పశ్చిమ దేశాల మిలిటరీ తిష్టవేసింది. నిజానికి అది ఉగ్రవాదుల మీద పోరుకంటే అక్కడున్న తమ అనుకూల పాలకులకులను కాపాడేందుకే అన్నది స్పష్టం. పశ్చిమ దేశాల కుట్రలకు బలవుతున్న రష్యా ఆఫ్రికా, పశ్చిమాసియా ఇతర ప్రాంతాల్లో రంగంలోకి దిగి అమెరికా కూటమిని వ్యతిరేకిస్తున్న శక్తులకు మిలిటరీ, ఇతరంగా కూడా మద్దతు ఇస్తున్నది. ఐఎంఎఫ్, ప్రపంచబ్యాంకు, పశ్చిమ దేశాలు విధించే షరతులతో కూడిన రుణాలు, పెట్టుబడులకు భిన్నంగా ఇటీవలి కాలంలో ఆఫ్రికా దేశాలలో పెద్ద ఎత్తున చైనా పెట్టుబడులు పెడుతున్నది. సహజంగానే వాటి పట్ల అక్కడి దేశాలు ఆసక్తి చూపుతున్నాయి. ఈ కారణంగా కూడా నైగర్‌ను తమ అదుపులో ఉంచుకొనేందుకు పశ్చిమ దేశాలు జోక్యానికి సిద్ధపడుతున్నట్లు చెప్పవచ్చు. అదే జరిగితే ఆఫ్రికాలో, ప్రపంచంలో పరిణామాలు మరో మలుపు తిరుగుతాయి.

జీహాదీ గుంపుల హింసాకాండ అదుపులో విఫలం, ఆర్థిక సంక్షోభ నివారణలో నిర్లక్ష్యం, దిగజారుతున్న భద్రతా పరిస్థితి కారణంగానే తాము అధికారాన్ని చేపట్టవలసి వచ్చిందని తిరుగుబాటు నేతల ప్రభుత్వం ప్రకటించింది. ఆఫ్రికాలో రెండవ పెద్ద దేశమైన కాంగో (గతంలో దాన్ని జైరే అని పిలిచారు) బెల్జియం వలస పాలన నుంచి విముక్తి కొరకు పోరు సాగించిన జాతీయోద్యమ నేత పాట్రిస్ లుముంబా 1960లో అధికారానికి వచ్చి తొలి ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తరువాత పశ్చిమ దేశాల దోపిడీ నివారణకు పూనుకోగానే పశ్చిమ దేశాల ఏజెంటుగా మిలిటరీ అధికారి మొబుటు కుట్ర చేసి హతమార్చిన దుర్మార్గం నైగర్‌లో కూడా పునరావృతం కానుందా అని కొందరు ఈ సందర్భంగా సందేహం వెలిబుచ్చటం గమనార్హం. తమ ఆర్థిక, రాజకీయ ప్రయోజనాలకు ముప్పు వచ్చినప్పుడు సామ్రాజ్యవాదులు ఎంతకైనా తెగిస్తారన్నది తెలిసిందే. అవసరమైతే మిలిటరీ జోక్యం చేసుకుంటామని ఫ్రాన్స్ హెచ్చరికలో అర్థమిదే. నైగర్ పరిణామాల మంచి చెడ్డలు దాని అంతర్గత అంశం. అక్కడి జనం తేల్చుకుంటారు. ఇతర దేశాలు వేలుపెట్టటం ఏమాత్రం తగని పని.

సైన్స్ పేరుతో మనువాదుల అభూత కల్పనలు



డాక్టర్ దేవరాజు మహారాజు

పురాణాలలో ఉంది అని అంటే జనం లోగడ ప్రతిదీ నమ్మేవారు. ఈ ఆధునిక కాలంలో ట్రెండ్ మారింది. సైన్స్ అని చెపితేనే నమ్ముతున్నారు. అందువల్ల ప్రతి విషయంలో లేని సైన్స్‌ను మనువాదులు బయటికి తీస్తున్నారు. దాన్ని చూపుతూ తమ పబ్బం గడుపుకుంటున్నారు. తామేమీ వెనకబడలేదనీ ముందుండి సమాజానికి దిశా నిర్దేశం చేస్తున్నామనుకుంటూ ఆత్మవంచన చేసుకుంటున్నారు. లోగడ పుణ్యం, పాపం, మోక్షం, పునర్జన్మ, స్వర్గం, నరకం వంటి మాటలకు జనం పడిపోయేవారు. మూఢభక్తిలో పడి కొట్టుకుపోయేవారు. ఇప్పుడు తరం మారింది. ఆ మాటలు క్రమంగా అవుట్ డేటెడ్ అయిపొయ్యాయి. ఎక్స్‌పైరీ డేట్ అయిపోయినట్లు ఆ మాటలకు కాలం చెల్లిపోయింది. అందుకే ఇప్పుడు ప్రతి పనికిరాని విషయానికీ సైన్సుతో సంబంధం కలుపు తున్నారు. సుడో సైన్స్‌తో ఊదరగొడుతున్నారు. అసలైతే సైన్స్ అని చెప్పినప్పుడు రుజువులు, నిరూపణలూ కావాలి! పిట్టకథలు చెప్పినట్లు చెపితే కుదరదు.

1. మనువాదులు ప్రచారం చేస్తున్న కొన్ని సూడోసైన్స్ విషయాలు చూద్దాం... దేవాలయాల్లో భక్తులు గంట మోగించి హడావుడిగా అక్కడి నుంచి వెళ్ళిపోతుంటారని, అలా వెళ్ళకూడదని చెపుతున్నారు. గంట కొట్టిన తరువాత ఆ గంట కింద మూడు నిముషాలు నిలబడితే శరీరంలోకి పాజిటివ్ ఎనర్జీ వస్తుందని, మనసు ప్రశాంతంగా ఉంటుందని, అందులో ఎంతో సైన్స్ ఉందని బ్రాహ్మణిజం ప్రచారం చేస్తోంది. ఆలయం పైకప్పు నుండి

సైన్సు పేరును తమ అంధ విశ్వాసాల వ్యాప్తికి వాడుకోవడం దుర్మార్గమైన పని. వివేకమున్న అధికారులు, ప్రభుత్వాధినేతలు ఉంటే... ఇలాంటి వారిని సత్వరమే అరెస్ట్ చేసి జైల్లో పెట్టేవారు. కానీ, ఈ దేశంలో అలాంటి పని జరగదు. ఎందుకంటే ప్రభుత్వాలే గుడ్డి నమ్మకాల్లో కళ్ళు మూసుకుని ఉన్నాయి కాబట్టి! గుళ్ళు గోపురాల కట్టడాలకు ప్రజాధనం వృధా చేస్తుంటాయి కాబట్టి! కనిపించే ప్రజల అవసరాల కంటే, వీరికి కనపడని దేవుడికి కట్టడాలు కట్టడం కావాలి కాబట్టి! శతాబ్దాలుగా యజ్ఞయాగాల పేరుతో గోవుల్ని బలి ఇచ్చిన విషయం చెప్పకోరెందుకూ? తమ పూర్వీకులు చేసిన తప్పిదాల గూర్చి విచారించరెందుకూ?

ఈ గంటల్ని వేలాడదీసి, కొంత ఎత్తులో వాటిని బిగిస్తారు. ఎందుకంటే గంట కొట్టినప్పుడు వెలువడే ప్రకంపనలు, గంట కొట్టిన వారి శరీరంలోకి ప్రవేశించాలన్నది వారి ఉద్దేశమట! గంటలు మామూలు ఇత్తడితో కాకుండా, ఇతర లోహాలు కూడా కలిపి, ఒక లోహ మిశ్రమంతో వాటిని తయారు చేస్తారు. ఈ గంటలు తయారు చేసేవారిని 'ఘంటాసాజ్' అని పిలుస్తారు. గంట కొట్టిన తర్వాత అది రెండు నిముషాల యాభై అయిదు సెకండ్లపాటు ప్రకంపనల్ని విడుదల చేయాలంటే - అలా చేసే విధంగా ఈ గంటల కార్మికులు లోహాల నిష్పత్తిని ఏర్పాటు చేసుకుంటారని, అందుకు కొంత సాంకేతిక పరిజ్ఞానం అవసరమనీ చెపుతారు. ఇవన్నీ నిజమే కానీ... ఆ ప్రకంపనలు ఆగిపోయే వరకు ఆ గంట కిందే నిలబడితే వెలువడే ఎనర్జీకి కొలమానం లేదు. వెలువడుతుందన్న దానికి రుజువు లేదు. ఆ పాజిటివ్ ఎనర్జీ శరీరానికి ఏవిధంగా ఉపయోగపడుతుందీ అన్న దానికీ నిరూపణ లేదు. గుడులకు భక్తులు తగ్గిపోతున్నారనీ, ఆ వచ్చిన కొందరు గుళ్ళలోంచి త్వరత్వరగా వెళ్ళిపోతున్నారని బ్రాహ్మణవాదులకు భయం పట్టుకున్నట్టుగా ఉంది. అంతే! అలాంటి ప్రకంపనాల ప్రభావం శరీరం మీద ఎలా ఉంది? మానసికంగా కానీ, ఆరోగ్యపరంగా కానీ ఎలాంటి మేలు జరుగుతుంది- అనేది ప్రాయోగికంగా చూపాలి. చూపలేకపోతే అది ఉట్టి గ్యాసే...

2. అలాంటిదే ఆరా గురించి ఓ కథ అల్లి ప్రచారం చేస్తున్నారు. 'ఆరా' అంటే మనిషి తల చుట్టూ ఉంటుందని భావించే కాంతి పుంజం - తేజస్సు. చిత్రాలలో హిందూ దేవతల తలల చుట్టూ గుండ్రంగా కాంతి పుంజం - వెలుగు ఉన్నట్టు చిత్రకారులు చిత్రిస్తారు. అదే ఆరా. అలాంటి ఆరా మనుషులకు కూడా ఉంటుందని మైసూరు దత్తపీఠం దత్త విజయానంద తీర్థస్వామీజీ ఒక వీడియోలో సందేశం ఇచ్చారు. విదేశీయులతో కలిసి ఓ ఇరవై మందిని తీసుకుని ఆయన గోశాల దగ్గరికి వెళ్ళారట. వీరితో పాటు ఒక డాక్టర్ను ఒక సైంటిస్టును కూడా తీసుకుని వెళ్ళారట. వీళ్ళు ఆరాను కొలిచే పరికరాలు కూడా తీసుకుని వెళ్ళారట. విషయమేమంటే మొదట పరీక్షించినప్పుడు ఆరా లేని వాళ్ళకు, గోప్రదక్షిణ చేసి రాగానే ఆరా పెరిగిందట. మొదట మూడు అడుగులు లేని ఆరా, గో ప్రదక్షిణ తర్వాత నూరు, నూటాయాభై అడుగుల వరకు పెరిగిందట. అది రికార్డు అయ్యిందని స్వాములు సెలవిచ్చారు. దేశీయ గోవుల ప్రదక్షిణ హిందూ ధర్మానికి అవసరం అని ఆయన చెప్పారు. గోపూజ, గో సన్నిధి, గో ప్రదక్షిణ, గో సంరక్షణను ప్రమోట్ చేయడం కోసం ఆస్వాములు అల్లిన కట్టుకథ అని తెలుస్తూనే ఉంది. సరే, నిజమే కాబోలని ఒప్పుకుందాం- అయితే ఆ ఆరావల్ల కలిగిన లాభమేమిటీ? ఆ ఆరా ఉన్న మనిషికి లాభమా? చుట్టూ ఉన్నవారికి లాభమా? లేక సమాజానికీ లాభమా? పాపం స్వాములు చెప్పలేకపోయారు.

ఆధ్యాత్మికత, అనుష్టానం వంటి బ్రాహ్మణిజానికి సంబంధించిన గాలి కబుర్లు చెప్పి జనాన్ని మోసం చేయడం తప్ప, వీరు, వీరి ఆరా, వీరి గోప్రదిక్షణ వాస్తవంగా దేనికి ఉపయోగమో రుజువు చేయాలి. ఇందులో డాక్టరు, సైంటిస్టుల ప్రసక్తి తెచ్చారు. ఎందుకంటే సైన్సు - సాంకేతిక పరికరాలూ అంటేనే జనం నమ్ముతారు గనక! ఊరికే చెప్పడం వల్ల లాభం లేదు. ఆ వీడియోలోనే ఆరాను ఎలా కొలిచారో కూడా చూపించాల్సింది. ఆ ఆరా ఎవరికి ఏ విధంగా ఉపయోగపడిందో కూడా ప్రత్యక్షంగా జనానికి చూపించాల్సింది కదా? ఇలా సైన్సు పేరును తమ అంధ విశ్వాసాల వ్యాప్తికి వాడుకోవడం దుర్మార్గమైన పని. వివేకమున్న అధికారులు, ప్రభుత్వాధినేతలు ఉంటే... ఇలాంటి వారిని సత్వరమే అరెస్ట్ చేసి జైల్లో పెట్టేవారు. కానీ, ఈ దేశంలో అలాంటి పని జరగదు. ఎందుకంటే ప్రభుత్వాలే గుడ్డి నమ్మకాల్లో కళ్ళు మూసుకుని ఉన్నాయి కాబట్టి! గుళ్ళు గోపురాల కట్టడాలకు ప్రజాధనం వృధా చేస్తుంటాయి కాబట్టి! కనిపించే ప్రజల అవసరాల కంటే, వీరికి కనపడని దేవుడికి కట్టడాలు కట్టడం కావాలి కాబట్టి! శతాబ్దాలుగా యజ్ఞయాగాల పేరుతో గోవుల్ని బలి ఇచ్చిన విషయం చెప్పకోరెందుకూ? తమ పూర్వీకులు చేసిన తప్పిదాల గూర్చి విచారించరెందుకూ? మనో భావాలు దెబ్బతిన్నాయని గగ్గోలు పెట్టే మూర్ఖులంతా తమ మనోభావాలు తక్షణం మార్చుకోవాలి. ఎందుకంటే వాస్తవాలు, నిజాలు ఎప్పుడూ అలాగే ఉంటాయి.

3. ఒక పరిశోధనా సంస్థ బయట కొందరు బ్రాహ్మణార్యులు తచ్చాడుతూ కనిపించారు. గేటు దగ్గర సెక్యూరిటీ వాళ్ళకు మాయమాటలు చెప్పి - లోపలికి వెళ్ళి వరండాలో కూర్చున్నారు. వాళ్ళను గమనించిన ఓ పరిశోధకుడు 'పాపం! ఏమిటో వీరి బాధ' అనుకుని మాట్లాడించాడు. వారి సంభాషణ ఇలా ఉంది...

'ఏమిటండీ! మీరు ఇక్కడిక్కడే తిరుగుతున్నారు. మీరు ఎవరిని కలవాలి?' అని అడిగాడు.

"అబ్బే ఏం లేదండి. లోపల మనవాళ్ళు పరిశోధనలు చేస్తున్నారు కదండీ! వారేదైనా విషయం కనిపెట్టి ప్రకటించగానే - మేం వెళ్ళి మన పురాణాల్ని తిరగేస్తామండీ అంతే!" కొంచెం ఎబ్బెట్టుగా అన్నాడు. 'అంతేనా? అంతకన్నా మీరు ఎక్కువే చేస్తారు! ఎన్నిసార్లు చూడలేదూ? ఇప్పుడిక్కడ మేం కనిపెట్టింది చెపితే - అది తీసుకుని మీరు బయటికి వెళతారు. ఫలానా అంశం మా పూర్వీకులు మా పురాణాలలో ఎప్పుడో రాసిపెట్టారు అని టముకు వేస్తారు.'

"అంటే మరేనండీ! మన జాతి ఔన్నత్యం పూర్వకాలం నుండి ఎలా ఉందో - అది చెపుతామన్నమాట!"

'చెపుతారు. బాగానే ఉంది గానీ, మేం వైజ్ఞానికంగా కనుగొని చెప్పిన దానికీ, మీరు ఉత్తుత్తిగా పుట్టించి చెప్పిన దానికి పొంతన ఉండదు. మీరు చెప్పేదానికి సరైన



వివరణలు, రుజువులూ ఉండవు. ఇంకా ఎందుకు వృధా ప్రయాస?

"వృధా ప్రయాస ఎలా అవుతుందండీ? మమ్మల్ని నమ్మేవాళ్ళు కూడా దేశవ్యాప్తంగా ఉన్నారు. మీరు చెప్పేది అర్థం చేసుకోవాలంటే ఆ విషయంలో కొంత పరిజ్ఞానం ఉండాలి. మేం చెప్పేది నమ్మాలంటే ఏదీ అవసరం లేదు. చెప్పింది చెప్పినట్టు గుడ్డిగా నమ్మితే చాలు. అయినా బాగోగులు ఆలోచించి చెప్పడానికి మేం ఉన్నాం గదండీ? సామాన్యులు ఎందుకండీ ఆలోచించడం?"

'చాలు.. చాలు... దేశానికి మీరు చేసిన నష్టం చాలా ఉంది. ఇక ఆపండి... ఒళ్ళు అలిసిపోకుండా, కూచుని తింటూ పిచ్చి మాటలు బాగానే చెపుతారు. ఇక అయిపోయింది - మీపని. మీరేం చెప్పినా ఏ పురాణం ప్రసక్తి తెచ్చినా జనం ఎవరూ నమ్మరు. రుజువులు, సాక్ష్యాలు చూపితేనే నమ్ముతారు. మా పరిశోధనకు అన్ని ఆధారాలు, రుజువులూ ఉన్నాయి కాబట్టి, ప్రజలు నమ్ముతున్నారు. వారికి మా మీద విశ్వాసం ఉంది. మూఢ విశ్వాసాలు వ్యాప్తి చేసే మీ మీదేలేదు. మేం ఏం కనిపెడతామో కనుక్కుని, దాన్ని మీ

మనువాద బ్రాహ్మనిజ కాషాయ మూకలు సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున ప్రచారం చేపట్టారు. అదేమిటంటే... అంతరిక్ష నౌక చంద్రుడి మీదికి చేరినట్టూ, అక్కడి నుండి అది కొన్ని ఫొటోలు పంపినట్టు (మార్పింగ్ చేసిన) ఆ ఫొటోలో కొద్ది దూరంలో ఒక హిందూ దేవాలయం కనిపించినట్టూ పోస్టులు సృష్టించారు. "చంద్రుడి పై హిందువుల గుడి - చంద్రయాన్-3 నుండి విడుదలైన ఫొటో" అని దానికి హెడ్డింగ్ కూడా! ఆ పోస్ట్ కింద జైశ్రీరామ్ అనీ, ఇది హిందువుల పవర్ అని కొందరు కామెంట్లు కూడా రాశారు. హిందువులే కాదు, దేశమే తలదించు కునేంత ఫేక్ ఫొటోల ప్రదర్శన అవసరమా? వీళ్ళు ఈ సమాజాన్ని ఎటు తీసుకుపోతున్నారోనని భయంగా ఉంది.

ఖాతాలో అక్రమంగా వేసుకోవాలని 'గోరికాడి నక్కల్లాగ' మీరు ఎదురు చూస్తున్నారు. వెళ్ళండి బయటికి - పొరపాటున కూడా మిమ్మల్ని లోపలకి రానివ్వొద్దని మా సెక్యూరిటీ డిపార్టుమెంటు వారికి గట్టిగా చెపుతాను.

"అయ్యా! అంత పని చేయకండయ్యా - మా నోటికాడ బుక్క - అయ్యా దాన్ని లేకుండా చేయకండయ్యా"

'స్వంత బుర్రలేదు. స్వంత ఆలోచన లేదు. అన్నీ ఇతరుల నుండి కాపీకొట్టి గొప్పలు చెప్పుకోవడమే కదా మీరు చేసే పనీ? పదండి... పదండి... మళ్ళీ మా గేట్లోకి కూడా రాకండి! జనం ఆలోచిస్తున్నారు. ఇప్పుడు మీ సొళ్ళు కబుర్లు పిచ్చివాగుడూ ఎవరు వింటారూ? వినిపిస్తోందా? పదండి! మళ్ళీ రాకండి!! చెపుతున్నది మీకే - మీ అబద్ధాల ఫ్యాక్టరీ ఇక బంద్!

4. సైన్స్ చుట్టూ, సైన్స్ పరిశోధనా సంస్థల చుట్టూ తిరిగిన ఒక విష ప్రచారం ఇలా ఉంది. శ్రీహరికోటలోని భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) చేపట్టిన చంద్రయాన్-3 కార్యక్రమం 14 జులై 2023నాడు 2.35 నిమిషాలకు సతీష్‌ధావన్ అంతరిక్ష కేంద్రం నుండి దిగ్విజయంగా ప్రయోగించబడింది. అది 23 ఆగస్టు 2023న అంటే 40 రోజుల తర్వాత చంద్రుడి మీదికి చేరుతుందని అంచనా. ఇది వాస్తవం! కానీ, దీని ఆధారంగా వారం రోజులకే అంటే 20 జులైనాటికే చంద్రయాన్‌పై మనువాద బ్రాహ్మనిజ కాషాయ మూకలు సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున ప్రచారం చేపట్టారు. అదేమిటంటే... అంతరిక్ష నౌక చంద్రుడి మీదికి చేరినట్టూ, అక్కడి నుండి అది కొన్ని ఫొటోలు పంపినట్టు (మార్పింగ్ చేసిన) ఆ ఫొటోలో కొద్ది దూరంలో ఒక హిందూ దేవాలయం కనిపించినట్టూ పోస్టులు సృష్టించారు. "చంద్రుడి పై హిందువుల గుడి - చంద్రయాన్-3 నుండి విడుదలైన ఫొటో" అని దానికి హెడ్డింగ్ కూడా! ఆ పోస్ట్ కింద జైశ్రీరామ్ అనీ, ఇది హిందువుల పవర్ అని కొందరు కామెంట్లు కూడా రాశారు. హిందువులే కాదు, దేశమే తలదించు కునేంత ఫేక్ ఫొటోల ప్రదర్శన అవసరమా? వీళ్ళు ఈ సమాజాన్ని ఎటు తీసుకుపోతున్నారోనని భయంగా ఉంది. ముఖ్యంగా యువతీ యువకులు ఇలాంటి అసత్యాల్ని గుర్తుపట్టి జాగ్రత్తగా ఉండటంతో పాటు, ఎండగడుతూ ఉండటం అవసరం!

వ్యాసకర్త: సుప్రసిద్ధ సాహితీవేత్త, విశ్రాంత బయాలజీ ప్రొఫెసర్.



ప్రపంచ ప్రగతికి నైపుణ్య యువతే ఇంధనం..!

నేటి బాలలే రేపటి పౌరులు. నేటి నైపుణ్య యువతే రేపటి ప్రపంచ సుస్థిరాభివృద్ధి వెలుగులు. సృజన, విలక్షణ ఆలోచనలతో కూడిన యువశక్తితో డిజిటల్ యుగపు మానవాళి కృత్రిమ మేధ ఇంధనంగా మరో ప్రపంచాన్ని చూడనున్నది. ప్రస్తుతం నెలకొన్న పేదరికం, ఆర్థిక, సామాజిక అసమానతలు, నిరక్షరాస్యత, జనాభా విస్ఫోటనం, ప్రజారోగ్య సంక్షోభం, ప్రపంచ అశాంతి లాంటి తీవ్ర సమస్యలతో సతమతమవుతున్న ఆధునిక ప్రపంచాన్ని నేటి యువతీయువకులు శాస్త్రసాంకేతిక నైపుణ్యాలను రెక్కలుగా చేసుకొని, సన్మార్గంలో వాయువేగంతో దూసుకుపోతూ సమాజానికి నవ్య ఊపిరులు ఊదడానికి సన్నద్ధం కావాలని ఐరాస భావిస్తున్నది. యువతలో కర్తవ్యాన్ని జాగృతపరిచి, బాధ్యతలను అవగాహన పరిచి, రేపటి సుఖమయ జీవితాలకు గొడుగులు పట్టి, ప్రపంచ మానవాళికి కొత్త దారులు చూపుతూ సారథ్యం వహించేలా తయారు చేయడానికి ఐరాస సర్వసభ్య సమావేశం నిర్ణయించింది. 1999లో తీసుకున్న తీర్మానం ప్రకారం ప్రతి ఏట ఆగస్టు 12 రోజున "అంతర్జాతీయ యువజన దినోత్సవం (ఇంటర్నేషనల్ యూత్ డే)" ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది.

ప్రపంచం నేడు పర్యావరణ సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నది. ప్రతికూల వాతావరణాలు, అకారణ ఆధిపత్యం కోసం భీకర యుద్ధాలు, విపత్తులు, కాలుష్య భూతాలు లాంటి భయానక భవిష్యత్తు హెచ్చరికల నడుమ రేపటి ఆరోగ్య ధరణికి గొడుగులు పట్టడం నేడు తక్షణావసరంగా మారిందని యువత గమనించాలి. పర్యావరణహిత సుస్థిరాభివృద్ధి మార్గంలో నడవవలసిన సమయం ఆసన్నమైందని గమనించిన ఐరాస నేడు గ్రీన్ డెవలప్‌మెంట్ మంత్రం జపిస్తున్నది. ఈ నేపథ్యంలో అంతర్జాత యువజన దినం - 2023 నినాదంగా "సుస్థిరాభివృద్ధి సాధనలో హరిత నైపుణ్యాల యువత (గ్రీన్ స్కిల్స్ ఫర్ యూత్ : టువర్డ్స్ ఏ సస్టేనబుల్ వరల్డ్)" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం చేస్తున్నారు. ప్రపంచ శాంతి స్థాపనలో యువశాంతి కిషోరాలుగా మారి ఉగ్రవాదం, తీవ్రవాదం, యుద్ధ వాతావరణాలను అర్థం చేసుకుంటూ భూమాత చుట్టూ శాంతి కపోతాలు స్వేచ్ఛగా ఎగిరేలా వాతావరణం కల్పించేలా యువత కార్యోన్ముఖులు కావాలని ఐరాస భావిస్తున్నది.

ప్రపంచవ్యాప్తంగా 15 నుంచి 24ఏండ్ల వయసున్న వ్యక్తులను యువతీ యువకులుగా యునెస్కో నిర్వచించింది. ప్రపంచ జనాభాలో 16-17శాతం, అనగా దాదాపు 1.4 బిలియన్ల యువ జనాభా ఉన్నది. అంతర్జాల విప్లవంతో సమసిపోయిన దేశ, ఖండ, ప్రాంత సరిహద్దులతో యువత ప్రపంచాన్ని చుట్టేస్తూ సుస్థిరాభివృద్ధిలో సింహభాగం తీసుకుంటున్నది. ఆధునిక యువతలో అవసర నైపుణ్యాలను పెంచుతూ, విలువలు కలిగిన అంతర్జాతీయ స్థాయి విద్యను బోధిస్తూ, సమన్వయ భావనను జాగృత పరుస్తూ, మానవాళి సమస్యల పరిష్కారాల దిశగా ఆలోచనలు చేస్తూ, పర్యావరణ పరిరక్షణ యజ్ఞంలో పాలుపంచుకుంటూ, విజేతను ప్రోత్సహిస్తూ, సృజనకు పునాదులు వేస్తూ, ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలుగా తయారు చేస్తూ, ఉన్నత వ్యక్తిత్వం కలిగిన పరిపూర్ణ పౌరులుగా తయారు చేయడానికి ప్రపంచ దేశాలు ప్రాధాన్యం ఇవ్వాలి. హరిత అభివృద్ధికి సంబంధించిన పరిజ్ఞానం, అంతర్జాతీయ స్థాయిలో మానవీయ విలువల వికాసం, బాధ్యతల పట్ల అంకితభావం, సమాజం పట్ల సదాలోచనలు ప్రస్తుత యువతలో జనించేలా విద్యా బోధనలు కొనసాగాలి. 'స్కిల్స్ ఫర్ ఫ్యూచర్', 'స్కిల్స్ ఫర్ గ్రీన్ జాబ్స్' లాంటి నూతన భావనల పట్ల సంపూర్ణ అవగాహన కలిగించాలి. వ్యక్తిత్వ వికాసం, శాస్త్ర సాంకేతిక నైపుణ్యాలను అందించడం, ఉన్నత విద్యలో నిష్ణాతులుగా మార్చడం నేటి విద్యాసంస్థల కనీస బాధ్యత అని తెలుసుకోవాలి. పర్యావరణ పరిరక్షణకు తరగని ఇంధనాల వినియోగం, శిలాజ ఇంధనాల వాడకాన్ని తగ్గిస్తూ, జీరో కార్బన్ ఉద్గార స్థాయికి చేరడానికి ముమ్మర ప్రయత్నాలను చేయడం నేటి యువత కర్తవ్యంగా తీసుకోవాలి.

పునరుత్పాదక శక్తి వనరులను అభివృద్ధి చేయడానికి కావాల్సిన విజ్ఞానం, సామర్థ్యం, దృక్పథం, గ్రీన్ విలువలు కలిగిన యువతను సన్నద్ధం చేయడం తక్షణమే జరగాలి. కార్చిచ్చులు, కరువులు, వడగాలులు, తీవ్ర అకాల వర్ష వరదలు, వ్యవసాయ ఉత్పత్తుల దిగుబడి తగ్గడం లాంటి సమస్యలను అధిగమించడానికి ప్రతి 10మంది ప్రపంచ యువతలో ఏడుగురు హరిత అభివృద్ధి దిశగా ప్రయాణించడం జరగాలి. ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక సంబంధ అవకాశాలను అర్థం చేసుకుంటూ యువత జాగ్రత్తగా అడుగులు వేయాలి. 2030 నాటికి వాతావరణ మార్పుల కారణంగా 40శాతం ఉద్యోగ ఉపాధులు కోల్పోయే ప్రమాదం ఉందని, గ్రీన్ స్కిల్స్ విభాగంలో 8.4మిలియన్ల ఉద్యోగాలు కల్పించబడతాయని తెలుసుకోవాలి. గ్రీన్‌జాబ్స్ పెరిగితే ఇతర అనుబంధ రంగాల్లో కూడా ఉద్యోగాలు పెరగడం జరుగుతుందని నమ్మాలి. నేడు గ్రీన్ స్కిల్స్ డిమాండ్ కన్న సప్లై తక్కువగా ఉన్నది. దాదాపు 60శాతం యువత గ్రీన్ ఎకానమీకి కావలసిన నైపుణ్యాలకు దూరంగా ఉన్నారు. గతేడాది యువతలో గ్రీన్ టాలెంట్ 12శాతం పెరగడం గమనించారు. దాదాపు 67శాతం యువతలో డిజిటల్ నైపుణ్యాల స్థాయి తక్కువ ఉన్నాయని, 2015-21 మధ్య 66శాతం గ్రీన్ జాబ్స్ పెరిగాయని, 19 మిలియన్ల గ్రీన్ ఉద్యోగుల్లో 6మిలియన్లను మాత్రమే మహిళలు ఉన్నట్లు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. నేడు గ్రీన్ ఎనర్జీని సమర్థవంతంగా బోధించే విశ్వవిద్యాలయాలు లేకపోవడం విచారకరమని, హరిత విజ్ఞానంతో సాధించే అభివృద్ధి మాత్రమే ఆమోదయోగ్యమైనదిగా గుర్తించబడే రోజులు సమీప భవిష్యత్తులో రానున్నాయని తెలుస్తున్నది.

(12 ఆగస్టు 'అంతర్జాతీయ యువజన దినోత్సవం')

- బీఎంఆర్, 9949700037

తదుపరి లక్ష్యం జ్ఞానవాపి మసీదు!

ఆలయం-మసీదు విషయంలో కొత్త ఫ్రంట్ ఏర్పడుతోందని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ పరోక్షంగా ప్రకటించారు. ఈసారి వివాదం జ్ఞానవాపి మసీదు, వారణాసిలోని విశ్వనాథ్ ఆలయం మధ్యన నెలకొంది. జ్ఞానవాపి మసీదు పూర్వం ఆలయమని నిర్ధారించడానికి మసీదు ఆవరణలో తగిన రుజువులు కూడా ఉన్నాయని ఆదిత్యనాథ్ ఇటీవల ఒక ఇంటర్వ్యూలో చెప్పారు. అందువల్ల ముస్లిం కమ్యూనిటీ ముందుకు వచ్చి గతంలో చారిత్రక తప్పిదం జరిగిందని, దీనికి పరిష్కారం కావాలని తాము కోరుకుంటున్నామని చెప్పాలని అన్నారు. జ్ఞానవాపి మసీదు ఆవరణలో హిందువుల పూర్వాపరాలను నిర్ధారించడానికి చట్టబద్ధత పెరుగుతున్న నేపథ్యంలో ఆదిత్యనాథ్ వ్యాఖ్యలు వెలువడ్డాయి. వారణాసి జిల్లా కోర్టు ఆదేశాల మేరకు, జ్ఞానవాపి మసీదు ఆవరణలో సర్వే నిర్వహించేందుకు భారత పురావస్తు విభాగాన్ని అనుమతిస్తూ ఆగస్టు 3న అలహాబాద్ హైకోర్టు తీర్పు ఇచ్చింది. జిల్లా కోర్టు ఆదేశాలకు వ్యతిరేకంగా మసీదు కమిటీ చేసిన విజ్ఞప్తిని తిరస్కరించింది. 2019లో అయోధ్య వివాదంలో సుప్రీం కోర్టు తీర్పు వెలువడినప్పటి నుండి, జ్ఞానవాపి మసీదు ఆవరణలోని హిందూ విగ్రహాల వద్ద ప్రార్థనలు చేసుకునేందుకు హిందువులకు హక్కును నొక్కిచెబుతూ వారణాసి కోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. అంతేగాక మసీదులోని కొలనులో ఉన్న ఫౌంటెన్‌కు కార్బన్‌డేటింగ్ నిర్ధారించేందుకు, వీడియోగ్రాఫ్ సర్వేలు నిర్వహించేందుకు అనుమతించాలని కోరుతూ వచ్చారు. ముస్లింలు ప్రార్థనలు చేయడానికి ముందు ఈ కొలనులో కాళ్ళు, చేతులు శుభ్రం చేసుకుంటారు.

'ఆరాధనా స్థలాల (ప్రత్యేక నిబంధనలు) చట్టం-1991' ఉన్నప్పటికీ న్యాయపరమైన ప్రక్రియలన్నీ జరుగుతూనే ఉన్నాయి. పార్లమెంట్ రూపొందించిన ఈ చట్టం 1947 ఆగస్టు 15 నాటికి ఉన్న ఆరాధనా స్థలాలు (ఆలయాలు, మసీదులు, చర్చిలను భిన్న మతానికి చెందిన ఆరాధనా స్థలాలుగా) మార్చడాన్ని నిషేధిస్తోంది. అంటే, స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఆరాధనా స్థలాలకు సంబంధించి యథాతథ స్థితికి ఈ చట్టం హామీ కల్పిస్తోందని అర్థం. చట్టం అమల్లోకి వచ్చిన తర్వాత అటువంటి మార్పిడికి




సంబంధించి కోర్టు కార్యకలాపాలు తగ్గుతాయి. అయితే అయోధ్య వివాదం, అందుకు సంబంధించి సాగిన కోర్టు కార్యకలాపాలు దీనికి ఏకైక మినహాయింపుగా ఉంది. రామజన్మభూమి ఆలయం పేరుతో చేపట్టిన ఉద్యమం మాదిరిగా... ఆరాధనా స్థలాలను మార్చేందుకు ఎలాంటి ఆందోళనలు, మతోన్మాద కార్యకలాపాలు జరగవని... పి.వి.నరసింహారావు ప్రభుత్వం పార్లమెంట్‌లో ఆమోదించిన ఈ చట్టం హామీ కల్పించింది. రామజన్మభూమి ఆలయ ఉద్యమం దేశంలో పెద్ద ఎత్తున హింసకు దారి తీసింది. అయోధ్య వివాదంలో తన తీర్పును వెలువరిస్తూ సుప్రీం కోర్టు, 1991 నాటి చట్టాన్ని లౌకిక దేశంగా అంతర్గత బాధ్యతలకు సంబంధించిన చట్టంగా సమర్థించింది. "వర్తమానాన్ని, భవిష్యత్తును అణచివేసేందుకు సాధనాలుగా చరిత్రను, అందులోని తప్పులను ఉపయోగించ రాదని పార్లమెంట్ ఎలాంటి సందేహం లేకుండా స్పష్టంగా పేర్కొంది" అని కూడా సుప్రీం కోర్టు తెలిపింది. 2019లోనే సుప్రీంకోర్టు ఆరాధనా స్థలాల చట్టం-1991ని ఇంత గట్టిగా ధృవీకరించినప్పటికీ, తదనంతర కాలంలో వారణాసి కోర్టుల్లో జ్ఞానవాపి మసీదు ఆవరణపై తలెత్తిన వ్యాజ్యానికి స్వస్తి పలికేందుకు కోర్టు నిర్ణయాత్మకంగా ఎందుకు జోక్యం చేసుకోవడం లేదనేది ప్రశ్నార్థకంగా ఉంది.

వారణాసి సివిల్ జడ్జి ఆదేశించిన విధంగా మసీదు ఆవరణ సర్వే, వీడియోగ్రఫీపై స్టే విధించాలని కోరుతూ మసీదు కమిటీ 2022 మేలో సుప్రీం కోర్టును ఆశ్రయించినప్పుడే ఉన్నత న్యాయస్థానానికి ఒక అవకాశం లభించింది. ఆరాధనా స్థలాల చట్టం ప్రాతిపదికన కోర్టు, ఈ జ్యుడీషియల్ కార్యకలాపా లకు ముగింపు పలికి ఉండాల్సింది. కాని దానికి బదులుగా (ఐదుగురు మహిళలు వేసిన పిటిషన్ విచారణకు అర్హమైనదని పేర్కొనడాన్ని సవాలు చేస్తూ) మసీదు కమిటీ వేసిన పిటిషన్‌ను వారణాసి జిల్లా న్యాయమూర్తికి బదిలీ చేసింది. ఆయన సీనియర్ న్యాయమూర్తి అయినందున ఈ పిటిషన్ విచారణకు అర్హుడనే ప్రాతిపదికన ఈ బదిలీ జరిగింది. ఎఎస్ఐ సర్వేకు సంబంధించి మసీదు కమిటీ తిరిగి జులైలో సుప్రీం కోర్టును ఆశ్రయించింది. అప్పుడైనా అన్ని జ్యుడీషియల్ కార్యకలాపాలకు ముగింపు పలికి ఉండాల్సింది. అప్పటి నుండి, ఈ కేసులో మరిన్ని పిటిషన్లు దాఖలయ్యాయి. జ్ఞానవాపి మసీదును తొలగించి, అక్కడ ఆలయాన్ని నిర్మించాలని కోరుతూ కూడా ఒక పిటిషన్ దాఖలైంది. ఇదంతా కూడా ప్రధాని నరేంద్ర మోడీ పార్లమెంటరీ నియోజకవర్గంలో జరుగుతోందన్నది ఇక్కడ గమనించాల్సిన అంశం.

జ్యుడీషియల్ విభాగం ఉన్నత స్థాయిలో ప్రదర్శించిన ఈ పిరికితనం జ్ఞానవాపి మసీదు స్వభావాన్ని ప్రశ్నిస్తూ దిగువ కోర్టుల్లో అనేక చర్యలు తీసుకోవడానికి దారితీసింది. వీడియోగ్రఫీ సర్వే ద్వారా ఇప్పుడు ఎఎస్ఐ సర్వే ద్వారా వాస్తవాన్ని నిర్ధారించడానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించేందుకు కారణమైంది. ఈ క్రమంలో, మసీదు ఆవరణలో ప్రార్థనలు చేసుకునేందుకు అనుమతించాలంటూ మహిళలు వేసిన పిటిషన్ విచారణకు అర్హమైనదని జిల్లా కోర్టు సమర్థించింది. మసీదు ఆవరణలోని కొలనులో గల ఫౌంటెన్ రూపంలో శివలింగం ఉందని వీడియోగ్రఫీ సర్వే వెల్లడించింది. ఇక తాజా తీర్పులో అలహాబాద్ హైకోర్టు మసీదు ఆవరణను ఎఎస్ఐ సర్వే చేయడానికి అనుమతించింది. ఈద్గా-కృష్ణ జన్మభూమి వివాదానికి సంబంధించి మథుర కోర్టుల్లో ఇదే తరహాలో న్యాయ క్రమం నడుస్తోంది. ఈ మొత్తం వ్యవహారంలో దిగువ న్యాయ వ్యవస్థ సహకరిస్తున్నట్లు కనిపిస్తున్నందున తమ ప్రయోజనాలను మరింత ముందుకు తీసుకెళ్లేందుకు చట్టబద్ధతను ఉపయోగించు కోవాలన్నది హిందూత్వ శక్తుల వ్యూహంగా కనిపిస్తోంది. న్యాయపరమైన అనుకూలతను సాధించిన తర్వాత, న్యాయ విరుద్ధమైన పద్ధతుల ద్వారా వాస్తవ పరిస్థితులను మార్చే ప్రయత్నాలు జరగవచ్చు. మొగ్గ దశలో ఉండగానే ఈ దుశ్చర్యను తుంచివేయడం, అయోధ్య తీర్పు సమయంలో విస్పష్టంగా తేల్చి చెప్పిన 1991 చట్టాన్ని వర్తింపచేయడం సుప్రీం కోర్టు చేయాల్సిన పని.

('పీపుల్స్ డెమోక్రసీ' సంపాదకీయం)



నిస్సిగ్గు!

ఏడున్నర దశాబ్దాలుగా
జగమంతా గర్వపడేలా
జాతి గుండె ఉప్పొంగేలా
త్రివర్ణపతాకం రెప రెపలాడుతూనే ఉంది!

నిత్యం జెండా ఎగురేసిన మూలస్థంభం
ఎక్కడో ఒక చోట నగ్నంగా ఊరేగుతూ
లోయల్లో ఆదివాసి గూడాలల్లో
పట్ట పగలు కాలి బూడిదై పోతున్నది!

నిప్పు రాజేసిన వాడే
వస్త్రాపహరణం చేసిన వాడే
తనకేమీ పట్టనట్లు కళ్ళు మూసుకుని
మనల్ని సిగ్గు పడమంటున్నడు!

తీరని పదవీ దాహం
జాతికి ప్రాణ సంకటం కావడం
సువిశాల ప్రజాస్వామ్య దేశంలో
చర్చించుకో వీలు లేని విషాదం!

ఇది కౌరవ సభ కాదు
వైవిధ్యమే పునాదైన దేశంలో
విద్వేషాలకు తావుండదు
సహిష్ణుతే సమోజ్వల భవితకు పునాది!

దేశభక్తి నినాదప్రాయం కారాదు
విధానాల్లో వేయి ఆలోచనలై వర్ధిల్లాలి!!

- కోట్ల వెంకటేశ్వర రెడ్డి
9440233261

'సుంకె'వైపే.. సుముఖత

చొప్పదండిలో 'సిట్టింగ్'కే మళ్లీ అవకాశం ఇచ్చేందుకు అధిష్టానం మొగ్గు?



చొప్పదండి సిట్టింగ్ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌కే మరోమారు టిక్కెట్ ఇచ్చేందుకు పార్టీ అధిష్టానం సుముఖంగా ఉన్నట్టు తెలుస్తోంది. నియోజకవర్గ అభివృద్ధి.. ఎమ్మెల్యే సేవాకార్యక్రమాలు సహా అనేక అంశాలు పరిగణనలోకి తీసుకుని ఆయన పట్ల సానుకూలంగా ఉన్నట్టు వినికిడి. సిట్టింగ్ స్థానాల్లో ప్రయోగాలు వికటిస్తాయనే సర్వేరిపోర్టుతో రవిశంకర్ స్థానం వదిలమేనన్న సంకేతాలు వినిపిస్తుండగా... అసమ్మతివాదుల్లో కలవరం మొదలైంది. అసమ్మతివాదులను సముదాయించేందుకు ఆయా నియోజకవర్గాల్లో మంత్రుల స్థాయి నేతలను రంగంలోకి దింపిన గులాబీ బాస్ చొప్పదండి బాధ్యతలను స్థానిక మంత్రి గంగుల, ప్లానింగ్‌బోర్డు వైస్‌చైర్మన్ బోయినపల్లి వినోద్‌కుమార్‌కు అప్పగించిన విషయం తెలిసిందే. ఈ రాజకీయపరిణామాల నేపథ్యంలో పార్టీ ఆశీస్సులు, ప్రజలు ఆశీర్వాదంతో ఈసారి 60వేలపైచీలుకు మెజార్టీ పక్కా వస్తుందన్న ధీమాను ఎమ్మెల్యే వ్యక్తం చేయడం గమనార్హం.

-నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి

- నియోజకవర్గ అభివృద్ధి.. సేవా కార్యక్రమాలే రవిశంకర్‌కు బలమైన అంశాలు
- అసమ్మతివాదులు.. ఆశావాదుల చర్యలు పార్టీకి నష్టమనే ఆలోచనలో గులాబీబాస్
- సిట్టింగ్ స్థానాల్లో 'అభ్యర్థిమార్పు ప్రయోగం' వికటిస్తుందనే సర్వేతో పునరాలోచన...
- అసమ్మతివాదుల్లో కలవరం.. సముదాయించే పనిలో అధినాయకత్వం..
- ఈసారి 60వేలపైచీలుకు మెజార్టీ పక్కా అనే ధీమాలో ఎమ్మెల్యే





పెరిగిన ఆశావాదులు.. ఆందోళనలో హైకమాండ్

చొప్పదండి నియోజకవర్గ ఎమ్మెల్యే టిక్కెట్ ఆశిస్తున్న వారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. పలువురు ఏడాది నుంచే పలు సందర్భాల్లో గ్రామాల్లో తిరగడం, అక్కడి స్థానిక కార్యక్రమాలు హాజరవడం వంటి పనులు మొదలుపెట్టారు. ఇదే సమయంలో ఎన్నికలు దగ్గరపడుతున్న సమయంలో స్థానిక ఎమ్మెల్యేపై ధిక్కారస్వరాన్ని వినిపించడం మొదలు పెట్టారు. ఎమ్మెల్యే 'వన్‌మెన్ షో'గా వ్యవహరిస్తూ తమను పట్టించుకోవడం లేదనే ఫిర్యాదులు ఇచ్చారు. ఆయనకు తప్ప ఎవరికి టిక్కెట్ ఇచ్చినా ఒకేనన్న బాహాటంగా చెప్పుకొచ్చారు. అయితే వారంతా టిక్కెట్ ఆశిస్తున్న వారిలో ఉండటం గమనార్హం. ప్రధానంగా బోయిన్‌పల్లి జడ్‌పీటీసీ భర్త కత్తెరపాక కొండయ్య, రామడుగు మండలం వెలిచాలకు చెందిన బండపెల్లి యాదగిరి, కరీంనగర్ నగరానికి చెందిన కార్పొరేటర్ కంసాల శ్రీనివాస్, రిటైర్డ్ ఆర్డీఓ బైరం పద్మయ్య పేర్లు తెర మీదకు వచ్చాయి.



అయితే వీరంతా నియోజకవర్గం మొత్తం పెద్దగా పేరున్న నేతలు కాకపోవడం, ఒక వేళ వీరిలో ఎవరికి టిక్కెట్ ఇచ్చినా పార్టీ పేరు మీద వచ్చే ఓట్లు తప్ప అదనపు ప్రయోజనమేమీ లేదనే చర్చ కూడా పార్టీ ముఖ్యనేతల్లో సాగింది. దీంతో సిట్టింగ్ స్థానంపై ప్రయోగం వికటించే అవకాశం ఉందనే భావనకు వచ్చినట్టు సమాచారం.

మొదట్నుంచీ చొప్పదండి ఓ ప్రత్యేకం...

చొప్పదండి అసెంబ్లీ నియోజకవర్గం ఎన్నికల్లో అభ్యర్థులు, విజేతల విషయంలో ఓ ప్రత్యేకతే ఉంది. ఇక్కడ ఒక పార్టీ రెండుసార్లు గెలిచినా.. ప్రతిసారీ ఎమ్మెల్యేలు మారారు. 2004 సాధారణ ఎన్నికల నుంచి నుంచి పరిశీలిస్తే అప్పుడు టీడీపీ నుంచి 2004లో సానమారుతి 4వేల ఓట్ల మెజార్టీతో కాంగ్రెస్ ప్రత్యర్థి కొడూరి సత్యనారాయణపై గెలిచారు. 2009 సాధారణ ఎన్నికలు వచ్చేనాటికి అదే టీడీపీ పార్టీ అభ్యర్థిని మార్చి టిక్కెట్ సుద్దాల దేవయ్యకు వచ్చింది. ఆయన కూడా అదే పార్టీ తరుపున ఎమ్మెల్యేగా గెలిచారు. ఇక 2014 ఎన్నికల సమయం నాటికి తెలంగాణ ఏర్పడటం, రాష్ట్ర వ్యాప్తంగా 'కారు' జోరు సాగుతుండగా.. బీఆర్ఎస్ టిక్కెట్‌పై బొడిగెశోభ సునాయసంగా గెలిచారు. అయితే ఆమెకు మళ్లీ అవకాశం ఇవ్వకుండా 2018 ముందస్తు ఎన్నికల్లో అనూహ్యంగా సుంకె రవిశంకర్‌కు టిక్కెట్ ఇచ్చింది. అప్పుడు కాంగ్రెస్ అభ్యర్థి సత్యంపై 42,127ఓట్ల మెజార్టీతో సుంకె గెలుపొందారు. ప్రస్తుతం ఆయన ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారు. సాంప్రదాయం ప్రకారం మళ్లీ అధికారపార్టీ అభ్యర్థి మారుతారనే ప్రచారం ఉండగా.. అందుకు బలం చేకూర్చే విధంగా నియోజకవర్గంలో అసమ్మతివాదులు, ఆశావాహులు ఒక్కొక్కరుగా తెరమీదకు వచ్చారు. ఏకంగా వారి సంఖ్య ఐదుగురికి పెరగడం గమనార్హం.

అభివృద్ధి ఏజెండాతోనే పార్టీ, ఎమ్మెల్యే ప్రజల్లోకి...

ప్రస్తుతం అధికార బీఆర్ఎస్ రాష్ట్ర వ్యాప్తంగా తమ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమాల బలంతోనే ప్రజల్లోకి వెళ్లేందుకు సిద్ధంగా ఉంది. ఇందులో భాగంగానే ప్రతి గడపలోనూ సర్కారు లబ్ధి పొందిన వారు ఉన్నారని, తాగు, సాగు రంగాలు సహా అనేక రంగాల్లో గతం కంటే మెరుగైన అభివృద్ధి చేసి చూపామంటూ ముఖ్యమంత్రి సహా ఆ పార్టీ నేతలు ప్రతి సందర్భం లోనూ చెప్పుకుంటూ వస్తున్నారు. ఆ అంశాలనే అస్త్రాలుగా, తాను నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి, సేవా కార్యక్రమాలను చూసే ప్రజలు 60వేలపైచీలుకు మెజార్టీతో తనను ఎమ్మెల్యేగా మరోమారు ఆశీర్వదించి గెలిపిస్తారని సుంకెరవిశంకర్ ధీమా వ్యక్తం చేస్తున్నారు.

సుంకె రాజకీయ ప్రస్థానం....

2001లోనే టీఆర్ఎస్ ఉద్యమంలో భాగస్వాముడిగా చేసిన సుంకెరవి శంకర్ అప్పుడు చిరంజీవి పార్టీ ప్రజారాజ్యంలో 2007లో చేరారు. 2009 వరకు ఆ పార్టీ చొప్పదండి నియోజకవర్గ ఇన్‌చార్జిగా, జిల్లా అధికార ప్రతినిధిగా పని చేశారు. తిరిగి 2009లో తన సొంతగూటికి టీఆర్ఎస్‌లో చేరారు. అనూహ్య పరిణామాల నేపథ్యంలో ఆ పార్టీ నుంచి ఎమ్మెల్యేగా ఉన్న బొడిగె శోభను తప్పించి పార్టీ అధిష్టానం 2018 ముందస్తు ఎన్నికల్లో సుంకె రవిశంకర్‌కు టిక్కెట్ ఇచ్చింది. అప్పుడు ప్రత్యర్థి కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి మేడిపల్లి సత్యంపై 42,127ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. అప్పటి నుంచి నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా ప్రభుత్వ నిధులతో అనేక పనులుచేపట్టారు. పెద్దఎత్తున నిధులు ఖర్చు చేసి మరీ సాగునీటిని అందుబాటులోకి తెచ్చారు. కొండగట్టు ఆలయ అభివృద్ధికి ఇటీవల రూ.100కోట్లు సాధించగలిగారు. తాజాగా చొప్పదండి నియోజకవర్గ కేంద్రంలోని 30పడకల ఆస్పత్రితో ప్రజల కష్టాలపై అసెంబ్లీలో మాట్లాడి.. 100పడకలకు పెంచాలని కోరారు. ఈ మేరకు ఆస్పత్రికి నిధులు మంజూరు చేస్తూ ప్రభుత్వం జీవో జారీ చేసింది.

మహా ధర్నా పోస్టర్ ఆవిష్కరణ



నవతెలంగాణ - తిమ్మాపూర్

ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యుయస్‌పిసి) చిగురుమామిడి మండల శాఖ ఆధ్వర్యంలో సుందరగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భోజన విరామ సమయంలో మహాధర్నా పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు, జోన్ కన్వీనర్ కానిగంటి రాజమౌళి, రాష్ట్ర కౌన్సిలర్ తిరుపతి గౌడ్ హాజరై మాట్లాడారు. ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల సాధనకు పోరాటాలు విడతలో వారిగా ఆగస్టు 12వ తేదిన జిల్లా కేంద్రంలో ర్యాలీ, ధర్నా, సెప్టెంబర్ 1న హైదరాబాద్ లో ధర్నా చౌక్ వద్ద చేపట్టిన ధర్నా కార్యక్రమానికి ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున తరలి రావాలని కోరారు. కార్యక్రమంలో వేణుగోపాల్, ఎండి.షరీఫ్, ఏ.రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆశా వర్కర్ల ర్యాలీ



నవతెలంగాణ - కరీంనగర్

కరీంనగర్‌లోని కళాభారతి మున్సిపల్ నుంచి వన్ టౌన్ మీదుగా బీఆర్‌టీయూ ఆధ్వర్యంలో ఆశా వర్కర్ల అనుబంధ సంఘమైన తెలంగాణ గ్రామీణ ఆరోగ్య కార్యకర్తల సంఘంలోని ఆశా కార్యకర్తలు దాదాపుగా 350 మంది డీఎంహెచ్‌ఓ ఆఫీస్ వరకు ర్యాలీగా వెళ్లారు. డీఎంహెచ్‌ఓ లలితా దేవికి వినతిపత్రం అందజేశారు. ఆశా కార్యకర్తలకు ఇస్తున్న గౌరవ వేతనాన్ని ఫిక్స్ వేతనంగా మార్చాలని ప్రభుత్వానికి విన్నవించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు ఎండీ రబియా బేగం, బీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు బొమ్మిడి శ్రీనివాస్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ రాఘవులు, ఉపాధ్యక్షుడు ఆకుల మల్లేశం, ఆశా వర్కర్ల సంఘం ప్రధాన కార్యదర్శి దొడపాటి సరిత, నాయకులు పాల్గొన్నారు.

తిమ్మాపూర్ మండలంలో ఎమ్మెల్యే తొలిపొద్దు పర్యటన

నవతెలంగాణ - తిమ్మాపూర్ : తిమ్మాపూర్ మండలంలో మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ గురువారం తొలిపొద్దు పర్యటనలో భాగంగా పర్యటించారు. మక్తపల్లి గ్రామానికి చెందిన బీజేపీ నాయకుడు తమ్మిశెట్టి మల్లయ్య, పొరండ్ల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకుడు రెడ్డి తిరుపతిరెడ్డి తల్లి వజ్రమ్మ ఇటీవల మృతిచెందగా ఆయా కుటుంబాలను పరామర్శించారు. పర్లపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు చిందం చంద్రమౌళి ఇటీవల హాస్పిటల్లో చికిత్స పొంది ఇంటికి రావడంతో ఎమ్మెల్యే పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయనవెంట బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కేతిరెడ్డి దేవేందర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు రావుల రమేష్, ఆత్మ కమిటీ చైర్మన్ పాశం అశోక్‌రెడ్డి, సహకార సంఘం వైస్ చైర్మన్ ఎల్లాల రమణారెడ్డి, ఉపసర్పంచులు కిన్నెర సతీష్, పొన్నం అనిల్‌గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు అసోద శ్రీనివాస్, కొమురయ్య పాల్గొన్నారు.

కేశవపట్నం పోలీస్ స్టేషన్లను సందర్శించిన అడిషనల్ డీసీపీ లక్ష్మీనారాయణ

నవతెలంగాణ - శంకరపట్నం



ప్రజలకు సంబంధించిన కేసులను తొందరగా పరిష్కారం చేయాలని అడిషనల్ డిసిపి ఎ.లక్ష్మీనారాయణ అన్నారు. బుధవారం శంకరపట్నం మండల కేంద్రంలోని కేశవపట్నం పోలీస్ స్టేషన్‌ను సందర్శించి పలు కేసుల రికార్డులను పరిశీలించారు. సిబ్బందికి సమీక్ష సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా డిసిపి మాట్లాడుతూ స్టేషన్లో కేసులు అన్నింటి పైన నిఘా ఉంచాలన్నారు. సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఆయనవెంట హుజురాబాద్ రూరల్ సిఐ బి.ప్రశాంత్ కుమార్, ఎస్సై పాకాల లక్ష్మారెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

బీజేపీ ప్రభుత్వం గద్దె దిగేవరకు పోరాటం కొనసాగిస్తాం

నవతెలంగాణ - కరీంనగర్



బీజేపీ ప్రభుత్వం గద్దె దిగేవరకు పోరాటం కొనసాగిస్తామని సీపీఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ముకుందరెడ్డి అన్నారు. నరేంద్ర మోడీ నాయకత్వంలోని కార్పొరేట్ అనుకూల బీజేపీ ప్రభుత్వం మందబలంతో ప్రజా కార్మిక వ్యతిరేక పాలన నిరసిస్తూ ఈ నెల 9,10 తేదీల్లో మహాధర్నాలు చేపట్టాలని కార్మిక, కర్షక, వ్యవసాయ కార్మిక సంఘాలు జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట మహాధర్నా జయప్రదంగా ముగిసింది. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకట స్వామి ముగింపు ఉపన్యాసం ఇచ్చారు. ఎర్రజెండా పోరాటంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎడ్ల రమేష్, జిల్లా సహాయ కార్యదర్శి మరెళ్ల శ్రీలత, పున్నం రవి, నాయకులు మురళి, విద్యసాగర్, సదానంద చారి, శారద, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బుచ్చన్న యాదవ్, సమ్మయ్య వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి సృజన కుమార్ తదితరులు పాల్గొన్నారు.

'ఎస్సీ, ఎస్టీ కమిషన్ రాష్ట్ర చైర్మన్‌గా డాక్టర్ రాజేందర్‌ను నియమించాలి'

నవతెలంగాణ - జమ్మికుంట : ఎస్సీ, ఎస్టీ కమిషన్ రాష్ట్ర చైర్మన్‌గా డాక్టర్ ఆరేపల్లి రాజేందర్‌ను నియమించాలని జమ్మికుంట లెదర్ ఆర్టిజన్స్ చర్మకారుల వెల్ఫేర్ అసోసియేషన్ మండల అధ్యక్షుడరు రామంచ రాజారాం గురువారం ఒక ప్రకటనలో కోరారు. డాక్టర్ ఆరేపల్లి రాజేందర్ దళిత కుటుంబం నుంచి వచ్చిన మేధావి అని, 36 సంవత్సరాల నుండి అనునిత్యం పేద, బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని తెలిపారు. ఎన్టిపిసిలో హెచ్ఆర్ ఉన్నత స్థాయి ఉద్యోగమైన డిప్యూటీ జనరల్ మేనేజర్ ఉద్యోగానికి విరమణ తీసుకొని సీఎం కేసీఆర్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు పేద, దళిత, బడుగు బలహీన వర్గాలకు చేస్తున్న సేవలకు ఆకర్షితులై పార్టీ అభివృద్ధికి పనిచేస్తున్నాడని కొనియాడారు.

కౌన్సిలర్‌కు ఎమ్మెల్సీ పరామర్శ

నవతెలంగాణ - జమ్మికుంట



జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కేశవపురం 15వ వార్డు కౌన్సిలర్ పాతకాల రమేష్ తండ్రి నర్సయ్య ఇటీవల మృతి చెందాడు. గురువారం ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయనవెంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్‌రావు, సింగిల్ విండో డైరెక్టర్ తిరుపతిరావు ఉన్నారు.

ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ - జమ్మికుంట : భారతీయ జనతా పార్టీ జమ్మికుంట దళిత మోర్చా అధ్యక్షుడు శనిగరపు రవి ఆధ్వర్యంలో గురువారం పట్టణంలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడారు. రాష్ట్రంలో దళితులపై బీఆర్ఎస్, ఎంఐఎం నాయకుల దాడులు పెరిగిపోయాయని ఆరోపించారు. మున్సిపల్ మాజీ చైర్మన్ శీలం శ్రీనివాస్, జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు జీడిమల్లేష్, జిల్లా ఎస్సీ మోర్చా కార్యదర్శి రాజేష్ ఠాకూర్, నాయకులు శనిగర రవి, శ్రీనివాస్, ఠాకూర్ రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

అంటూ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



నవతెలంగాణ - శంకరపట్నం

సీజనల్, ఇతరత్రా వ్యాధుల గురించి సమీక్ష సమావేశం గురువారం మాధవ సాయి గార్డెన్లో జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, హుజురాబాద్ డివిజనల్ పంచాయతీ అధికారి అధ్యక్షతన మానకొండూరు నియోజకవర్గంలోని 6 మండలాల గ్రామపంచాయతీ కార్యదర్శులకు నిర్వహించారు. ఈ సందర్భంగా డిపిఓ మాట్లాడుతూ ఈ సీజన్లో సీజనల్ వ్యాధుల గురించి గ్రామపంచాయతీ కార్యదర్శులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజలు కూడా అంటువ్యాధులు సోకకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎండి బసిరుద్దీన్, ఆరు మండలాల గ్రామపంచాయతీ కార్యదర్శులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీచైతన్య డిగ్రీ విద్యార్థుల శైవలాల సేకరణ



శైవలాలు సేకరిస్తున్న అధ్యాపకులు, విద్యార్థులు

నవతెలంగాణ - కరీంనగర్

కరీంనగర్ మంకమ్మతోట, ముకరంపురలోని శ్రీచైతన్య కో ఎడ్, మహిళా కళాశాలలకు చెందిన వృక్షశాస్త్ర విద్యార్థులు మధ్య మానేరు జలాశయాన్ని గురువారం సందర్శించి శైవలాలను సేకరించినట్లు కళాశాల చైర్మెన్ ముద్దసాని రమేష్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్శనలో వృక్షశాస్త్ర అధ్యాపకులు మంచి నీటిలో పెరిగే శైవలాల గురించి, వాటి ఆవశ్యకత గురించి విద్యార్థులకు ప్రత్యక్ష పద్ధతిలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా చైర్మెన్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులకు విద్యతో పాటు విషయ పరిజ్ఞానం అందించడంలో శ్రీచైతన్య డిగ్రీ కళాశాలలు ఎల్లప్పుడు ముందుంటాయని తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఎల్.శ్రీనివాస్, డాక్టర్ స్వర్ణలత, వైస్ ప్రిన్సిపాల్ కృష్ణారెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఘనంగా ఎంపిడివో జన్మదిన వేడుకలు

నవతెలంగాణ - మానకొండూర్



మానకొండూర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి, ఎంపిడివోల సంఘం జిల్లా అధ్యక్షుడు నీలగిరి దివ్యదర్శన్‌రావు జన్మదిన వేడుకలను మండల పంచాయతీ సెక్రటరీల ఆధ్వర్యంలో గురువారం మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడివో అధికారుల సమక్షంలో కేకు కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఎంపీవో ఎస్.రాజేశ్వర్‌రావు, పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

అల్ఫోర్స్‌లో వరల్డ్ లయన్ డే ఉత్సవ్



నవతెలంగాణ - కరీంనగర్

జంతువులలో సింహానికి ప్రత్యేక స్థానం ఉందని, సింహాన్ని అడవికి రాజుగా పిలుస్తారని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్‌రెడ్డి అన్నారు. స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్లో 'వరల్డ్ లయన్ డే' ఉత్సవ్ ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జంతువుల సంరక్షణ ప్రతి ఒక్కరి ప్రాథమిక బాధ్యత అని అన్నారు. వేడుకలలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన సింహం అమ్మ సింహం, అడవి రాజు సింహం నెరవేర్చినది స్వప్నం నృత్యాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, సాంఘీక శాస్త్ర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చేనేత కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి

నవతెలంగాణ - జమ్మికుంట



చేనేత కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి అన్నారు. గురువారం స్థానిక గాంధీ చౌరస్తా నుండి ఎంపీఆర్ గార్డెన్ వరకు పెద్ద ఎత్తున ర్యాలీగా వెళ్లారు. జాతీయ చేనేత దినోత్సవం, చేనేత వారోత్సవాల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ రాజేశ్వరరావు, కేడీసీసీ వైస్ చైర్మన్ పింగిల్ రమేష్, జడ్పిటిసి శ్రీరామ్ శ్యామ్, జమ్మికుంట పిఎసిఎస్ చైర్మన్ పొన్నగంటి సంపత్, చేనేత సంఘం నాయకులు సర్వేశం, ఉడుత రమేష్, తదితరులు పాల్గొన్నారు.

ఫలించిన చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ కృషి

పట్టణంలో 100 పడకల ఆస్పత్రికి జీవో జారీ



నవతెలంగాణ - చొప్పదండి : చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ కృషి ఫలించింది. పట్టణంలో 100 పడకల ఆస్పత్రికి ప్రభుత్వం జీవో జారీ చేయడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అసెంబ్లీ సమావేశాల్లో జరిగిన ప్రశ్నోత్తరాల సమయంలో చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ నియోజకవర్గ కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ఆస్పత్రిలో రోజుకు ఓపి 150 నుండి 200 వరకు వస్తున్నారని.. 30పడకలు సరిపోవని తెలిపారు. 100 పడకల ఆస్పత్రిని మంజూరు చేయాలని ముఖ్యమంత్రి కేసీఆర్ ద్వారా రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావును కోరారు. ఈ మేరకు గురువారం మంత్రి స్పందించి చొప్పదండి నియోజకవర్గ కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిని 100 పడకల ఆస్పత్రిగా అప్‌గ్రేడ్ చేసూ రూ.37.50కోట్ల నిధులు మంజూరు చేశారు. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుండి జీవో జారీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి హరీశ్‌రావు, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్, మంత్రి కేటీఆర్, ముఖ్యమంత్రి కేసీఆర్‌కు చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ కృతజ్ఞతలు తెలిపారు.

12న గద్దర్ యాదిలో సంస్కరణ సభ

నవతెలంగాణ - కరీంనగర్ : ఈ నెల 12న గద్దర్ యాదిలో సంస్కరణ సభను కరీంనగర్‌లోని ఫిలిం భవన్‌లో ప్రజామిత్ర ప్రోగ్రెసివ్ డెమోక్రటిక్ ఫ్రంట్ ఆధ్వర్యంలో ఉదయం 10?30 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహిస్తున్నట్లు ప్రజామిత్ర రాష్ట్ర అధ్యక్షుడు కొరివి వేణుగోపాల్ తెలిపారు. నగరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. గద్దర్ యాదిలో సంస్కరణ సభకు ప్రజాస్వామ్యకవాదులు, అన్ని రాజకీయ పార్టీలలోని గద్దర్ అభిమానులు, కవులు, కళాకారులు, రచయితలు, తెలంగాణ ఉద్యమకారులు అందరు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఆయనవెంట బోయినపల్లి చంద్రయ్య, ఉట్ల బాపురెడ్డి, చిలుకూరి రామ్మూర్తి, కట్ట శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు సన్మానం

నవతెలంగాణ - రామడుగు : అసెంబ్లీ సమావేశాల్లో గోపాలరావుపేట గ్రామాన్ని మండలంగా ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ప్రస్తావించినందుకు సర్పంచ్ కర్ర సత్యప్రసన్నవెంకటరాంరెడ్డి బూర్గుపల్లిలోని ఎమ్మెల్యే నివాసంలో కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. గుండిగోపాల్‌రావుపేట ప్రాథమిక ఆరోగ్య వైద్య కేంద్రాన్ని 30 పడుకల దవాఖానాగా అప్‌గ్రేడ్ చేయాలని, నూతన గ్రామపంచాయతీ భవనాన్ని, పాత గ్రామ పంచాయతీ పరిధిలో నిర్మించాలని కోరారు. ఉపసర్పంచ్ ఎడవెల్లి మధుసుధన్‌రెడ్డి, వార్డు మెంబర్లు నేరెళ్ళ కవితరాజు, పొన్న పుష్పలతలింగస్వామి, టేకు చందనరాజేశం పాల్గొన్నారు.

ఎదుగుదలను చూసి ఓర్వలేక అసత్య ప్రచారం

బుడగ జంగాల నియోజకవర్గం ఇన్ ఛార్జ్ టేకు అనిల్.

నవతెలంగాణ - గన్నేరువరం : రాజకీయంగా ఎదుగుదలను చూసి ఓర్వలేక తమ కులస్తులు అసత్య ప్రచారం చేస్తున్నారని బేడా బుడగ జంగాల నియోజకవర్గ ఇన్‌చార్జి టేకు అనిల్ అన్నారు. గురువారం విలేకరులతో ఆయన మాట్లాడారు. దళిత బంధు కేవలం తమకే వస్తుందని బిజెపి, కాంగ్రెస్ నాయకులు అసత్య ప్రచారం చేసి చెడ్డ పేరు తేవడానికి చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటివరకు దళిత బంధు తమ కులంలో ఎవరికి రాలేదని, అర్హులందరికీ దళిత బంధు విడతల వారిగా వస్తుందని చెప్పినప్పటికీ కావాలని ఎమ్మెల్యే రసమయిని, బుడగ జంగాల నాయకులను బదనాం చేస్తున్నారని అన్నారు. ఆయనవెంట ఎస్సీ సెల్ అధ్యక్షుడు పత్తి అంజి, మండల యూత్ అధ్యక్షుడు సిరిగిరి తిరుపతి, మండల అధ్యక్షుడు టేకు జోగయ్య పాల్గొన్నారు.

ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ఇన్‌చార్జి వెంకట్‌రెడ్డి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ - తిమ్మాపూర్



తిమ్మాపూర్ మండల కేంద్రంలో మానకొండూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఇన్‌చార్జి వెంకట్‌రెడ్డి జన్మదిన వేడుకలు కేడిఆర్ యువసేన ఆధ్వర్యంలో నిర్వహించారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కేతిరెడ్డి దేవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్ పంపిణీ చేశారు. నాయకులు దుండ్ర రాజయ్య యాదవ్, జక్కని రవీందర్, మహాత్మా నగర్ ఉప సర్పంచ్ మడుపు శ్రీనివాస్‌రెడ్డి, మాదన రాజేందర్, వీరేందర్ పాల్గొన్నారు.

బీజేపీ నాయకునికి కన్నీటి వీడ్కోలు

నవతెలంగాణ - తిమ్మాపూర్ : బీజేపీ కరీంనగర్ జిల్లా కార్యవర్గ సభ్యుడు తమ్మిశెట్టి మల్లయ్య అంతిమయాత్ర గురువారం మక్తపెల్లిలో జరిగింది. కార్యకర్తలు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో పాల్గొని కన్నీటి వీడ్కోలు పలికారు. రాష్ట్ర నాయకులు పోల్సాని సుగుణాకర్‌రావు, బాస సత్యనారాయణ, మీస అర్జున్ రావ్, జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి కళ్లెం వాసుదేవారెడ్డి, మహిళా మోర్చా అధ్యక్షురాలు చొప్పరి జయశ్రీ, నాయకులు సుగుర్తి జగదీశ్వరాచారి, నగునూరి శంకర్, బోయినిపల్లి ప్రవీణ్ రావు, ముత్యాల జగన్ రెడ్డి, వైస్ ఎంపీపీ ల్యాగల వీరారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు తుమ్మనపెల్లి శ్రీనివాస్‌రావు, దన్నమనేని నర్సింగారావు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

జూనియర్ అసిస్టెంట్లుగా వీఆర్ఏల సర్దుబాటు

నవతెలంగాణ-వీణవంక :



వీణవంక మండల కేంద్రంలో వీఆర్ఏలుగా దాదాపు 51 మంది వీఆర్ఏలు ఉండగా అందులో 38 మందికి వారి అర్హతలను బట్టి ఆయా మండలాలకు పంపించారు. జూనియర్ అసిస్టెంట్లుగా 8, రికార్డ్ అసిస్టెంట్‌గా ఆరుగురు, సబార్డినేటర్గా ఒకరు ప్రమోషన్ పొందారు. కొన్ని సంవత్సరాలుగా ఇదే మండలానికి వీఆర్ఏలుగా వారి కష్టానికి ఫలితంగా ఇదే మండలానికి జూనియర్ అసిస్టెంట్లుగా దాసరపు రవీందర్, వోరెం భాను ప్రసన్న, బత్తుల కిషోర్, అందులో ముగ్గురు రికార్డు అసిస్టెంట్లుగా మద్దుల తిరుపతి,ముద్దమల్ల శ్రావణ్, కర్నే హరీష్, మేమందరము ఇదే మండలానికి కొన్ని సంవత్సరాలుగా పని చేస్తూ మళ్ళీ ఇదే మండలానికి ప్రమోషన్‌పై బాధ్యతలు చేపట్టారు. తమ సేవలను గుర్తించి ముఖ్యమంత్రి కేసీఆర్ తమ చదువులను బట్టి ప్రమోషన్ కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఐ రవీందర్ పాల్గొన్నారు.

గృహలక్ష్మికి 2290 దరఖాస్తులు

నవతెలంగాణ - సైదాపూర్



గృహలక్ష్మి పథకానికి మండలంలో దరఖాస్తులు వెల్లువెత్తాయి. గురువారం చివరిరోజు మండల పరిషత్ కార్యాలయంలో ఆయా గ్రామాల నుండి 2290 దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీవో కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ అనిల్ కుమార్ తెలిపారు. చివరి రోజు కావడంతో పెద్ద ఎత్తున మహిళలు, వృద్ధులు చిన్న పిల్లలతో సహా రెవెన్యూ, ఎంపీడీవో కార్యాలయాలకు వచ్చారు. రెవెన్యూ కార్యాలయంలో కనీసం తాగునీటి వసతి లేక ఇబ్బంది పడ్డామని వారు తెలిపారు.

పోస్టల్‌శాఖ ఆధ్వర్యంలో 'హర్ ఘర్ తిరంగా' బైక్ ర్యాలీ

నవతెలంగాణ-కరీంనగర్

కరీంనగర్ పట్టణంలో తపాలశాఖ కరీంనగర్ డివిజన్ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా-2 పేరిట బైక్ ర్యాలీ నిర్వహించారు. టవర్ సర్కిల్ ప్రాంతంలోని హెడ్ పోస్టాఫీసు వద్ద తిరంగా బైక్ ర్యాలీని కరీంనగర్ డివిజన్ పోస్టల్ సూపరింటెండెంట్ కె.శివాజి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..76వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని భారత తపాలశాఖ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా-2 పేరిట జాతీయ జెండాలను విక్రయించాలని నిర్ణయించిందన్నారు. అందులో భాగంగా ఆఫ్‌లైన్, ఆన్‌లైన్ ద్వారా జాతీయ జెండాలను విక్రయిస్తున్నామన్నారు. బైక్ ర్యాలీ టవర్ సర్కిల్



మీదుగా, కార్ఖానగడ్డ గాంధీ చౌరస్తా, మంచిర్యాల చౌరస్తా, కోర్టు చౌరస్తా మీదుగా తెలంగాణ చౌరస్తా, ఆర్టీసీ బస్టాండ్ నుంచి కలెక్టర్ క్యాంప్ ఆఫీసు మీదుగా తిరిగి పోస్టాఫీసు వరకు కొనసాగింది. పోస్టల్ ఏఎస్పీ కిరణ్ కుమార్ రెడ్డి, ఐపీవోలు చంద్రమోహన్, శ్రీనాథ్‌రెడ్డి, రాజు, పోస్టుమాస్టర్ పవన్ కుమార్, పోస్టల్ ఉద్యోగులు పాల్గొన్నారు.

మల్లాపూర్ తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన లకావంత్ వీర్ సింగ్

నవతెలంగాణ-మల్లాపూర్



తహసీల్దార్ వీర్‌సింగ్

మల్లాపూర్ తహసీల్దార్‌గా లకావత్ వీర్‌సింగ్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ.. ఆయా గ్రామాలలోని ప్రజలకు అందుబాటులో ఉంటూ, రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. గతంలో పని చేసిన తహసీల్దార్ రవీందర్ బదిలీపై ములుగు జిల్లాకు వెళ్లారు. అనంతరం సిబ్బంది పుష్పగుచ్ఛ మొచ్చి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ శ్రావణి, ఆర్ఐలు సురేష్, రాజేష్, జూనియర్ అసిస్టెంట్ మల్లేష్ తదితరులు ఉన్నారు.

హర్ ఘర్ తిరంగా ఉత్సవాలకు జాతీయ జెండాలు సిద్ధం

నవతెలంగాణ-మల్లాపూర్:



సిద్ధంగా ఉన్న జాతీయ జెండాలు

హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా తపాలశాఖ కార్యాలయంలో జాతీయ జెండాలను అమ్మకానికి సిద్ధం చేశామని బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ దురిశెట్టి రాజేశం తెలిపారు. ఈ సందర్భంగా మండలంలోని చిట్టాపూర్ గ్రామంలో తపాల శాఖలో కేవలం 25 రూపాయలు చెల్లించి జాతీయ జెండాను తీసుకోవా ల్సిందిగా కోరారు. ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరిలో దేశభక్తిని పెంపొం దింపజేయాలని ఆలోచనలతో ఇంటింటికీ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా జాతీయ జెండాలను ఎగరవేయాలని తద్వారా స్వాతంత్ర ఫలాలు ప్రతి ఒక్కరు అనుభవించాలని తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో సబ్ పోస్టుమాస్టర్ ఇట్టేడి రాజేష్ ఫ్యాక్స్ చైర్మన్ మోహన్ రెడ్డి, విష్ణువర్ధన్ రాజు, కొండ గణేష్, బుజ్జి గౌడ్, ప్రణయ్, రంజిత్, రాజారెడ్డి, ముత్యంరెడ్డి, పాల్గొన్నారు.

కొండాపూర్‌లో ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-మేడిపల్లి



మాట్లాడుతున్న లక్ష్మీనరసింహారావు

మేడిపల్లి మండలం కొండాపూర్ గ్రామంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చెల్మెడ లక్ష్మీ నరసింహ ఆధ్వర్యంలో చెలిమెడ హాస్పిటల్ వైద్య బృందం పర్యవేక్షణలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించి రోగులకు మందులను పంపిణీ చేశారు. ఉచితంగా రిఫరల్ అయిన రోగులకు చికిత్స, శస్త్ర చికిత్సలు అందజే స్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దావనపల్లి అభిలాష్, మాజీ మండలాధ్యక్షుడు అంకం విజయసాగర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గంగాధర్, వెంకట్రావుపేట మాజీ సర్పంచ్ అంగడి ఆనంద్‌కుమార్, వల్లంపల్లి సింగిల్ విండో చైర్మన్ రవీందర్‌రావు, నాయకులు శ్రీనివాసరావు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఉడ్ కార్పెంటర్ అసోసియేషన్ ఎన్నిక

నవతెలంగాణ-మెట్‌పల్లి

మెట్‌పల్లి మండలంలోని విశ్వబ్రాహ్మణ సంఘ భవనంలో గురువారం ఉడ్ కార్పెంటర్ అసోసియేషన్ ఎన్నిక జరిగింది. నూతన అధ్యక్షుడిగా సంబోజీ శ్రీధర్‌చారి గెలుపొందినట్లు ఎన్నికల అధికారులు సంబోజీ నాగభూషణం, మట్టిలో దేవయ్య ప్రకటించారు. ఎన్నికల్లో గెలుపొందిన శంభోజీ శ్రీధర్‌చారిని విశ్వబ్రాహ్మణ మనుమయ సంఘ అధ్యక్షుడు పులి మామిడి చంద్రయ్య, సంఘ సభ్యులు శాలువా పూలమాలతో ఘనంగా సన్మాని ంచారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు చుతహరి రవి,వెంకన్న, లక్ష్మణ్, నూనె గోవర్ధన్ , నాగభూషణం హనుమాన్లు, రాజేందర్, దామోదర్, లక్ష్మీ రాజం, స్వామి, భూమేశ్వర్, లక్ష్మీనారాయణ, అంజయ్య, శంకర్ పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి శివాజీ యూత్ ఆర్థిక సాయం

నవతెలంగాణ-పెగడపల్లి

పెగడపల్లి మండలం ఐతిపల్లి గ్రామానికి చెందిన బెజ్జంకి అంజయ్య కూతురు జయశ్రీ ఇటీవల తీవ్రమైన అనారోగ్యంతో మరణి ంచగా ఆ కుటుంబానికి శివాజీ యూత్ సభ్యులు అండగా నిలిచి గురువారం రూ.10 వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా యూత్ సభ్యులు మాటా డుతూ.. భవిష్యత్తులో కూడా ఆకుటుంబంకు అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు విలసాగరం రవి, పలుమారు మల్లేశం, జేరిపోతుల శ్రీనివాస్, విలసాగరం రాజేశం, బొమ్మగోని రాకేష్ గౌడ్, కిషన్‌గౌడ్, పెరుమండ్ల మహేష్, రాగి అంజయ్య, సంటి చిన్న బాబు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్ విద్యార్థులకు ఉచిత పాస్‌లు అందజేత

నవతెలంగాణ- పెగడపల్లి

పెగడపల్లి మండల కేంద్రం లోని ప్రభుత్వ మోడల్ స్కూల్‌లోని విద్యార్థులకు ప్రిన్సి పాల్ సుంకరి రవి ఆధ్వర్యంలో ఉచిత బస్ పాస్ మేళాను గురువారం నిర్వహిం చారు. ఈ సంద ర్భంగా పాఠశాల లో చదువుతున్న 350 విద్యార్థులకు ఉచితంగా ప్రభుత్వం అందిస్తున్న బస్ పాస్‌లు ప్రిన్సిపాల్ సుంకరి రవి అందజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఆర్టీసీ డిపో క్లర్క్ ముప్పిడి లక్ష్మారెడ్డి, విలేజ్ బస్ ఆఫీసర్ తూముల మధుకర్, మనోజ్‌కుమార్ విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి

నవతెలంగాణ - ఎల్లారెడ్డిపేట

విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని, ఇష్టంతో కష్టపడి చదివి ప్రయోజకులు కావాలని సిరిసిల్ల డీఎస్పీ ఉదయ్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని గాయత్రి డిగ్రీ కళాశాల విద్యార్థులకు డ్రగ్స్‌పై అవగాహన కల్పించారు. సిరిసిల్ల డిఎస్పి ఉదయ్‌రెడ్డి పాల్గొని డ్రగ్స్ వాడకం వల్ల కలిగే దుష్పరిణామాల గురించి విద్యార్థులకు వివరించారు. డ్రగ్స్‌కు యువత బానిస కావొద్దని, ధూమపానం, మద్యపానానికి అలవాటు కాకూడదని సూచించారు. వ్యసనాలకు బానిస కాకుండా మనల్ని నమ్ముకున్న తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఎల్లారెడ్డిపేట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శశిధర్‌రెడ్డి, ఎస్సై రమాకాంత్, కళాశాల ప్రిన్సిపల్ నాగేందర్ రావు, విద్యార్థులు పాల్గొన్నారు.

వారెంట్ల అమలు ద్వారా పెండింగ్ కేసులను తగ్గించాలి

నవతెలంగాణ-కరీంనగర్ క్రైం

వివిధ కేసుల్లో పరారీలో ఉన్న నిందితులపై వారెంట్లను వేగవంతంగా అమలు చేయడం ద్వారా పెండింగ్ కేసుల సంఖ్య తగ్గుతుందని కరీంనగర్ పోలీస్ అడి షనల్ డీసీపీ (పరిపాలన) సి.రాజు అన్నారు. పెండింగ్ వారెంట్ల అమలు కోసం ప్రత్యేక బృందాలు నూతనోత్సాహంతో పని చేయాలని చెప్పారు. కరీంనగర్ కమిషనరేట్ పరిధిలోని వివిధ పోలీస్ స్టేషన్లలో సమన్లు, వారెంట్ల అమలు, మెడికల్ సర్టిఫికెట్ల విభాగాలకు చెందిన పోలీసు అధికారులతో కమిషనరేట్ కేంద్రంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. అడిషనల్ డీసీపీ (పరిపాలన) సి.రాజు మాట్లాడుతూ.. సమన్లు, వారెంట్లను వేగవంతంగా అమలుచేయాలని ఆదేశించారు. ఇతర ప్రాంతాల్లో ఉంటున్న నిందితులపై అమల్లో ఉన్న వారెంట్లను అమలు చేసేందుకు ఇతర రాష్ట్రాలకు సైతం వెళ్లాలని చెప్పారు. ప్రణాళికబద్ధంగా ముందుకుసాగితే వారెంట్లను అమలు చేయడంలో సఫలీకృతం కావొచ్చని సూచించారు. సమన్లు, వారెంట్లను వేగవంతంగా అమలుచేస్తూ నిందితులు శిక్షింపబడటంలో కీలకపాత్ర పోషించే అన్ని స్థాయిలకు చెందిన అధికారులకు రివార్డులను అందజేస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ పి.కాశయ్య, ఇన్‌స్పెక్టర్ వెంకట నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

జౌట్సోర్సింగ్ ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలి

నవతెలంగాణ-ధర్మపురి/ మల్లాపూర్/ కరీంనగర్



నిరసన తెలుపుతున్న ఏఎన్ఎంలు



నిరసన తెలుపుతున్న ఏఎన్ఎంలు

జౌట్సోర్సింగ్ ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలని ధర్మపురి మండల ంలోని నేరెళ్లలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద నల్ల బ్యాడ్జీలు ధరించి మౌనంగా నిరసన ఏఎన్ఎంలు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 20 ఏండ్లుగా కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ పద్ధతిలో పని చేస్తున్నామని, చాలీచాలని వేతనాలతో కుటుంబ పోషణ భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. (రెగ్యులర్) ఏఎన్ఎంలతో సమానంగా పని చేస్తున్నా, సమాన వేతనం ఇవ్వడం లేదన్నారు. ఇప్పుడు కొత్తగా 1520 పోస్టులకు ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసిందని, విడుదల చేసిన నోటిఫికేషన్‌ను వెంటనే రద్దు చేసి కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ పద్ధతిలో పని చేస్తున్న ఏఎన్ఎంలను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో విమల, స్వరూపారాణి, శైలజ, సుగుణ, రాణి, సరిత, స్వప్న, సత్యగంగ, కళావతి, జయమ్మ, జయసుధ, లత పాల్గొన్నారు.

మల్లాపూర్: ప్రభుత్వ ఆరోగ్య శాఖలో కాంట్రాక్టు ఏఎన్ఎంగా గ్రామాల్లో సేవలు చేస్తున్న ఆరోగ్య కార్యకర్తల సేవలను ప్రభుత్వం గుర్తించి రెగ్యులర్ చేయాలని రెండో ఏఎన్ఎంలు గురువారం డిమాండ్ చేశారు. అనంతరం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నల్ల బ్యాడ్జిలతో నిరసన చేసి, మౌనం పోరాటం చేశారు. ఏఎన్ఎంలు రమాదేవి, అంజలి, కోమల,విజయలక్ష్మి,సుశీల, కవిత, మమత, జ్యోతి,హేమలత, భాగ్య, రాధ పాల్గొన్నారు.

కరీంనగర్: ఏఎన్ఎం నోటిఫికేషన్ రద్దు చేయాలని, తమను రెగ్యులర్ చేయాలని తెలంగాణ యునైటెడ్ మెడికల్ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో ఆరోగ్య కేంద్రాల ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ముదాం రమాదేవి మాట్లాడుతూ.. తాము 20 ఏండ్లుగా సేవలు అందిస్తు న్నామని, కరోనా సమయంలో తమ సేవలకు రాష్ట్ర ప్రభుత్వానికి మంచి పేరు రావడం జరిగిందని, ఇలాంటి విపత్కర సమయాల్లో మా సేవలు అన్ని ఇబ్బందులకు తట్టుకొని పనిచేయడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 2/23 నోటిఫికేషన్ 1520 పోస్టులు భర్తీ చేస్తున్నామని నోటిఫికేషన్ విడుదల చేసిందని, ఈ నోటిఫికేషన్ ద్వారా మాకు తీరని అన్యాయం జరుగుతుందన్నారు. ఆగస్టు 15వ తేదీ నుంచి సమ్మె చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. జిల్లా నాయకులు స్వరూప, సంతోష, స్రవంతి, పుష్పలత, సులోచనా, వరలక్ష్మి పాల్గొన్నారు.

ఉత్సాహాన్ని నింపిన ఆల్ఫోర్స్ ఫ్యాషన్-2023

నవతెలంగాణ-జగిత్యాల



వేడకల్లో పాల్గొన్న ఎమ్మెల్యేసంజయ్‌కుమార్, నరేందర్‌రెడ్డి

ప్రతి విద్యార్థికి సాంస్కృతిక కార్యక్రమాలపై అవగాహన కల్పించాలని, వాటి వల్ల ఆసక్తి కలిగించే విధంగా ప్రోత్సాహం అందించాలని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్, ఆల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి, ఇతర అతిథిలతో కలిసి స్థానిక ఒక ప్రయివేట్ వేదిక మందిరంలో ఆల్ఫోర్స్ బాలికల జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో ఆకాశమే హద్దుగా అల్ఫోర్స్ ఫ్యాషన్ 2023 పేరుతో నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శన కార్యక్రమాలను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులకు కలల వైభవాన్ని విశ్లేషించి చెప్పారని, తద్వారా వారికి కలల పట్ల ఆసక్తి పెరుగుతుందని అభిప్రాయపడ్డారు. నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు చదువుతోపాటు సాంస్కృతిక కార్యక్రమాల పట్ల అవగాహన ఉండాలన్నారు. ఆల్ఫోర్స్ విద్యా సంస్థల్లో ప్రణాళిక బద్ధంగా విద్యార్థుల్లో దాగి ఉన్నటువంటి ప్రతిభను సజనాత్మకతను ఉలికి తీయడానికే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కృషి చేశారని పేర్కొన్నారు. డాక్టర్ వి. నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ ఆల్ఫోర్స్ విద్యా సంస్థల్లో విద్యార్థులను అన్ని రంగాల్లో ప్రోత్స హిస్తున్నామని, ప్రతి విద్యార్థి లక్ష్యం వైపు అడుగులు వేయాలని కోరారు. విద్యార్థులు తల్లిదండ్రులు ఆశయాలను నెరవేర్చే ఉత్తమంగా సమాజంలో ఉంచాలన్నారు. వేడుకలను పురస్కరించుకొని అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. వేడుకలలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించువంటి భువన పడితే బుల్లెట్ బండి, జైశ్రీరామ్ జైశ్రీరామ్, హ్యాపీ డేస్ హ్యాపీ డేస్ ముత్యాలు చాలా ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు దావా సురేష్, శెట్టిపల్లి సుధాకర్, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

అడ్డగోలుగా చెట్ల నరికివేత



నరికి వేసిన కలప దుంగలు

నవతెలంగాణ-మెడిపల్లి

మేడిపల్లి మండలంలోని పోరుమళ్ళ, కట్లకుంట , మేడిపల్లి, కొండాపూర్, తదితర గ్రామాలలో అనుమతులతో మామిడి, చింత, టేకు, కానుగా, నెమలి తదితర చెట్లను నరికి రాత్రి వేళల్లో లారీలు, క్యాంటర్లు, ట్రాక్టర్లు ద్వారా తలిస్తున్నారు. కానీ అటవీశాఖ అధికారులు మామూలుగా వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. సంబంధిత విభాగంలో కంప్యూటర్ ఆపరేటర్ వద్ద అనుమతు తీసుకున్న దానికంటే ఎక్కువ మేరకు చెట్లను నరికి లోడ్ చేసి సుదూర ప్రాంతాలకు తరలిస్తున్న సంబంధిత అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారు. అనుమతి లేని చెట్లను కూడా నరుకుతున్న చర్యలు కనిపించడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం హరితహారం కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నప్పటికీ గ్రామాలలో ప్రజలు చెట్లను కాపాడుతున్నారు. కల్ప స్మగ్లర్లు అక్రమ అనుమతి రసీదుల పేరుతో అక్రమ కలపను దందాగా మార్చుకొని అక్రమంగా సొమ్ము చేసుకుంటున్నారు. విజిలెన్స్ అధికారులు, సంబంధిత అధికారులు నిఘ పెట్టి అక్రమ కలప రవాణాను అరికట్టాలని ప్రజల కోరుతున్నారు.

గ్రూప్ 2 పరీక్షలను వాయిదా వేయాలి

- కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మహమ్మద్ ఖుతుబోద్దిన్ పాషా



మాట్లాడుతున్న కూతుబోద్దీన్ పాషా

నవతెలంగాణ -మెట్ పల్లి

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహిస్తున్న గ్రూప్ 2 పరీక్షకు ముందు, తర్వాత వివిధ పోటీ పరీక్షలు ఉన్నందున గ్రూప్ 2 పరీక్షను వాయిదా వేసి పోటీపరీక్షలు వ్రాసే అభ్యర్థులకు ఊరట కల్పించాలని, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మహమ్మద్ ఖుతుబోద్దిన్ పాషా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గురువారం విలేకరులతో మాట్లాడుతూ. గ్రూప్ 2 పరీక్షలకు కేవలం 6 రోజుల ముందు గురుకుల టీచర్ ల పరీక్షలు, మూడు రోజుల తరవాత జూనియర్ లెక్చరర్ పరీక్షలతో పాటు అనేక పోటీ పరీక్షలు ఉన్నాయని, పరీక్షల మధ్య తక్కువ సమయం ఉన్నందున పోటీ పరీక్షలకు సిద్ధపడే అభ్యర్థులకు ఇబ్బందులు ఎదురవు తాయన్నారు. అభ్యర్థుల అసౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకొని గ్రూప్ 2 పరీక్ష తేదీలను మార్చి వేరే తేదీలను ప్రకటిం చాలన్నారు. లేని పక్షంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతాం అని హెచ్చరించారు. ఈ సమావేశంలో కోరే రాజ్ కుమార్,జీదుల శ్రీలక్,మహిపాల్, సమీర్ సర్కార్, ఉదయ్ కుమార్,మహ్మద్ అన్వర్,అడ్లూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టి బొమ్మ దహనం

నవతెలంగాణ-జగిత్యాల

జగిత్యాల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఏఐఎస్ఎఫ్ నాయకులు ప్రభుత్వ దిష్టి బొమ్మను దహనం చేశారు. ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మణికంఠరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి పుట్టా లక్ష్మణ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు రెహమాన్, ఇతర రాష్ట్ర నాయకులపై దాడి చేసిన డీసీపీ ఎం. వెంకటేశ్వర్లను వెంటనే డిస్మిస్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి అక్రమ్ మాలిక్, జిల్లా ఉపాధ్యక్షులు వంశీ, సహయ కార్యదర్శి పవన్, నాయకులు గణేష్, మహేందర్, అఖిల్, రాహుల్, జస్వంత్, అభిరామ్, మధు, వినోద్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

42వ డివిజన్‌లో గడప గడపకు కాంగ్రెస్

నవతెలంగాణ-కరీంనగర్



రెండు నెలలుగా నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో నగరంలో గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమం కొనసాగుతోంది. కాంగ్రెస్ పథకాలను కరపత్రాల ద్వారా ప్రజలలోకి తీసుకెళ్తూ సమస్యలను తెలుసుకుంటూ ఇంటింటికీ నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డితో పాటు నగర కాంగ్రెస్ నాయకులు వెళ్తున్నారు. అందులో భాగంగా గురువారం 42వ డివిజన్‌లో కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ..కాంగ్రెస్ అధికారంలోకి రాగానే గ్యాస్ సిలీండర్ రూ.500లకే ఇస్తామని, సంవత్సరంలోపే రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తామని తెలియజేస్తూ యూత్ డిక్లరేషన్ రైతు డిక్లరేషన్‌ను ప్రజలలోకి తీసుకెళ్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ బాధ్యులు కుమ్మరి ఆంజనేయులు, మెగరాజు సాయిరాం, ఇరుగురాల అనిల్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, గడ్డం విలాస్ రెడ్డి, జీడి రమేష్, దండి రవీందర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

భూమి రిజిస్ట్రేషన్ చేయకుండా తప్పుడు కేసులు

- ప్రెస్‌మీట్‌లో ఉత్తమ రైతు శ్రీహరి

నవతెలంగాణ-కరీంనగర్

ఒప్పందం ప్రకారం వ్యవసాయ భూమి రిజిస్ట్రేషన్ చేయకుండా తనపై తప్పుడు కేసులు పెడుతూ వేధిస్తున్నారని మానకొండూర్ మండలం అన్నారం గ్రామానికి చెందిన రాష్ట్ర ఉత్తమ రైతు అవార్డు గ్రహీత బొప్పు శ్రీహరి ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం కరీంనగర్ ప్రెస్‌భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. మానకొండూర్ మండలం అన్నారం గ్రామ పరిధిలోని రాఘవపూర్‌లో సర్వే నంబర్ 763లో 1ఎకరాల 10 గుంటల వ్యవసాయ భూమిని 2017లో కొనుగోలు చేసినట్టు చెప్పారు. అందు నుంచి తోపుచర్ల శ్రీనివాస్‌రావు, బుర్రన్నగారి రమణారావులకు వారి అభ్యర్థన మేరకు వారి వీరిద్దరికి కలిపి 2 ఎకరాల 35 గుంటలు జాయింట్ రిజిస్ట్రేషన్ చేసినట్లు తెలిపారు. తర్వాత మొత్తం భూమిని వ్యవసాయానికి అనువుగా చేయడానికి దాదాపు రూ.50లక్షలు తాను ఒక్కడే వెచ్చించినట్లు పేర్కొన్నారు. భూమి చదును చేయడానికి అయిన ఖర్చును వారి వాటా ప్రకారం ఇవ్వాలని కోరగా, అప్పటి నుంచి వారు ముందుకు లేదన్నారు. తర్వాత పొలానికి దారి విషయంలో జరిగిన దాడులతో కోర్టులో కోర్టులో కేసులు ఉన్నాయన్నారు. అందు వల్ల మాకు ఈ భూమి వద్దు అని చెప్పడంతో పెద్ద మనుష్యుల సమక్షంలో భూమి రేటు నిర్ణయం జరిగిందన్నారు. డబ్బులు సిద్ధం చేసుకుని రిజిస్ట్రేషన్‌కు రమ్మంటే రాకుండా ముందు డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ తనపై పలుమార్లు దాడులు చేశారని ఆరోపించారు. తన మామిడి తోటకు రెండు సార్లు నిప్పు పెట్టారని, పొలంలోకి వెళ్లకుండా దారికి అడ్డంగా కందకం తీసి పొలంలోకి వస్తే తనను చంపుతామని బెదిరిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. తనపై రెండు సార్లు దాడులకు దిగిన వీరిపై పోలీస్ కేసులు నమోదై ప్రస్తుతం కోర్టులో నడుస్తున్నాయని తెలిపారు. పొలానికి దారి, కోర్టు కేసుల గురించి తాను ఇప్పటి వరకు రూ.25 లక్షలు ఖర్చుపెట్టినట్లు ఆయన తెలిపారు. రమణారావు, శ్రీనివాస్ రావులు ఈనెల 4వ తేదీన కిరాయి గుండాలను తీసుకొచ్చి పొలంలో ఖనీలు పాతుతుంటే పోలీసుల సహయంతో అడ్డుకుని వారిపై ఈనెల 5న ఫిర్యాదు చేయగా వారిపై వివిధ సెక్షన్లపై కేసు నమోదు అయిందని, అంగబలం, ఆర్థబలం ఉన్న వారు తర్వాత తనపై తప్పుడు ఫిర్యాదు చేసి కేసు నమోదు చేయించారన్నారు. ఈ విషయంలో అధికారులు తనకు తగిన న్యాయం జరిగేలా చూస్తూ ఒప్పందం ప్రకారం భూమిని తన పేరున రిజిస్ట్రేషన్ అయ్యేలా చూడాలని కోరారు. ఈ సమావేశంలో బొప్పు వాసు, దేవేందర్ తదితరులున్నారు.



నేడు విద్యుత్ అంతరాయం

నవతెలంగాణ-కథలాపూర్

మండల కేంద్రంలోని 132/33కేవీ విద్యుత్ సబ్ స్టేషన్‌లో అత్యవర మరమ్మతుల కారణంగా నేడు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ఉప విద్యుత్ కేంద్రాలు అయిన కథలాపూర్, బొమ్మెన, భూషణ్‌రావుపేట, చింతకుంట, అంబరిపేట, తాండ్రియల, గంభీర్‌పూర్‌లలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని, వినియోగదారులు సహకరించాలని విద్యుశాఖ అధికారులు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఒక ప్రకటనలో తెలిపారు.

ఎమ్మెల్యేను కలిసిన జిల్లా జంగమ సమాజం కార్యవర్గ సభ్యులు

నవతెలంగాణ-జగిత్యాలటౌన్



వినతి పత్రం అందజేస్తున్న జంగములు

జగిత్యాల జిల్లాలో 80 జంగమ సమాజ కుటుంబ సభ్యులు ఉన్నారని, సమావేశాలు జరుపుకోవడానికి జిల్లా కేంద్రంలో స్థలాన్ని మంజూరు చేయాలని, అదే విధంగా సంఘ భవనానికి నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్‌ను కలిసి విన్నవించారు. అధ్యక్షుడు కే.జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి గంటి మఠం నిరంజన్, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

కార్మిక శక్తి బీడి వర్కర్స్ జిల్లా కార్యదర్శిగా బొల్లి అశోక్

నవతెలంగాణ-జగిత్యాలటౌన్

కార్మిక శక్తి బీడి వర్కర్స్ యూనియన్ జగిత్యాల జిల్లా కార్యదర్శిగా బొల్లి అశోక్ నియమితులయ్యారు. బుధవారం ఆ యూనియన్ జిల్లా అధ్యక్షుడు గంగం స్వామి నియామక పత్రం అందజేశారు. రాష్ట్ర అధ్యక్షులు విరభత్తిని మల్లేశం ఆదేశాల మేరకు ఈ నియామకం చేపట్టామన్నారు. కార్మికులకు ఎల్లపుడు అందు బాటులో ఉంటూ పూర్తి సహకారాలు అందించాలని స్వామి సూచించారు.

కలెక్టరేట్ ఎదుట టీపీయూఎస్ ధర్నా

నవతెలంగాణ-జగిత్యాలటౌన్



మాట్లాడుతున్న భోగ శ్రావణి

ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (టీపీయూఎస్) ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట గురువారం ధర్నా నిర్వహించారు. వారికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ బోగ శ్రావణి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో ఉపాధ్యా యులకు అన్యాయం జరుగుతోందన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో కీలక పాత్ర పోషించిన ఉపాధ్యాయులకు వారి సమస్యలను ప్రభుత్వం పట్టిం చుకోలేకపోతుందన్నారు. పీఆర్‌సీ కమిటీ వేసి, మధ్యంతర భృతి, ఐఆర్‌ను ప్రకటించాలని, పెండింగ్‌లో ఉన్న అన్ని డీఎలను వెంటనే ప్రకటిం చాలని, సీపీఎస్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ మదన్మోహన్, జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి సాంబారి కళావతి, జగిత్యాల పట్టణ ప్రధాన కార్యదర్శి ఆముదరాజు, తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం నాయకులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-మల్లాపూర్



వినతి పత్రం ఇస్తున్న ఆర్యవైశ్యులు

ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేసి, వైశ్య బంధు ప్రకటించాలని ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు శివ రాం కిషన్ గురువారం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహించి, అనంతరం డిప్యూటీ తహసీల్దార్ శ్రావణికి వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఆనాదిగా ఆర్య వైశ్యులు అగ్రవర్ణాలకు చెందిన వారు కావడంతో పలు ప్రభుత్వ పథకాలకు రాలేవని అన్నారు. చాలా మంది ఆర్య వైశ్యులు పేదరికంలో ఉన్నారని, ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. గత ఎన్నికల్లో సీఎం కేసీఆర్ మానిఫెస్టోలో హామీ ఇచ్చారని ఇప్పటికి అమలు చేయలేదన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గుండ నారేందర్, కోశాధికారి సంగం శ్రీనివాస్, సభ్యులు ర్యాగల్ల వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ కుంటాల శ్రీనివాస్, సురేందర్, నూనె శ్రీనివాస్, శశిధర్, అక్షింతల లక్ష్మిలనా రాయణ, మేడి శివసాయి, గంగం రాజకుమార్, ఎలిగేటి లక్ష్మీ నారాయణ, చేజారపు పాపయ్య,జవ్వాజి రమేష్, మైలారపు నాడ భూషణం, చౌగారపు శ్రీనివాస్, జోంపు శంకరాస్ పాల్గొన్నారు.

తెలంగాణ పథకాలు దేశానికే ఆదర్శం

-అభివృద్ధికి ఆకర్షితులై పార్టీలో చేరికలు

-జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్

నవతెలంగాణ-రాయికల్

తెలంగాణ రాష్ట్ర పథకాలు దేశానికే ఆదర్శమని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. గురువారం రాయికల్ మండల అల్లిపూర్ గ్రామానికి చెందిన 40 మంది యువకులు, మహిళలు మండల కో ఆప్షన్ సభ్యులు ముఖీథ్ అధ్వర్యంలో ఎమ్మెల్యే క్వార్టర్స్ బీఆర్ఎస్‌లో చేరగా వారికి ఎమ్మెల్యే కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అభివృద్ధి సంక్షేమ పథకాలు పట్ల ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని, సీఎం నాయకత్వాన్ని ప్రజలు బలపరు స్తున్నారని తెలిపారు. కొత్త పాత అనే తేడా లేకుండా అందరూ పార్టీ బలోపే తానికి కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో రాయికల్ మున్సిపల్ చైర్మెన్ మోర హన్మాండ్లు, ఎంపీటీసీ మోర విజయలక్ష్మి వెంకటేష్, గ్రామ శాక అధ్యక్షుడు రత్నాకర్‌రావు, మాజీ ఏఎంసీ చైర్మెన్ గన్నేరాజీరెడ్డి, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

10మంది నకిలీ గల్ఫ్ ఏజెంట్ల బైండోవర్



నవతెలంగాణ - గంభీరావుపేట

గల్ఫ్ మోసాలను అరికట్టేందుకే పోలీసు శాఖ పనిచేస్తుందని గంభీరావుపేట ఎస్ఐ మహేష్ అన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గురువారం గంభీరావుపేట మండల పరిధిలోని 10 మంది నకిలీ గల్ఫ్ ఏజెంట్లను గంభీరావుపేట మండల తహసీల్దార్ లగిశెట్టి భూపతి ఎదుట బైండోవర్ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల నుండి జీవనోపాధి కోసం గల్ఫ్‌కు వెళ్లేవారు ప్రభుత్వం గుర్తింపు ఉన్న ఏజెంట్లను సంప్రదించి ఉపాధి అవకాశాలు పొందాలన్నారు. జిల్లాలో ఇప్పటివరకు గల్ఫ్ ఏజెంట్‌ల చేతిలో మోసపోయిన బాధితులు, నకిలీ గల్ఫ్ ఏజెంట్ల సమాచారం ఉన్నవారు స్పెషల్ బ్రాంచ్ సీఐ 8712656411 నెంబర్‌ను సంప్రదించి పూర్తి వివరాలు తెలియజేయాలని సూచించారు. ఉపాధి, ఉద్యోగాల కోసం విదేశాలకు వెళ్లేవారు జిల్లాలో ఏజెంట్లను సంప్రదించే ముందు వారికి సంబంధించిన పూర్తి వివరాలు ప్రభుత్వ ఏజెంట లేదా నకిలీ ఏజెంట అతని మీద ఎలాంటి కేసులు ఉన్నాయా మెదలగు సమాచారం నెంబర్ ద్వారా తెలుసుకోవచ్చని చెప్పారు.

మోడల్ విలేజిగా వీణవంక : ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్ కౌశిక్‌రెడ్డి



నవతెలంగాణ - వీణవంక : వీణవంక మండల కేంద్ర అభివృద్ధికి కృషి చేస్తూ మోడల్ విలేజ్‌గా తీర్చిదిద్దేందుకు తోడ్పాటునందిస్తానని ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్ కౌశిక్‌రెడ్డి తెలిపారు. మండల కేంద్రంలో అభివృద్ధి పనులను ఆయన గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలో జరిగే అభివృద్ధి పనులు, ఇంకా చేయాల్సిన పనులపై అధికారులు, ప్రజా ప్రతినిధులతో చర్చించి పలు సూచనలు చేశారు. అలాగే స్థానిక జూనియర్ కళాశాలను, తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయంలో జరుగుతున్న పనులను పర్యవేక్షించారు. అనంతరం మాట్లాడుతూ మండల కేంద్రం విస్తరించిందని, ఎక్కడా కూడా సరైన రోడ్లు, మురుగు కాల్వలు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. గ్రామంలోని అన్ని వీధుల్లో సీసీ రోడ్లు పోయడంతో పాటు మురుగు కాల్వలను నిర్మిస్తామని చెప్పారు. ఇందుకోసం ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి పనులు చేపడుతున్నట్లు చెప్పారు. గ్రామస్తులు, పాలక వర్గం సహకారంతో గ్రామాన్ని అందంగా తీర్చి దిద్దుతామని తెలిపారు. ప్రతీ ఒక్కరూ గ్రామ అభివృద్ధికి సహకరించాలని కోరారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలను సిరిసిల్లలో మంత్రి కేటీఆర్ నిర్మించిన తరహాలో సుందరంగా తీర్చిదిద్దుతానని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ ముసిపట్ల రేణుక తిరుపతిరెడ్డి, సర్పంచ్ నీల కుమారస్వామి, అధికారులు పాల్గొన్నారు.

గృహలక్ష్మి దరఖాస్తు గడువు పొడిగించాలి

ఎంపీటిసి మల్లారపు అరుణ్ కుమార్



నవతెలంగాణ - వీర్నపల్లి : గృహలక్ష్మి పథకానికి దరఖాస్తు గడువు పొడిగించాలని వీర్నపల్లి మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు మల్లారపు అరుణ్ కుమార్ గురువారం కోరారు. సంబంధిత సర్టిఫికెట్లను తీసుకోవడానికి సమయం సరిపోవడం లేదని తెలిపారు. దీంతో అర్హులైన ప్రజలందరూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, గ్రామాల్లో ప్రజలకు పథకంపై స్పష్టమైన సమాచారం లేకపోవడంతో దరఖాస్తులకు దూరం అవుతున్నారని తెలిపారు.. కాబట్టి ప్రభుత్వ అధికార యంత్రాంగం ప్రజలకు స్పష్టమైన సమాచారం ఇచ్చి అవగాహన కల్పించాలన్నారు. మరోవైపు రాష్ట్ర వ్యాప్తంగా వైన్ షాపులు, బార్ షాపుల టెండర్ల దాఖలుకు మాత్రం 15 రోజులపాటు సమయమిచ్చిన ప్రభుత్వం, గృహలక్ష్మి పథకానికి ఆగస్టు 10 తేదీ చివరి అనడం సరైంది కాదని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ఈ నెల 30 వరకు గృహలక్ష్మి పథకం దరఖాస్తులను స్వీకరించాలని కోరారు.

హాస్పిటల్‌లో పరామర్శ

నవతెలంగాణ - ఇల్లంతకుంట : మండలంలోని గాలిపల్లి గ్రామానికి చెందిన జంగపెల్లి కొమురయ్య కుమార్తె తిరుమల తీవ్ర అనారోగ్యానికి గురై హైదరాబాద్‌లో చికిత్స పొందుతుంది. ఆమెను రాష్ట్ర ఆహార భద్రత కమిషన్ సభ్యుడు ఆనంద్ గురువారం పరామర్శించారు. మెరుగైన చికిత్స కోసం వైద్యులు కరీంనగర్ నుండి హైదరాబాద్ తరలించాలని సూచించగా కుటుంబ సభ్యుల ద్వారా సమాచారం తెలుసుకొని అర్ధరాత్రి స్పందించి హైదరాబాద్‌లోని గాంధీ హాస్పిటల్‌కు తరలించడానికి ఆనంద్ సహాయం చేశారు. అనంతరం వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు.

ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ - ఇల్లంతకుంట : మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ దళిత మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడి హరీష్ ఆధ్వర్యంలో గురువారం ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. బీజేపీ మండల అధ్యక్షుడు నాగసముద్రాల సంతోష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో దళితులకు రక్షణ లేకుండా పోయిందన్నారు. ఎంఐఎం పార్టీ కోసం, ఓటు బ్యాంకు రాజకీయాలకు దళితుడిని బలి తీసుకుందని ఆరోపించారు. కార్యక్రమంలో అసెంబ్లీ కో కన్వీనర్ బత్తిని స్వామి,మండల ప్రధాన కార్యదర్శి తిప్పరపు శ్రవణ్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు బొల్లారం ప్రసన్న, నాయకులు పుల్లి సంపత్, గంగం అనిల్, వజ్జెపల్లి శ్రీకాంత్, పుల్లి రాజు, ఒరగంటి చింటూ, దుర్శట్ల ప్రశాంత్, మామిడి శ్రీకాంత్ పాల్గొన్నారు.

చెరువును కాపాడాలని గ్రామస్తుల ఆందోళన

నవతెలంగాణ - ఎల్లారెడ్డిపేట



నిలదీస్తున్న గ్రామస్తులు

ఎల్లారెడ్డిపేట మండలంలోని అల్మాస్‌పూర్ గ్రామంలో కబ్జాకు గురైన చెరువును కాపాడాలని, చెరువులో నింపిన మట్టిని వెలికి తీయాలని, విద్యుత్ లైన్లు వేయరాదని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. ఎల్లారెడ్డిపేట మండలంలోని అల్మాస్‌పూర్ గ్రామంలోని రంగ చెరువును రాచర్ల బొప్పాపూర్ గ్రామానికి చెందిన గోవర్ధన్‌గౌడ్ కబ్జాకు గురిచేసిన విషయంలో గురువారం గ్రామంలోని గ్రామస్తులు అందరు మూకుమ్మడిగా రంగ చెరువు వద్దకు వెళ్లి చెరువును ఎప్పటిలాగే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. చెరువును ఆక్రమించిన బీఆర్ఎస్ నాయకుడిపై చర్యలు తీసుకోవాలని కోరారు. బిజెపి కార్యకర్తలు, గ్రామస్తులు రవీందర్‌రెడ్డి, రాజిరెడ్డి, కొండ శ్రీను, పందిర్ల శ్రీనివాస్, చందు యాదవ్ సొనవేని రాజయ్య, బిపేట మల్లయ్య, క్యాడం శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

కరెంట్ షాక్‌తో రైతు మృతి

నవతెలంగాణ - గంభీరావుపేట : ప్రమాదవశాత్తు కరెంట్ షాక్‌తో రైతు మృతిచెందిన ఘటన గంభీరావుపేట పోలీసు స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్ఐ మహేశ్ తెలిపిన వివరాల ప్రకారం. మండలంలోని కోళ్లమద్ది గ్రామానికి చెందిన శాత్రబోయిన రాజు (47) స్థానికంగా ఉంటూ వ్యవసాయ పనులు చేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. రోజు మాదిరిగానే తన పొలానికి నీరు పారిచ్చే క్రమంలో మోటార్ నుండి ఉన్న సర్వీస్ వైరు కట్ అవడం పరిశీలించకపోవడంతో కరెంట్‌షాక్‌కు గురై అక్కడికక్కడే మృతిచెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. మృతుడికి భార్య లక్ష్మి, కూతురు, కుమారుడు ఉన్నారు.

అధ్యగోలి ఫౌండేషన్ ఆధ్వర్యంలో బ్యాగులు పంపిణీ

నవతెలంగాణ - రుద్రంగి



రుద్రంగి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అధ్యగోలి ఫౌండేషన్ తరపున స్కూల్ బ్యాగ్స్‌ను డాక్టర్ గోలి మోహన్ పంపిణీ చేశారు. గ్రామ సర్పంచ్ తర్రె ప్రభాలతమనోహర్, తదితరులు పాల్గొన్నారు.

సమయపాలన పాటించని మండల పరిషత్ అధికారులు

ఇబ్బందుల్లో ముస్తాబాద్ మండల ప్రజలు

నవతెలంగాణ - ముస్తాబాద్



అధికారులు రాక ఖాళీగా ఉన్న కుర్చీలు



దరఖాస్తులు ఇచ్చేందుకు వచ్చిన ప్రజలు

ముస్తాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో పనిచేసే అధికారులు, అటెండర్లు సమయపాలన పాటించకపోవడంతో వివిధ గ్రామాల నుంచి కార్యాలయాలకు వచ్చే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కనీసం అటెండర్లు కూడా రావడం లేదని ప్రజలు వాపోతున్నారు. గృహలక్ష్మి పథకానికి దరఖాస్తు చేసుకోవడానికి గురువారం చివరి రోజు కాగా వివిధ గ్రామాల నుండి ప్రజలు కార్యాలయానికి వచ్చారు. తొందరగా దరఖాస్తులు ఇచ్చిపోతే పనుల్లోకి వెళ్లవచ్చని.. రెక్క ఆడితే గాని డొక్కాడని పరిస్థితి తమదని తెలిపారు. కాగా ఒక్క అటెండర్ మాత్రం 9గంటలకు వచ్చి కార్యాలయం ఓపెన్ చేశాడని, 10.40 గంటలు అయినప్పటికీ అధికారులు మిగతా అటెండర్లు రాలేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యాలయంలో మొత్తం ఐదుగురు అటెండర్లు పని చేస్తుండగా 11 గంటలు అయినా భూమయ్య అనే ఒక్క అటెండర్ రావడం గమనార్హం. ప్రతిరోజు ఇలాగే 11 అయినా కార్యాలయముకు అధికారులు రాకపోతే ఎలా అని ప్రశ్నిస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి సమయానికి అధికారులు వచ్చేలా చూడాలని కోరారు.

పూర్వ విద్యార్థుల ద్వారా ప్రతిభా పురస్కార్ గొప్ప విషయం

ఎంఈఓ విడపు శ్రీనివాస్

నవతెలంగాణ జమ్మికుంట



ప్రతిభా పురస్కార్ అందజేస్తున్న ఎంఈఓ

పదోతరగతి పరీక్షా ఫలితాల్లో అత్యంత ప్రతిభ చూపిన విద్యార్థులకు ఆ పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థులు ప్రతిభా పురస్కార్ పేరిట ప్రతి సంవత్సరం నగదు బహుమతిని ఇవ్వడం గొప్ప విషయమని మండల విద్యాధికారి విడపు శ్రీనివాస్ అన్నారు. గురువారం జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ఆబాది జమ్మికుంట జడ్పీహెచ్‌ఎస్‌లో చదివిన పూర్వ విద్యార్థులు 2022 -23 బ్యాచ్ పదోతరగతిలో మెరిట్ విద్యార్థులకు ప్రతిభా పురస్కార్ పేరిట నగదు బహూకరణ పాఠశాల ఆవరణంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డి.రాయమల్లు అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ఎంఈఓ విచ్చేసి అందజేశారు. పదవ తరగతిలో అత్యంత ప్రతిభ కనబరిచిన బొగ్గుల శ్రీవల్లికి రూ.4వేలు, బోళ్ల మేఘనకు 3వేలు, ఆకుల సాయిచరణ్‌కు 1500, ఎండి.సిరాజోద్దీన్‌కు 1500 అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడారు. పూర్వ విద్యార్థులైన ఐత శ్రీనివాస్, కాటిపల్లి లింగారెడ్డి, అమృతసురేష్, పింగిలి వెంకటొరెడ్డి, మార్క విజయ్ కుమార్ రిటైర్డ్ ఉపాధ్యాయులు సూరోజ్ శ్రీనివాస్ పర్యవేక్షణలో ఐదు సంవత్సరాల నుండి పదివేల రూపాయలను పదవ తరగతిలో అత్యంత ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు బహుమతి ఇవ్వడం ఎంతో గొప్ప విషయమని అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు జయప్రకాష్, రాజేందర్, శ్రీకాంత్, సరిత, సుమలత, నారాయణ, సునీత, స్వప్న పాల్గొన్నారు.

'ఎస్‌ఎఫ్ఐ పోరాటాలతోనే డిగ్రీ కళాశాల మంజూరు'

నవతెలంగాణ - వీర్నపల్లి



ఎస్ఎఫ్ఐ పోరాటాలతోనే ఎల్లారెడ్డిపేట మండల కేంద్రం లో డిగ్రీ కళాశాల మంజూరు అయ్యిందని జిల్లా ఉపాధ్యక్షుడు జాలపల్లి మనోజ్ కుమార్ అన్నారు. వీర్నపల్లి మండల కేంద్రంలో ఆయన ఆయన ఆధ్వర్యంలో గురువారం కేక్ కట్‌చేసి స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. కళాశాల మంజూరు కృషిచేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు రాకేష్, తరుణ్, సంజయ్, ప్రదీప్, విద్యార్థులు పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి రేషన్ డీలర్ల పాలాభిషేకం

నవతెలంగాణ - శంకరపట్నం : రేషన్ డీలర్లకు కమీషన్ పెంచుతూ జీవో విడుదల చేసిన సందర్భంగా గురువారం శంకరపట్నం మండల కేంద్రంలో వారు హర్షం వ్యక్తం చేశారు. అంబేద్కర్ విగ్రహం ముందు ముఖ్యమంత్రి కేసీఆర్, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, మంత్రి గంగుల కమలాకర్ చిత్రపటాలకు రేషన్ డీలర్లు పాలాభిషేకం చేశారు.



ఈవీఎం, వీవీప్యాట్‌ల వినియోగంపై అవగాహన

నవతెలంగాణ - మానకొండూర్ : మానకొండూర్ మండలం వేగురుపల్లి, పచ్చునూర్ గ్రామాలలోని ఓటర్లకు గురువారం ఈవీఎం, వీవీప్యాట్‌ల వినియోగంపై స్థానిక ఎన్నికల నోడల్ అధికారులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎన్నికల నోడల్ అధికారులు యూనిస్ పాషా, వీరన్న, బిల్వోలు మమత, మంజుల, రాజమణి, స్వరూప, సిబ్బంది పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు అరెపల్లి పరామర్శ

నవతెలంగాణ - మానకొండూర్ : మానకొండూర్ మండల కేంద్రానికి చెందిన బొల్లం మైసయ్య, చెంజర్ల గ్రామానికి చెందిన సిరిసిల్ల సాయి కుమార్ ఇటీవల వివిధ కారణాలతో మృతిచెందారు. కాగా మాజీ ఎమ్మెల్యే అరెపల్లి మోహన్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. తాళ్ల కుమార్, తడకపెల్లి నారాయణ, బొల్లం అనిల్, తాజుద్దీన్, జాగిరి రమేష్ గౌడ్, క్రాంతి, అంజయ్య ఉన్నారు.

ఎల్ఈడీ బల్బులు పంపిణీ

నవతెలంగాణ - జమ్మికుంట : జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని మోతుకులగూడెం ప్రభుత్వ పాఠశాలలో 9వ వార్డు కౌన్సిలర్ పొనగంటి రాము ఆధ్వర్యంలో విద్యుత్ శాఖ అధికారులు గురువారం సబ్సిడీపై 3సంవత్సరాల వారంటీతో ఎల్ఈడీ బల్బులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు పొన్నగంటి శ్రీలత, బిట్ల కళావతి, పొన్నగంటి విజయ, పొన్నగంటి సారంగం, సింగిల్ విండో అధ్యక్షుడు పొన్నగంటి సంపత్ పాల్గొన్నారు.

దళిత బంధు ఇవ్వాలని బీజేపీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ముట్టడి



నవతెలంగాణ - చొప్పదండి : చొప్పదండి నియోజకవర్గ కేంద్రంలోని అర్హులైన ప్రతి దళిత కుటుంబానికి దళిత బంధు అందించాలని భారతీయ జనతా పార్టీ దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి జాడి బాల్‌రెడ్డి ఆధ్వర్యంలో గురువారం పట్టణంలో ఆందోళన చేశారు. ఎన్టీఆర్ చౌరస్తా నుండి డప్పు చప్పుళ్లతో భారీ ర్యాలీగా వెళ్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ముట్టడించి, ధర్నా చేశారు. ఈ సందర్భంగా బిజెపి దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి జాడి బాల్‌రెడ్డి, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ దళితులను తెలంగాణ మొదటి ముఖ్యమంత్రిని చేస్తా అని మోసం చేసి, ముఖ్యమంత్రి పదవిని కేసీఆర్ అనుభవిస్తూ నాటి నుండి నేటి వరకు దళితులను ప్రతిసారి మోసం చేస్తున్నారని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ నియోజకవర్గ కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో అందుబాటులో ఉండి నియోజకవర్గ ప్రజల సమస్యలను పట్టించుకోవాలన్నారు. దళితులను పట్టించుకోని పక్షంలో రానున్న రోజులలో దళిత కుటుంబాలు ఓటు రూపంలో బుద్ధి చెప్తారని హెచ్చరించారు. ఎన్నికల హామీ ప్రకారం అర్హులైన ప్రతి ఒక్క దళిత కుటుంబానికి దళిత బంధు, మూడెకరాల భూమి ఇవ్వాలని డిమాండ్ చేశారు. అంతకముందు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాన్ని ముట్టడించేందుకు ప్రయత్నం చేసిన బిజెపి నాయకులను చొప్పదండి సిఐ గోపతి రవీందర్, పోలీసులు అడ్డుకున్నారు. కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ పెరుక శ్రవణ్, జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ, గంగాధర మండల అధ్యక్షుడు కోల అశోక్, దళిత మోర్చా అధ్యక్షులు వడ్లూరి సుధాకర్, జనగాం లక్ష్మణ్, తాళ్ల రాజశేఖర్, రేండ్ల శ్రీనివాస్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడవెల్లి శశిధర్, దళిత మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శులు రాజు, ప్రసాద్, వెంకటస్వామి, గుర్రం సమరసింహారెడ్డి, మంచి కట్ల మల్లేష్, మోహన్ బాబు, కైలాస్, నవీన్, చంద్రగిరి వేణు, రాము పాల్గొన్నారు.

రన్నింగ్ బస్సులో నుంచి దూకిన వ్యక్తి మృతి



నవతెలంగాణ - తంగళ్ళపల్లి : నడుస్తున్న ఆర్టీసీ బస్సులో నుంచి ఓ ప్రయాణికుడు దూకడంతో తీవ్ర గాయాలయ్యాయి. ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతి చెందిన సంఘటన తంగళ్ళపల్లి మండల కేంద్రంలో గురువారం చోటుచేసుకుంది. ప్రయాణికులు, ఆర్టీసీ సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం.. సిద్దిపేట నుండి సిరిసిల్లకు వస్తున్న ఆర్టీసీ బస్సులో సిద్దిపేట జిల్లా కేంద్రంలో ఓ వ్యక్తి ఎక్కి సిరిసిల్లకు టికెట్ తీసుకున్నాడు. సిద్దిపేటలో ఎక్కిన వ్యక్తి తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల వద్ద నడుస్తున్న బస్సులో నుండి దిగేందుకు ప్రయత్నించగా రోడ్డుపై పడిపోయాడు. వెంటనే బస్సును నిలిపి స్థానికుల సహకారంతో 108కు సమాచారం అందించి సిరిసిల్ల ఏరియా ఆసుపత్రికి తరలించారు. జరిగిన ప్రమాదాన్ని గమనించిన బస్ డ్రైవర్ స్థానిక పోలీస్ స్టేషన్లో లొంగిపోయినట్లు సమాచారం. సిరిసిల్ల ఏరియా ఆసుపత్రికి తరలించిన వ్యక్తి చికిత్స పొందుతు మృతిచెందాడు. మృతిచెందిన వ్యక్తి వివరాలు, ఎలాంటి ఆధారాలు లభించలేదని పోలీసులు తెలిపారు. ఎవరికైనా వివరాలు తెలిస్తే తంగళ్ళపల్లి పోలీసులకు సమాచారం అందించాలని ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు.

మృతుని కుటుంబానికి బియ్యం వితరణ

నవతెలంగాణ - ఎల్లారెడ్డిపేట : ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల గొల్లపల్లి గ్రామంలో వారం రోజుల క్రితం అందె పసుల చిన్న దేవయ్య అనారోగ్యంతో మృతిచెందాడు. ఆ కుటుంబానికి కాంగ్రెస్ నాయకుడు చీటి ఉమేష్‌రావు ఆదేశాల మేరకు గురువారం 50కిలోల బియ్యాన్ని అందజేశారు. కాంగ్రెస్ జిల్లా మైనార్టీ అధ్యక్షుడు షేక్ సాహెబ్, జిల్లా కిసాన్ సెల్ ఉపాధ్యక్షుడు మర్రి శ్రీనివాస్‌రెడ్డి, ఎల్లారెడ్డిపేట మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు కరికె శ్రీనివాస్ పాల్గొన్నారు.

పాఠశాల భవనంలో అంగన్‌వాడీ ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ - ఎల్లారెడ్డిపేట



ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ పక్కన ఉన్న ప్రైమరి స్కూల్ భవనం ఖాళీగా ఉండగా అంగన్‌వాడీ కేంద్రాలకు కేటాయించాలని గ్రామస్తులు కోరారు. ఈ మేరకు గురువారం ఎంపివో వజీర్ హైమద్‌కు వినతిపత్రం ఇచ్చారు. వార్డు సభ్యులు పందిర్ల శ్రీనివాస్‌గౌడ్, కోనేటి రమేష్, శివయ్యగారి నర్సింహులు, కొన్ని వెంకటి, బసవపురం ప్రశాంత్, నాగుల ప్రవీణ్, పుల్లయ్య గారి తిరుపతి, బొల్లు భూమయ్య పాల్గొన్నారు.

రెండో విడత గొర్రెలను పరిశీలించిన జడ్పిటిసి లక్ష్మణ్‌రావు

నవతెలంగాణ - ఎల్లారెడ్డిపేట : ఎల్లారెడ్డిపేట మండలంలోని హరిదాస్‌నగర్ గ్రామంలో రెండవ విడత గొర్రెల పంపిణీలో భాగంగా 51 యూనిట్లు గొర్రెలు రావడంతో గురువారం జడ్పిటిసి చీటి లక్ష్మణ్‌రావు పరిశీంచారు. కార్యక్రమంలో పశు వైద్యాధికారి రేణుక, గ్రామ సర్పంచ్ తెడ్డు అమృతరాజమల్లు, యాదవ సంక్షేమ సంఘం రాజన్నసిరిసిల్ల జిల్లా ఉపాధ్యక్షులు చిర్రం నాగరాజు యాదవ్, సిరికొండ నాగరాజు, యాదవ సంఘం నాయకులు మానుక దేవయ్య, వట్టెల అశోక్, బొల్లు పరశు రాములు, వట్టెల పద్మ, గంటయ్య, నారాయణ పాల్గొన్నారు.

ప్రవీణ్ కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ - వీర్నపల్లి : వీర్నపల్లి మండలం రంగంపేట గ్రామంలో మాజీ సర్పంచ్ భూక్యా ఉస్మాన్ కుమారుడు భూక్య ప్రవీణ్ ఇటీవల ఆదిలాబాద్ జిల్లా జైనథ్ మండలం శివఘాట్ వాటర్ ఫాల్‌లో ప్రమాదవశాత్తూ పడి మృతిచెందాడు. ప్రవీణ్ కుటుంబ సభ్యులను, వీర్నపల్లిలో మ్యాకల దేవయ్య కుటుంబ సభ్యులను కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి కెకె.మహేందర్‌రెడ్డి గురువారం పరామర్శించారు. ఆయనవెంట కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఉన్నారు.

పశువులకు వ్యాధి నిరోధక టీకాలు పంపిణీ

నవతెలంగాణ - మానకొండూర్ : మండలంలోని ఉటూర్, జగ్గయ్యపల్లి గ్రామాలలో మండల పశు వైద్యాధికారులు డాక్టర్ అరవింద్‌రెడ్డి, డాక్టర్ సుస్మిత గురువారం పశువులకు టీకాలు పంపిణీ చేశారు. సుమారు 4 వందల పశు జీవాలకు టీకాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉటూర్ గ్రామ సర్పంచ్ ఎలగందుల సుదర్శన్, గోవు శ్రీనివాస్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

పాస్‌పోర్ట్ బుక్ మిస్సింగ్

అలువాల శ్రీశైలం తండ్రి ముత్తయ్య అను వ్యక్తి ఇంటి నెంబర్ 10-2-372/5 విద్యానగర్‌లో నివసించుచున్నాడు, గత రెండు రోజుల క్రిందట అనగా తేదీ: 7/09/2023 రోజున విద్యానగర్ నుండి గీత భవన్ వైపు ప్రయాణించుచుండగా, పాయింట్ వెనకాల జేబులో పెట్టుకుని ఉన్నటువంటి తన పాస్ పోర్ట్ నెం. B1295388 నెంబర్ గల పాస్ పోర్ట్ బుక్కుని పోగొట్టుకున్నాడు అందునా ఎవరికైనా పాస్పోర్ట్ బుక్ దొరికినట్లయితే దయచేసి కింద ఇవ్వబడిన ఫోన్ నెంబర్ ద్వారా సమాచారం తెలుపగలరు, ఇప్పించిన వారికి తగు బహుమతి ఇవ్వబడు. సెల్ నం. 9440123632.

IN THE COURT OF THE HON'BLE VIII JUNIOR CIVIL JUDGE; CITY CIVIL COURT AT:HYDERABAD.
O.S.No.28 of 2022

Between:
Union Bank of India, [A Govt. of India undertaking] [formerly]Andra Bank rep.by Manager, Credit Card Division Head Office, Koti, Sultan Bazar, Hyderabad. ...Plaintiff.

And

Mr.Thogaru Jitender Reddy,S/o Mr.Malla Reddy,H.no.2-107/6/1/1, Seetarampur, Karimnagar. ...Defendant

Whereas the above named Plaintiff has filed the above suit O.S.No 28 Of 2022 on the file of Hon'ble VIII Junior Civil Judge, City Civil Court, Hyderabad against you for recovery of due amount of Rs. 2,63,359.04 pertaining to your credit card ending with no. -3007.. You are therefore directed to appear in person or through Advocate on 4.9.2023 at 10.30a.m. to answer the suit, failing which the suit will be decided exparte. Take notice accordingly.

[AS PER THE COURT ORDER]
M.V.Nagaraj.
V.V.S.Annaram
Counsel for Plaintiffs.
H.No. 1-1-336/18,
Chikkadapalli,Hyderabad.
Cell:98496-66587

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS KARIMNAGAR
ARB NO. 1208 OF 2021

Manair Chits Pvt Ltd.
Rep/By it's Foreman/Manager
Karimnagar. ...Applicant/Disputant
AND
Kothakonda Raju & others ...Opponents/Respondents

NOTICE

To,
Opponent No.4). Pathakoti Suresh Babu S/o. Kotaiah, Aged about (37) years Occ Govt employee Sr. Asst O/o. SRSP Camp Choppadhandi, Dist Karimnagar. H. No. 4-69/61/1C/R, Vidyaranyapuri, Theegalagutta Pally, Karimnagar.

Take notice that the above disput is filed against you and others for Recovery of money. Several times notices were issued to you. But you failed to receive the same. The above dispute is posted on **31 AUG 2023** for your appearance. On that day you have to appear in person at **11:00 AM** Before the deputy registrar of chits referred above. Otherwise the case will be decided ex-parte.

Sd/-
Deputy Registrar of Chits/Arbitration Karimnagar

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS KARIMNAGAR
ARB NO. 1076 OF 2021

Manair Chits Pvt Ltd.
Rep/By it's Foreman/Manager
Karimnagar. ...Applicant/Disputant
AND
Adulla Vinoda & others ...Opponents/Respondents

NOTICE

To,
Opponent No.3). Gadapa Omprakash S/o. Swamy Rao, Aged (56) years, Occ Govt Teacher H.No:2-5-81, Near Prakash Ganj, karimnagar.
Opponent No.5). Kasthori Sathish Kumar S/o Mallesham, Aged (31) years, Occ Business H.No:10-2-653, Vidyanagar, karimnagar.

Take notice that the above disput is filed against you and others for Recovery of money. Several times notices were issued to you. But you failed to receive the same. The above dispute is posted on **31 AUG 2023** for your appearance. On that day you have to appear in person at **11:00 AM** Before the deputy registrar of chits referred above. Otherwise the case will be decided ex-parte.

Sd/-
Deputy Registrar of Chits/Arbitration Karimnagar

NOTICE
IN THE COURT OF THE HON'BLE PRL. SENIOR CIVIL JUDGE :: AT KARIMNAGAR
I.A No. 399 OF 2022 In
I.A No. 294 OF 2022 In
O.S. No. 39 OF 2022

BETWEEN:
Amireddy Veeramma and 5 others ...Petitioners/Plaintiffs
AND
Gaddameedi Narsaiah (Died) and others ...Respondents/Defendants

To
D-3] Gaddameedi Sahtamma, w/o Late Narsaiah, Age: 65 yrs, Occ: House hold, (Wife of deceased Defendant No.1)
D-4] Gaddameedi Rajaiah (Died) and son of deceased Defendant No.1
D-5] Gaddameedi Mallaiah, S/o Late Narsaiah,Age: 38 yrs, Occ: Agriculture, (LR of Defendant No.1) R/o Uppermalyala village of Gangadhara mandal, Karimnagar district
D-6] Gaddameedi Santhosh, S/o Late Narsaiah,Age: 36 yrs, Occ: Agriculture, (LR of Defendant No.1) R/o Uppermalyala village of Gangadhara mandal, Karimnagar district
D-7] Gaddameedi Swaroopa, W/o Late Rajaiah, Age: 42 yrs, Occ: House hold (Wife of deceased/ Proposed Defendant No.4) R/o Uppermalyala village of D-
D-8] Gaddameedi Sagar, S/o Late Rajaiah, Age: 21 yrs, Occ: Student (Elder son of Proposed Defendant No.4 & Grand son of D-1)
D-9] Gaddameedi Shravani, D/o Late Rajaiah, Age: 20 yrs, Occ: Student, All D-7 to D-9 H.No. 3-60, Uppermalyala village of Gangadhara (Proposed LRS of Deceased D-4 and D-7 to D-9)

That the above plaintiffs are filed the suit for Declaration of Title and Perpetual injunction in respect of **Agricultural lands in Sy.No. 886/A to an extent of Ac. 2-16 gts and in Sy.No. 886/B to an extent of Ac. 0-34 gts, total Ac. 3-10 gts situated at Uppermalyala village of Gangadhara mandal, Karimangar district** and a Declaration that a decree passed in O.S No. 92 of 2009 dt: 22-7-2011 in favour of Defendant No.1 against the Defendant No.2 by the Hon'ble Court is null and void and not binding on the plaintiffs in respect of suit lands against the defendants.

The Defendant no.5 and 6 and others are intentionally avoiding to receive the same, you are all both hereby summoned to appear in the Court in person through an advocate before the aforementioned court **on 22-8-2023 at 10:30 a.m.** to answer all material question relating to the above case.

Take notice that, if you all fail to appear on **22-8-2023 agt 10:30 a.m** before the above Court, you will be set-exparte and the petition will be decided in your absence.

// By order of the Court //
Date:10-8-2023

Sd/-
P.LAXMAN RAJU
Counsel for the Plaintiffs
H. No. 3-7-229/1, Vavilalapally,
KARIMNAGAR-505 001
Cell: 9849405116.

IN THE COURT OF THE I-ADDL DISTRICT JUDGE AT WARANGAL
E.P.NO. 538 OF 2022
IN
ARB NO. 452 OF 2018

Between :
Shriram City Union Finance Limited ...DHR
And
Raju Gulli & others ...JDR

R2) Rahamath ali Mohammed, S/o. Ahmed Ali, Occ : Asst. Linemen Maddhutla, Mallial, Jagitial(D) # : 4-1-88/1, Jammikunta Mandal, Karimnagar(D) Cell : 9908440820

Whereas DHR Company above E.P for recovery of Award Amount against you for relief of SALARY ATTACHMENT of you, these to give you notices that you are to appear before this court in person or by a pleader on this 18th day of 08, 2023 At 10.30 A.M. To show cause why execution should not be granted.

// BY ORDER OF THE COURT//
M.K.AMBEDKAR
Dt : 08-08-23 **Advocate for Dhr.**

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS KARIMNAGAR
ARB NO. 1205 OF 2021

Manair Chits Pvt Ltd.
Rep/By it's Foreman/Manager
Karimnagar. ...Applicant/Disputant
AND
Katla Thirupathi & others ...Opponents/Respondents

NOTICE

To,
Opponent No.5). Siripuram Chandra mouli S/o.Rajaih, Aged (52) years, Occ:govt Teacher SGT 0/0 mpps Goganaik Thanda Mrc Kubeer. H.No.8-4-90/A, Gandhinagar near LIC Office Sircilla.

Take notice that the above disput is filed against you and others for Recovery of money. Several times notices were issued to you. But you failed to receive the same. The above dispute is posted on **31 AUG 2023** for your appearance. On that day you have to appear in person at **11:00 AM** Before the deputy registrar of chits referred above. Otherwise the case will be decided ex-parte.

Sd/-
Deputy Registrar of Chits/Arbitration Karimnagar

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS KARIMNAGAR
ARBNO. 642 OF 2022

Manair Chits Pvt Ltd.
Rep/By it's Foreman/Manager
Karimnagar. ...Applicant/Disputant
AND
Vishwanatha Venkateshwara Babu & others ...Opponents/Respondents

NOTICE

To,
Opponent No. 2). Vishwanatha Sharath Babu S/o. Thirumalaiah, aged about (52) Years, Occ: L.PGR-II(Hindi)ZPHS, Manwada, Mdl: Boinipally, Dist: Rajanna Siricilla. R/o.H No:9-8-81/1, Pragathinagar (Ramnagar) Karimnagar.
Opponent No. 2). Vishwanatha @ Vishwanala Suresh Babu S/o Thirumalaiah, Aged about (46) Years, Occ: Govt Teacher L.P (Telugu) ZPHS Odyaram, Mdl: Gangadhara, Dist: Karimnagar. R/o. HNo: 8-3-15/2, Bhagathnagar, Karimnagar.

Take notice that the above disput is filed against you and others for Recovery of money. Several times notices were issued to you. But you failed to receive the same. The above dispute is posted on **31 AUG 2023** for your appearance. On that day you have to appear in person at **11:00 AM** Before the deputy registrar of chits referred above. Otherwise the case will be decided ex-parte.

Sd/-
Deputy Registrar of Chits/Arbitration Karimnagar

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS KARIMNAGAR
ARB NO. 06 OF 2022

Manair Chits Pvt Ltd.
Rep/By it's Foreman/Manager
Karimnagar. ...Applicant/Disputant
AND
Punnam Ramu & others .....Opponents/Respondents

NOTICE

To,
Opponent No.1). Punnam Ramu S/o. Narsaiah Aged about (33) years Occ Business, H.No: 9-4-266, Sapthagiri Colony, Karimnagar.
Opponent No.3). Jaligam Shankar S/o. Mallalah, Aged about (51) years Occ: Junior Asst 0/0 Commissioner Muncipality, Jagityal. R/o. H.No. 8-2-175, Thirumal Nagar, Katta Rampoor, Karimnagar.
Opponent No.4). Manthri Ravinder S/o. Pochalu, Aged about (46) years Occ: Work Inspector 0/0. A.E.E I&CAAD IB. Sub-Division Peddapalli. R/o. H.No: 2-10-1323, Jyothinagar, Karimnagar.

Take notice that the above disput is filed against you and others for Recovery of money. Several times notices were issued to you. But you failed to receive the same. The above dispute is posted on **31 AUG 2023** for your appearance. On that day you have to appear in person at **11:00 AM** Before the deputy registrar of chits referred above. Otherwise the case will be decided ex-parte.

Sd/-
Deputy Registrar of Chits/Arbitration Karimnagar

ముదిరాజులు రాజకీయంగా ఎదగాలి

మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జిల్లా చైర్మన్ నరసయ్య

నవ తెలంగాణ- సుల్తానాబాద్ రూరల్

ముదిరాజులు రాజకీయంగా ఎదిగి తమ సత్తా చాటాలని మత్స్య సహకార సంఘం జిల్లా చైర్మన్ కొలిపాక నరసయ్య ముదిరాజ్ సంఘం జిల్లా నాయకులు కౌన్సిలర్ కొలిపాక శ్రీనివాస్ పిలుపునిచ్చారు. శుక్రవారం నరసయ్య ఆత్మీయ సన్మానం కార్యక్రమాన్ని స్థానిక ఎస్వీఆర్ గార్డెన్లో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నరసయ్య మాట్లాడుతూ పెద్దపల్లి నియోజకవర్గంలో ముదిరాజ్ సామాజిక వర్గం దాదాపు 60 వేల ఓట్లు ఉన్నామని రానున్న ఎన్నికల్లో ఏకతాటి పైకి వచ్చి సంఘటిత శక్తిగా తయారై రాజకీయ రంగంలో రాణించాలని సూచించారు. సన్మానించారు. కొలిపాక సంధ్య చిరంజీవి, సంపత్, జిల్లా డైరెక్టర్ వీరస్వామి, ముదిరాజ్ సంఘం నేతలు బోయిని రాజ మల్లయ్య గరిగంటి కుమార్‌బాబు బోయిని శ్రీనివాస్, బోయిని వినోద్, పిట్టల రమేష్ పాల్గొన్నారు.


కొలిపాక నరసయ్యను సన్మానిస్తున్న జిల్లా ముదిరాజ్ సంఘం నాయకులు

స్వాతంత్ర్య దినోత్సవానికి పకడ్బందీ ఏర్పాట్లు

- అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్‌లాల్

నవ తెలంగాణ -పెద్దపల్లి

స్వాతంత్ర్య దినోత్సవ నిర్వహణకు అవసరమైన పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. స్వాతంత్ర్య దినోత్సవ నిర్వహణపై అదనపు కలెక్టర్ గురువారం సంబంధిత అధికారులతో సమీకృత జిల్లా కలెక్టరేట్ లో సమీక్షించారు. స్వాతంత్ర్య దినోత్సవం రోజు వివిధ శాఖల ద్వారా పంపిణీ చేసే ఆస్తుల వివరాలు, ఏర్పాటు చేసే స్టాల్స్ వివరాలను ఆగస్ట్ 11లోగా అందించాలని అదనపు కలెక్టర్ సూచించారు. జిల్లాలో ఉత్తమ సేవలు అందిస్తున్న ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందించాలని నిర్ణయించా మని, ఇందుకు అనుగుణంగా ప్రతి కార్యాలయం నుంచి ప్రతిపాదనలు ఆగస్టు 11 లోగా సమర్పించాలని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. వేడుకలకు సంబంధించి ప్రోటోకాల్ పాటిస్తూ సీటింగ్ ఏర్పాటు చేయాలని, పరేడ్ గ్రౌండ్, స్టేజ్ ఏర్పాట్లు, త్రాగునీటి సరఫరా, పబ్లిక్ అడ్రస్ సిస్టం ఏర్పాట్లను సంబంధిత శాఖ అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని ఆయన సూచించారు. స్వాతంత్ర్య దినో త్సవం సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలను విద్యార్థినీ, విద్యార్థులతో పెద్ద బృందాలతో నృత్య ప్రద ర్శనలు ఏర్పాటు చేయాలని విద్యాశాఖ అధికా రినీ అదనపు కలెక్టర్ ఆదేశించారు. వేడు కల సందర్భంగా అగ్నిమాపక వాహనం అందుబాటులో ఉంచాలని అన్నారు. కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న అదనపు కలెక్టర్

జాతీయ జెండాల విక్రయం

నవతెలంగాణ-ధర్మారం

భారత తపాలా శాఖ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఆజాదీ కా అమృత్ మహోత్సవంలో భాగంగా దేశంలోని అన్ని తపాలా కార్యాలయాల్లో జాతీయ జెండాలను విక్రయించనున్నట్లు పెద్దపల్లి సబ్ డివిజనల్ పోస్టల్ ఇన్స్పెక్టర్ అమరగాని మోహన్ తెలిపారు.రూ. 25 విలువ కలిగిన 20 నుంచి 30 అంగులాలు కలిగిన జాతీయ జెండాను ధర్మారం మండల పరిధిలోని అన్ని గ్రామీణ తపాలా కార్యాలయాల్లో అందుబాటులో ఉంచినట్లు వివరించారు.

మంథని: మంథనిలో జాతీయ జెండాలతో పోస్టాఫీసు ఉద్యోగులు ర్యాలీ నిర్వహించారు. ఇందులో భాగంగా జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్, మున్సిపల్ చైర్మన్ పుట్ట శైలజ, జయశంకర్ జిల్లా జడ్పీ ఛైర్‌పర్సన్ శ్రీహర్షిణిని కలిసి జాతీయ జెండాని బహూకరించారు.

రామగిరి: కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు సింగరేణి యాజ మాన్యం హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని ఉద్యోగులందరూ అనుసరించాలని ఆర్జీ -3 జీఎం సుధాకర రావు, ఏపీఏ జీఎం కె వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు.

పల్లెనిద్రతో మళ్లీ మోసం చేస్తారు: జడ్పీ చైర్మన్

నవతెలంగాణ-మంథని

ప్రజల సమస్యలను పట్టించుకోని మంథని ఎమ్మెల్యే మళ్లీ ఓట్లకోసం పల్లెనిద్రల పేరుతో మోసం చేసేందుకు వస్తున్నారని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు. ప్రముఖ ఒగ్గు కథ కళాకా రులు మిద్దె రాములుజయంతి ఉత్సవాల సందర్భంగా మంథనిలోని రేణుకా ఎల్లమ్మ ఆలయ సమపంలో పుట్ట లింగమ్మ ట్రస్టు ఆధ్వర్యంలో జయంతి వేడుకలను నిర్వహించి నియోజకవర్గంలోని కళాకారులను ఘనంగా సన్మానించారు. మహనీయుల స్ఫూర్తితో ప్రతి ఒక్కరు ముందుకు నడువాలని ఆయన పిలునిచ్చారు. అనంతరం నియోజకవర్గంలోని ఒగ్గు కథ కళాకారులను ఆయన ఘనంగా సన్మానించారు. పుట్ట మధూకర్, శైలజ దంపతులు రేణుకా ఎల్లమ్మ తల్లికి బోనం సమర్పించారు.


బోనం ఎత్తుకున్న పుట్ట మధు

కాంగ్రెస్‌ను విమర్శించే నైతిక హక్కు లేదు

నవతెలంగాణ ఓదెల:

కాంగ్రెస్ పార్టీ, మాజీ ఎమ్మెల్యే విజయరమణారావును విమర్శించే హక్కు బీఆర్ఎస్ పార్టీకి లేదని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ప్రేమ్ సాగర్‌రెడ్డి అన్నారు. మండలంలోని పొత్కపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి కార్యకర్తల సమావేశం అని చెప్పి ఓదెల కాల్వశ్రీరాంపూర్ మండలాల్లో సమావేశాలు నిర్వహించి కాంగ్రెస్ పార్టీని మాజీ ఎమ్మెల్యే విజయరమణారావును విమర్శించడం ఏంటని అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో జీలకుంట ఎంపీటీసీ రాగిడి రవీందర్‌రెడ్డి, నాయకులు పడాల రాజు, ఆళ్ల సుమంరెడ్డి పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలి

నవతెలంగాణ ఓదెల:

ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలని బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జి దాసరి ఉష అన్నారు. గురువారం మండల కేంద్రంలో గురువారం బీఎస్పీ మండల కార్యాలయాన్ని బీఎస్పీ పార్టీ అసెంబ్లీ ఇన్‌చార్జి దాసరి ఉష ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బీఎస్పీ పెద్దపల్లి అసెంబ్లీ ఇన్‌చార్జి దాసరి ఉష ఓదెల గేటు వద్ద నుంచి గ్రామపంచాయతీ వరకు ర్యాలీగా వెళ్లి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి బీఎస్పీ జెండా ఆవిష్కరణ చేశారు. జిల్లా అధ్యక్షులు గొట్టే రాజు,జిల్లా జోనల్ మహిళా కన్వీనర్ కుమ్మరి సవిత, జిల్లా మహిళా కన్వీనర్ పూరెళ్ళ స్వప్న గౌడ్, ఉపాధ్యక్షులు తోట వెంకటేష్ పటేల్,జిల్లా కోశాధికారి గడ్డం శేషాద్రి,అసెంబ్లీ ఉపాధ్యక్షులు నార్ల గోపాల్ యాదవ్ పాల్గొన్నారు.


బీఎస్పీ కార్యాలయాన్ని ప్రారంభించిన ఉష

ప్రజా యుద్ధ నౌక గద్దర్‌కు ఘన నివాళి

నవతెలంగాణ-ముత్తారం:

ప్రజా యుద్ధ నౌక గద్దర్ మృతి చెందడం పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ ముత్తారం మండలం మచ్చుపేట గ్రామంలో ఘనంగా నివాళులర్పిం చారు. కొవ్వత్తులతో గ్రామంలో ర్యాలీ చేప ట్టారు. ఆయన చిత్ర పటం ముందు కొవ్వత్తులు వెలిగించి నివాళి అర్పించారు.


నివాళులర్పిస్తున్న నాయకులు

అఖిల భారత యాదవ మహాసభ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా రాజేందర్

నవతెలంగాణ-పెద్దపల్లి టౌన్

అఖిల భారత యాదవ మహాసభ పెద్దపల్లి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా సందవేని రాజేందర్ యాదవ్ నియ మించారు. గురువారం పట్టణంలోని అఖిల భారత యాదవ మహాసభ జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు మేకల మల్లేశం యాదవ్ అధ్యక్షతన విలేకరుల సమావేశం నిర్వహించారు. పెద్దపల్లి జిల్లా అఖిల భారత యాదవ మహాసభ పెద్దపల్లి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా సందవేని రాజేందర్ యాదవ్ , జిల్లా ఉపాధ్యక్షులుగా ధారబోయిన నరసింహ యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శులుగా వేల్పుల నాగరాజ్ యాదవ్ (ధర్మపురి), గుంపుల ఓదెల యాదవ్ (రామగుండం), ఉడుత పర్వతాల యాదవ్ (మంథని) లను నియమిస్తున్నట్లు ప్రకటించారు.

16న ప్రత్యేక సదరం క్యాంప్ స్లాట్ బుకింగ్

నవ తెలంగాణ- పెద్దపల్లి

శారీరక అంగ వైకల్యం వైద్య నిర్ధారణ పరీక్షల కోసం ఈనెల 19న నిర్వహించే ప్రత్యేక సదరం క్యాంపు స్లాట్ కోసం ఈనెల 16న ఉదయం 11-35 గంటల నుంచి మీ- సేవా కేంద్రాల్లో స్లాట్ బుక్ చేసుకోవాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి వి. శ్రీధర్ గురువారం ఒక ప్రకటన లో తెలిపారు. శారీరక అంగ వైకల్యం గలవారు క్రొత్తగా సదరం సర్టిఫికేట్ కావాల్సిన వారు, తాత్కాలిక సదరం సర్టిఫికేట్ ఉన్నవారు రెన్యువల్ కోవాలన్నారు.

మంథని: జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, కలెక్టర్ ఆదేశాల మేరకు దివ్యాంగులకు ఈనెల19న సదరన్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు మంథని ఎంపీడీవో రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు.

గోపాలమిత్రలను పశుసంవర్ధక శాఖలో విలీనం చేయాలి

- కలెక్టర్, ఎమ్మెల్యేలకు వినతిపత్రం అందజేత

నవతెలంగాణ-పెద్దపల్లి టౌన్

మూగజీవాలకు సత్వరం వైద్య సేవలందించాలన్న లక్ష్యంతో ఏర్పాటైన గోపాలమిత్ర వ్యవస్థ గోడు ప్రభుత్వానికి పట్టడం లేదని తెలంగాణ గోపాలమిత్ర సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మూడెత్తుల సదయ్య,పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు పెద్ది సమ్మయ్య అన్నారు. తమ న్యాయమైన డిమాండ్‌ను ప్రభుత్వం ఆమోదించాలని కోరుతూ గురువారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో, పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి, రామగుండము ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌లకు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు గోపతి ప్రవీణ్, నాయకులు తిరుమల రాజేష్, కల్వల శ్రీనివాస్, ఉమామహేష్, రాములు పాల్గొన్నారు.


నిరసన తెలుపుతున్న గోపాలమిత్రలు

గౌడ సంఘాల జేఏసీ నాయకుడి మృతి

నవతెలంగాణ-మంథని:

పెద్దపల్లి జిల్లా గౌడ సంఘాల జేఏసీ నాయకుడు, సింగరేణి విశ్రాంత ఉద్యోగి, సీఐటీయూ నాయకులు మాచిడి సత్యనారాయణగౌడ్ అనారోగ్యంతో నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందారు. గురువారం మంథని మున్సిపల్ పరిధిలోని గంగాపూరిలోని నివాసంలో ఆయన పార్థివ దేహానికి జడ్పీ చైర్మన్ పుట్ట మధు, మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజలు నివాళులర్పించారు.

ఆర్మీ జవాన్లకు ఘన సన్మానం

నవతెలంగాణ-ఓదెల

అజాదీ కా అమృత్ మహోత్సవం ముగింపు సందర్భంగా అమరవీరులకు బీజేపీ కేంద్ర పార్టీ పిలుపు మేరకు గురువారం రోజున బీజేపీ మండల అధ్యక్షులు ఎంపీటీసీ కొలనూర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో కనగర్తి, ఓదెల మండల కేంద్రంలో ఉన్న ఆర్మీ జవాన్లు కొంద్ర అశోక్, లక్కారస్ సురేందర్‌ను సన్మానించారు.

మంథని: అమరులైన కుటుంబాలకు, జాతి పౌరులకు, ప్రాణార్పణ చేసిన భద్రత సిబ్బంది కుటుంబాలను సన్మానిస్తూ వందన సమర్పణ చేయనున్నట్లు బిజెపి జిల్లా అధికార ప్రతినిధి పోతరవేణి క్రాంతి కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి, మంథని మాజీ ఎమ్మెల్యే రాంరెడ్డి పాల్గొననున్నారని ఆయన తెలిపారు.

వ్యాస రచన, ఉపన్యాస పోటీ పరీక్షలు

నవతెలంగాణ-యైటింక్లైన్‌కాలనీ:

సింగరేణి ఆర్జీ-2 ఏరియా వారి ఆధ్వర్యంలో నిర్వహించిన 'ఆజాదీ కా అమృత్ మహోత్సవ్' కార్యక్రమంలో భాగంగా సింగరేణి పాఠశాల సెక్టార్-3, 8వ కాలనీ విద్యార్థిని విద్యార్థులకు డ్రాయింగ్, వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వ హించారు. ఈ పోటీలకు అఫిషియేటింగ్ జనరల్ మేనేజర్ కె.శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పోటీలను ప్రారంభించారు. విద్యార్థి దశ నుంచే క్రమశిక్షణ అలవరచుకొని మంచి పౌరులుగా ఎదగాలని అఫిషియేటింగ్ జనరల్ మేనేజర్ కె.శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. డీజీఎం పర్సనల్ అధికార ప్రతినిధి జి.రాజేంద్రప్రసాద్, ప్రధానోపాధ్యాయులు సుందర్ రావ్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ శ్రీనివాస్ ఉన్నారు.


విద్యార్థులకు సూచనలు చేస్తున్న జీఎం

15లోగా వ్యవసాయ గణన పూర్తి చేయాలి

నవ తెలంగాణ-పెద్దపల్లి

జిల్లాలో ఆగస్టు 15లోగా వ్యవసాయ గణన పూర్తి చేయాలని ముఖ్య ప్రణాళిక అధికారి గంప రవీందర్ అన్నారు. గురువారం పెద్దపల్లి మండలంలోని రాఘవపూర్ గ్రామంలో రైతు వేదికలో ఏర్పాటు చేసిన 11వ వ్యవసాయ భూమి గణన శిక్షణ తరగతి కార్యక్రమంలో సీపీవో గంప రవీందర్ పాల్గొని అవగాహన కల్పించారు. సీపీవో గంప రవీందర్ మాట్లాడుతూ స్వతంత్ర భారతదేశంలో మొదటిసారి 1970-71 ప్రాంతంలో కమతాల గణన చేసామని, చివరి సారిగా 2015-16 సంవత్సరంలో జరిగిందని, ప్రస్తుతం 2021-22 సంవత్సరానికి ప్రామాణికంగా తీసుకుంటూ కమతాల గణన చేపట్టామని తెలిపారు.

క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో దేశాన్ని కాపాడుకుందాం

- కార్మిక సంఘాల నాయకుల పిలుపు

నవతెలంగాణ-గోదావరిఖని:

క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో దేశాన్ని కాపాడుకుందామని కార్మిక సంఘాల నాయకులు కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర, కార్మిక- ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో గోదావరిఖని మెయిన్ చౌరస్తాలో మహా పడావ్ కార్యక్రమం సీఐటీయూ జిల్లా అధ్యక్షులు వేల్పుల కుమారస్వామి అధ్యక్షతన గురువారం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు పుసాల తిరుపతి, కంది రాజారత్నం, తుమ్మల రాజారెడ్డి,తోట వేణు, తోకల రమేష్, మద్దెల శ్రీనివాస్, ఐ.కష్ణ, ఎస్.రవీందర్‌లు మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వం నరేంద్ర మోడి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్పొరేట్ పెట్టుబడిదారులకు దేశాన్ని అమ్ముతున్నాడని అన్నారు. దేశ సంపదను కొల్లగొట్టి దేశాన్ని లూటీ చేస్తున్నారని అన్నారు. సింగరేణి, ఎన్‌టిపిసి, రైల్వే, విమానాలు, రక్షణ, ఎల్ఐసి, జాతీయ రహదారులను తదితర ప్రభుత్వ రంగ సంస్థలు ఏవి మిగలకుండా చేస్తున్నారని అన్నారు. అధికారంలోకి రాకముందు నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని ఉన్న ఉద్యోగాలు తొలగించారని అన్నారు. కార్మిక చట్టాలను మార్చి 4 లేబర్ కోడ్ లు తీసుకు వచ్చి కార్మికులకు నష్టం కలిగించే పనులు చేస్తున్నారని అన్నారు. పనిగంటలు పెంచినారని అన్నారు. అందులో భాగంగా గత 4 నెలలుగా మణిపూర్ రాష్ట్రంలో రెండు జాతుల మధ్య గొడవలు సష్టించి ఆడవార్ని నగ్నంగా ఊరేగించి,హత్యాచారం చేయించి చంపించారని, ఇందులో బిజెపి దాని మాత సంస్థ ఆర్ఎస్ఎస్ వారు ఉన్నారని అన్నారు. ఇందులో పాల్గొని జయప్రదం చేసిన కార్మిక వర్గానికి విప్లవ అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు డి.కొమురయ్య, బీక్షపతి, మొగిలి, లక్ష్మీ నారాయణ, అరవింద్, సత్యనారాయణ రెడ్డి, ఈ.నరేష్, రాజు తదితరులున్నారు.

మహిళల భద్రతకు రామగుండం కమిషనరేట్ భరోసా

- పోలీస్ కమిషనర్ రెమా రాజేశ్వరీ

నవతెలంగాణ-గోదావరిఖని క్రైం:

మహిళల భద్రతకు రామగుండం కమిషనరేట్ భరోసా కల్పిస్తుందని పోలీస్ కమీషనర్ రెమా రాజేశ్వరీ అన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ముఖ్యంగా మహిళల రక్షణకై రామగుండం కమీషనరేట్ పోలీస్ శాఖ కార్యాలయం ఆవరణలో మహిళలకు అత్యవసర సమయాల్లో, రాత్రి, పగటిపూట ప్రయాణాల్లో ఆటోలు, క్యాబ్లో ప్రయాణించే వారు భద్రతకు భరోసా కల్పించేందుకు ఆధునిక సాంకేతికతను ఉపయోగిస్తూ మీ భద్రతే మా లక్ష్యం అనే నినాదంతో అభయ (సేఫ్ ఆటో) మొబైల్ అప్లికేషన్‌ను రామగుండం సిపి రెమా రాజేశ్వరీ అధికారులతో కలిసి గురువారం ప్రారంభించారు. ఈవిధానం ద్వారా కమిషనరేట్ పరిధిలోని 1000 ఆటోలకు క్యూ ఆర్ కోడ్, యూనిక్ కోడ్ నెంబర్లను ఏర్పాట్లను చేశారు. ఈ సందర్భంగా సిపి రెమా రాజేశ్వరీ మాట్లాడుతూ రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో ప్రయాణికులు ముఖ్యంగా మహిళలు సురక్షితంగా, పూర్తి రక్షణ తో ప్రయాణించేందుకు ఈ యాప్ ను ఆవిష్కరించామని తెలిపారు. మహిళలు ఏ సమయంలోనైనా సురక్షితంగా ప్రయాణించేందుకు ఇది ఉపయోగపడుతుందన్నారు. క్యూఆర్ కోడ్, యూనిక్ నెంబర్ ఇవ్వడం వలన ఉపయోగాలు వివరించారు. కార్యక్రమంలో పెద్దపల్లి డిసిపి వైభవ్ గైక్వాడ్, మంచిర్యాల డిసిపి సుధీర్ కేకన్, అడిషనల్ డిసిపి ఎఆర్ రియాజ్ హుల్ హక్, గోదావరిఖని ఏసీపీ తులా శ్రీనివాసరావు, మంచిర్యాల ఏసిపి తిరుపతిరెడ్డి, జైపూర్ ఎసిపి మోహన్, బెల్లంపల్లి ఏసిపి సదయ్య, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి వెంకటేశ్వర్లు, టాస్క్ ఫోర్ సిఎస్‌సిపి మల్లారెడ్డి ఉన్నారు.


ప్రత్యేక యాప్‌ను పారంభిస్తున్న సీపీ రెమా రాజేశ్వరీ

రామగుండం కమిషనరేట్ నేర సమీక్షాసమావేశం


ప్రశంసా పత్రాలు అందజేస్తున్న సీపీ రెమా రాజేశ్వరీ

నవతెలంగాణ-గోదావరిఖని:

రామగుండం పోలీస్ కమీషనర్ రెమా రాజేశ్వరీ పెద్దపల్లి డిసిపి వైభవ్ గైక్వాడ్, మంచిర్యాల డిసిపి సుధీర్ కేకన్, పోలీసు అధికారులతో కలిసి కమీషనరేట్‌లో గురువారం నేర సమీక్ష నిర్వహించారు. వరదలు సమయంలో ధైర్యంగా విధులు నిర్వహించి, ప్రాణ నష్టం, ఆస్తి నష్టం ఎక్కువ జరగకుండా ప్రజలకు అందుబాటు ఉన్న పెద్దపల్లి డీసీపీ వైభవ్ గైక్వాడ్, మంచిర్యాల డీసీపీ సుదీర్ కేకన్‌లకు రామగుండం పోలీస్ కమీషనర్ రెమా రాజేశ్వరి ప్రశంస పత్రాలు అందజేశారు. అదేవిధంగా అధికారులకు, సిబ్బంది రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో గత నెలలో ఫంక్షనల్ వర్టికల్స్ లో ప్రతిభ కనబరిచిన 9 మంది ఇన్‌స్పెక్టర్స్, 23 మంది ఎస్ఐలు, 5గురు ఎఎస్ఐలు,20 మంది హెడ్ కానిస్టేబుల్స్, 51 మంది కానిస్టేబుల్స్ రివార్డులు, ప్రశంసా పత్రాలను అందజేశారు. అనంతరం నేరాల, వాటిని అరికట్టే చర్యలపై సమీక్షించారు. సమీక్షలో పెద్దపల్లి డిసిపి వైభవ్ గైక్వాడ్, మంచిర్యాల డిసిపి సుధీర్ కేకన్, అడిషనల్ డీసీపీ ఎఆర్ రియాజ్ హుల్ హక్, గోదావరిఖని ఏసీపీ తులా శ్రీనివాసరావు, మంచిర్యాల ఏసిపి తిరుపతిరెడ్డి, జైపూర్ ఎసిపి మోహన్, బెల్లంపల్లి ఏసిపి సదయ్య తదితరులున్నారు.

నగరంలో అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించాలని రామగుండం నూతన కమిషనర్ సుచరణ్‌ను ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ కోరారు. ఇటీవల రామగుండం నూతన కమిషనర్ ఎఫ్ఏసీగా బాధ్యతలు స్వీకరించిన సుచరణ్‌ను ఆయన ఛాంబర్‌లో ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ మర్యాదపూర్వకంగా గురువారం కలిశారు.

లేడీస్ క్లబ్ ఆధ్వర్యంలో ఫ్రెండ్‌షిప్ డే వేడుకలు

నవతెలంగాణ-గోదావరిఖని:

సింగరేణి ఆర్జీ 1 బంగ్లాస్ ఏరియాలోని ఇల్లందు క్లబ్‌లో ఏరియా లేడీస్ క్లబ్ ఆధ్వర్యంలో ఫ్రెండ్ షిప్ డే వేడుకల గురువారం నిర్వహించారు. అలాగే గత నెలలో ఆర్జీ-1 జీఎం కార్యాలయంలో ఫైనాన్స్ ఎజీఎంగా విధులు నిర్వహించి, పదవి విరమణ పొందిన రామకష్ణ సతీమణి అరుణను ఆర్జీ-1 సేవా అధ్యక్షురాలు చింతల లోఇ్మ శ్రీనివాస్, లేడీస్ క్లబ్ సభ్యులు శాలువాతో సత్కరించి, పూలబొకే అందజేసి, తమకున్న ఆత్మీయతను అనుబంధాన్ని చాటుకున్నారు. కార్యక్రమంలో జీఎంల సతీమణులు వేణి, విజయ, పద్మరావు, ప్రియదర్శిని, లేడిస్ క్లబ్ సెక్రటరీ బీ నాసింగ్, జాయింట్ సెక్రటరీ నీరజ, ట్రెజరర్ స్వరూప, సభ్యులు రజిత, శ్రీలత, రజని తదితరులున్నారు.


వేడుకల్లో అధికారుల సతీమణుల

డ్రగ్స్‌తో జీవితాన్ని నాశనం చేసుకోవద్దు

నవతెలంగాణ-గోదావరిఖని క్రైం:

డ్రగ్స్‌కు బానిసయ్యి జీవితాన్ని నాశనం చేసుకోవద్దు మగువ అధ్యక్షురాలు డాక్టర్ లక్ష్మీ వాణి విద్యార్థులకు సూచించారు. గోదావరిఖని కాకతీయ జూనియర్ బాలుర కళాశాలలో మగువ లయన్స్ క్లబ్ తరపున డ్రగ్స్‌తో కలిగే నష్టాలపై గురువారం విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పిఈటి తిరుపతి, ఫిజిక్స్ లెక్చరర్ కుమార్, లయన్స్ క్లబ్ అఫ్ రామగుండం మగువ కార్యదర్శి జి.సునీత, కోశాధికారి ఎ.శశికళ ఉన్నారు.

నియామకం

నవతెలంగాణ-రామగిరి

పెద్దపల్లి జిల్లా బిసి సంక్షేమ సంఘం విద్యార్థి అధ్యక్షుడుగా ఇజ్జగిరి సాకేత్ ని రాష్ట్ర బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు నల్లవెల్లి శంకర్ నియమించారు. ఈ సాకేత్ గురువారం పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధుకర్, మంథని మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజలను కలిశారు

చలో కోరుట్ల పోస్టర్ ఆవిష్కరణ

నవ తెలంగాణ-రామగిరి: ఈనెల 13న రాజ్యాధికార సాధన కోసం పద్మశాలి రాజకీయ యుద్ధభేరి సందర్భంగా జరుగనున్న పద్మశాలి ఆత్మగౌరవ సభకు పద్మశాలి కులభాంధవులు అందరూ వేలాదిగా తరలి రావలని రామగిరి మండలంలోని (రత్నాపూర్) బేగంపేట్ ఎక్స్ రోడ్ లో శ్రీ మార్కండేయ పద్మశాలి సేవ సంఘం ఆధ్వర్యంలో చలో కోరుట్ల పోస్టర్ ఆవిష్కరించారు. శ్రీ మార్కండేయ పద్మశాలి సేవ సంఘం అధ్యక్షులు సదానందం, ప్రధాన కార్యదర్శి డాక్టర్ బొద్దుల జగన్, ఉపాధ్యక్షులు జడల చందర్ పాల్గొన్నారు.


పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

బీజేపీ, బీఆర్ఎస్ ప్రభుత్వాలకు కార్మికులు తగిన బుద్ధి చెప్తారు: మక్కాన్ సింగ్

నవతెలంగాణ-గోదావరిఖని: విజ్ఞులైన కార్మికులు రానున్న ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్ ప్రభుత్వాలకు కార్మికులు తగిన బుద్ధి చెప్తారని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్‌రాజ్‌ఠాకూర్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాల్వ లింగస్వామి ఆధ్వర్యంలో జిడికె 2ఎ గనిపై సింగరేణి కార్మికుల ఆశీర్వాద యాత్రను కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, బీసీ సెల్, ఎస్సీ సెల్, మైనారిటీ సెల్ అధ్యక్షులు, మహిళా, యూత్ కాంగ్రెస్, వివిధ విభాగాల నాయకులున్నారు.

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ముట్టడించిన ముస్లింలు

నవతెలంగాణ-గోదావరిఖని: ఖబరస్థాన్ కు స్థలం కేటాయించాలని డిమాండ్ చేస్తూ ముస్లింలు పెద్ద ఎత్తున పెద్దపల్లి జిల్లా రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ క్యాంపు కార్యాలయాన్ని గురువారం ముట్టడించారు. గతంలో ముస్లింలకు ఖబరస్థాన్ కోసం రామగుండం ఎన్టీపీసీ సమీపంలోని మేడిపల్లి శివారులో ఈ స్థలం కేటాయించారని, అయితే ఈ స్థలం విషయంలో సింగరేణి యాజమాన్యం తమదేనంటూ అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారని ముస్లిం అన్నారు. ఆ స్థలంలోకి ఎవరికీ అనుమతి ఇవ్వడం లేదని ఆరోపిస్తున్నారు.పోలీసులు వచ్చి ముస్లింలకు నచ్చజెప్పి పంపించారు.

సీతారామా సేవా సథన్ ఆధ్వర్యంలో నోట్ బుక్స్ పంపిణీ

నవతెలంగాణ-ముత్తారం: ముత్తారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని విద్యార్థులకు మంథనికి చెందిన సీతారామా సేవా సథన్ వారి ఆధ్వర్యంలో గురువారం నోట్ బుక్స్‌ను పంపిణీ చేశారు. ప్రిన్సిపాల్ షేక్ లయాక్ అలీ, ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ జీఎల్ఎస్ రావు, బన్ని, జయ, రాజేశం, లింగమూర్తి, డాక్టర్ జి.చంద్రమౌళి, జెరూష, రుక్మ, పూర్ణ చందర్, శ్రీనివాస్, రాజనర్సు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

హమాలీల కూలీ రెట్ల పెరుగుదల

నవతెలంగాణ-గోదావరిఖని:

రామగుండం పట్టణ హార్డ్వేర్ షాప్ యజమానులకు, సీఐటీయూ అనుబంధ హమాలి వర్కర్స్ యూనియన్ కు మధ్య జరిగిన చర్చల్లో ప్రస్తుతం ఉన్న రేట్లపై 20 నుండి 23 శాతం పెంపుదల జరిగింది. జడ్చర్లలో సిఐటియు జిల్లా కోశాధికారి ఎం.రామాచారి, సిఐటియు ఏరియా కన్వీనర్ గీట్ల లక్ష్మారెడ్డి, తుంగపిండి మల్లేష్, గుండు కనకయ్య, గౌడక్కగారి శ్రీనివాస్ మజిలీ ఎల్లయ్య పాల్గొన్నారు.

ఎల్లప్పుడూ కార్మికుల పక్షాన బీఎంఎస్

నవతెలంగాణ-గోదావరిఖని:

ఎల్లప్పుడూ కార్మికుల పక్షాన బీఎంఎస్ ఉంటుందని సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కాంట్రాక్టు కార్మికుల హై పవర్ కమిటీ సమావేశం 9 ఆగష్టు 2023న కలకత్తాలో సీఐఎల్ డైరెక్టర్ పర్సనల్ వినయ్ రంజన్ అధ్యక్షతన కోల్ ఇండియా, సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల హై పవర్ కమిటీ వేతన సమావేశం జరిగిందని తెలిపారు. సమావేశంలో బిఎంఎస్ తరపున దిలీప్ సత్ పుతే పాల్గొని పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ కూడా హైపవర్ కమిటీ వేతనాలు చెల్లించాలని సిఫారసు చేసిందన్నారు. సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులందరూ కూడా బిఎంఎస్ కషిని ఆదరించాలని

సింగరేణి కార్మికులకు బిజెపి వ్యతిరేకం కాదు

నవతెలంగాణ-గోదావరిఖని:

సింగరేణి కార్మికులకు బిజెపి వ్యతిరేకం కాదని మాజీ ఎమ్మెల్యే, మాజీ ఆర్టీసీ చైర్మన్ సోమారపు సత్యనారాయణ అన్నారు. మాజీ ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణ గురువారం బాయిబాట కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆర్జీ 1 పరిధిలోని జిడికె 1వ గని, ఏరియా వర్క్‌షాప్‌లో కార్మికులను కలిసి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో నాయకులు ములుగూరు వీరన్న, సారంగపాణి, పిడుగు క్రిష్ణ, సోమారపు లావణ్య అరుణ్ కుమార్, కోదాటి ప్రవీణ్, పత్తి సంజీవ్, డేవిడ్ రాజు, మంచికట్ల బిక్షపతి, సాగి కిషన్ రావు, బద్రి దేవేందర్, కొమ్ము శ్రీనివాస్ ఉన్నారు.

వైన్‌షాప్ టెండర్ల పై అవగాహనా సదస్సు

నవతెలంగాణ- పెద్దపల్లి టౌన్

రాష్ట్రంలో నిర్వహించబడుతున్న మద్యం దుకాణాల టెండర్ల గురించి అవగాహన సదస్సు పెద్దపల్లిలోని అకేషన్ రెస్టారెంట్ లో శుక్రవారం నిర్వహించబోతున్నట్లు పెద్దపల్లి ఎక్సైజ్ సీఐ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల రైస్ మిల్లర్లు, ఇటుక బట్టీల యజమానులు, వస్త్ర వ్యాపారులు, సాఫ్ట్వేర్ ఇంజనీర్లు, బ్యాంకర్లు, డాక్టర్లు, ఇంజనీర్లు, సివిల్ కాంట్రాక్టర్లు, సింగరేణి కాంట్రాక్టర్లు, ఎన్టీపీసీ కాంట్రాక్టర్లు, పెట్రోల్ పంపు ఓనర్లు, ఫంక్షన్ హాల్ ఓనర్లు, ఇతర వ్యాపారస్తులు, ఆసక్తిగల ప్రజలు హాజరై తమ సందేహాలు తెలుసుకోవచ్చన్నారు.

దరఖాస్తు గడువు పెంచాలని మహిళా కార్పొరేటర్ ధర్నా

నవతెలంగాణ-గోదావరిఖని:

గహలక్ష్మి పథకం దరఖాస్తు గడువును పెంచాలని, అర్హులైన పేద వారం దరికీ గహలక్ష్మి పథకం అమలు చేయాలని రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ గేటు ఎదుట స్థానిక బీజేపీ మహిళా కార్పొరేటర్ కౌశిక లత ఆధ్వర్యంలో ధర్నా చేసి, అనంతరం మున్సిపల్ కమిషనర్‌కి వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు పున్నం శశికుమార్, దారంగుల కుమార్, గంగా ప్రసాద్ సడవేణి రాజు, మేకల శ్రీనివాస్, మేకల మల్లేష్, కందుకూరి రాజు తదితరులున్నారు.


ధర్నా చేస్తున్న మహిళా కార్పొరేటర్

'ప్రస్తుత మన గుండెలను మండిస్తున్న మణిపూర్ ఘటన చాలా అంశాలను చర్చకి తెచ్చింది. అందులో ముఖ్యమైనది పాలక వర్గాలకి ఉన్న బహుముఖ ప్రయోజనాలను తెలియజేస్తుంది. రాజకీయాల కోసం ఆర్థిక వనరులు, ఆర్థిక ప్రయోజనాల కోసం రాజకీయాలు పెనవేసుకున్నాయి. మతతత్వ ప్రభుత్వం చేతిలో మతమనేది ఎలానూ ప్రజల భావోద్వేగాలను రెచ్చగొట్టగలిగిన బలమైన ఆయుధం. వీటన్నిటినీ అమలు చేయడానికి యుద్ధభూములు కావాలి. అందుకోసం పితృస్వామిక సమాజం స్త్రీల శరీరాల మీద పురుషులకి ఇచ్చిన హక్కులు పని సులువు చేస్తాయి. స్త్రీ, పురుష సమానత్వం సరే, నైతికత సరే, పాతకాలంలో ప్రజలు పాటించిన పాపభీతి అనేది కూడా లేకుండా స్త్రీల శరీరాల మీదుగా రాజకీయ, ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక రంగాల్లో ఆధిపత్య పోరు సాగుతోంది. ఇక ఇపుడు భయమల్లా ఈ నగ్నత అలవాటుగా మారుతుందేమోనని. అందుకే ఇలాంటి ఘటనలను ఐక్యంగా తిప్పికొడదాం' అంటున్న కొందరు రచయిత్రుల మనోభావాలు నేటి మానవిలో...



నిద్ర నటిస్తున్నాడు

మన దేశాధినేత సెక్యులర్ దేశమైన భారత దేశాన్ని హిందూదేశంగా మార్చాలన్న కుతంత్రంతో వర్గాలలో వైషమ్యాలను సృష్టిస్తున్నాడు. స్త్రీలపై పాశవికంగా అ(హ)త్యాచారాలు చేయడానికి కారణ మౌతూ ఏమీ తెలియనట్లు నిద్ర నటిస్తున్నాడు. యూనిఫాం సివిల్ కోడ్‌కు కంకణం కట్టుకుని, బీజేపీ పాలిత రాష్ట్రాలు నేరాలు ఘోరాలు చేస్తూ, పోలీస్ స్టేషన్ల ఆయుధాలను చేజిక్కించుకుంటున్నా నిస్సిగ్గుగా మౌనం వహించడం హేయమైన చర్య. సుప్రీంకోర్టు, ప్రపంచమంతా ఈ చర్యను గర్హిస్తున్నది. ఇప్పటికైనా 'మతములన్నియు మాసిపోవును, జ్ఞానమొక్కటి నిలిచి వెలుగును' అని గుర్తించి మణిపూర్లో ముందు ముఖ్యమంత్రిని బర్తరఫ్ చేసి, రాష్ట్రపతి పాలన విధించాలె. నిష్పక్షపాతంగా బాధ్యతను నిర్వర్తిస్తాను అన్న ప్రమాణ స్వీకారం మాటలను గుర్తు తెచ్చుకుని అక్కడి సమస్యలకు పరిష్కారం చూపాల్సిన బాధ్యత ప్రధానికి ఉంది. లేదంటే తనైనా రాజీనామా చేయాలి.

- తిరునగరి దేవకీదేవి

ప్రభుత్వాల ఏకతా యజ్ఞంలో భాగం

పచ్చని కొండల కింద ఉన్న ఔషధ, ఖనిజ సంపదలపై ఆధిపత్యానికి యుద్ధభూమిగా మారింది మణిపూర్. కొత్తగా గిరిజన హోదా వచ్చిన మెజారిటీ మెయితీలకు, మైనారిటీ కుకీ తదితర గిరిజనులకు మధ్య ప్రయోజనాలకు, అస్తిత్వానికి మధ్య అగ్గి పుట్టించి, ఊళ్లకు ఊళ్లను కాలబెట్టటం, ఇళ్లను, ప్రార్థనా స్థలాలను, చరిత్ర గుర్తులను ధ్వంసం చేయటం, మనుషులను చంపటం, స్త్రీలను నగ్నంగా మార్చి, పరిగెత్తించి వెంటాడి, వేధించి, హింసించి అత్యాచారం చేసి, చంపటమూ ప్రభుత్వాల ఏకతా యజ్ఞంలో భాగం. ఇలాంటివి వంద జరిగాయని మణిపూర్ ముఖ్యమంత్రి యథాలాపంగా చెప్పటం గుర్తు పెట్టుకోవాలి. ఈ ఘర్షణలలో ఆత్మగౌరవాన్నే కాదు, కుటుంబాలను కోల్పోయిన కుకీ గిరిజన స్త్రీలందరి దుఃఖం మనదే. వాళ్ళకోసం రచన అవుదాం. వనరుల ఆధిపత్యం కోసం మెయితీలను రెచ్చగొట్టి, మెయితీ స్త్రీలను కుకీ స్త్రీలపై అత్యాచారాలకు ప్రోత్సాహకులుగా మార్చిన కార్పొరేట్ ఫాసిజం గురించి కూడా ఆలోచిద్దాం.

- కాత్యాయనీ విద్మహే

ఫాసిజం ఎవ్వరినీ వదలదు

రాజకీయ ఎత్తుగడలలో భాగంగా నాటి ద్రౌపది నుండి నేటివరకూ అందరి ప్రతాపాలు మహిళల మీదనే. జరిగిన ఘోరంలో తక్కిన సమాజం పాత్ర ఏమిటి? 78 మంది మహిళా పార్లమెంట్ సభ్యులు, 11 మంది కేంద్ర మంత్రులు, జాతీయ, రాష్ట్ర మహిళా కమిషన్లు, మానవ హక్కుల కమిషన్లు, రాష్ట్ర అసెంబ్లీ మహిళలు, రాష్ట్రమంత్రులు, 11569 మంది మహిళ ఐఏఎస్‌లు, ఇలా అన్నిరంగాలలో సాధికారత సంధించిన మహిళలున్నారు. వీళ్ళు తక్కిన మహిళల పట్ల ఎంత బాధ్యతగా ఉన్నారు? ఈరోజు మణిపూర్లోని మహిళలు మైనారిటీలు కదాని మిన్నకుంటే రేపు ఫాసిజం ఎవ్వరినీ వదలదన్న విషయం తెలుసుకోవాలి. రైతు సమస్యల పట్ల, నిర్భయ పట్ల వచ్చిన స్వచ్ఛంద ప్రజా విప్లవం నేడు ఎందుకు మౌనంగా ఉంది. అధికార పక్షమే చేస్తున్న దమన కాండకు ఎవ్వరూ పెదవి విప్పలేక పోతున్నామా, భయపడుతున్నామా, మణిపూర్‌తో మనకేమిటి అనుకుంటున్నామా అందరం ప్రశ్నించుకోవాలి.

- పి. రాజ్యలక్ష్మి

ఈ హింస ఏమిటి?

ఎన్ని మతాలవారినైనా, ఎన్ని కులాలవారినైనా, వర్గ, వర్ణ విచక్షణ లేకుండా కలుపుకుని కడుపులో పెట్టుకుని ఆదరిస్తామని చెప్పే భారతదేశంలోనే ఈ ఘోర సంఘటన జరిగిందా? అందరూ సమానమనే కదా ఓట్లడిగే ముందు నాయకులు వాగ్దానం చేసింది. మరి ఈ హింస ఏమిటి? భయానక వాతావరణంలో స్త్రీల ఆర్తనాదాలతో, ఆక్రందనలతో ఆ ఊరేగింపులేమిటి? పాలించే నాయకులే మయ్యారు? రక్షించే ఖాకీలు భక్షకులయ్యారా? ఆ అభాగ్యులను అవకాశం ఉండీ ఆదుకోనివారూ, పదవులలో సురక్షితంగా కూర్చున్న వారూ, ఈ దారుణ మారణకాండలో ప్రత్యక్షంగా, పరోక్షంగా సంబంధం ఉన్నవాళ్ళందరూ శిక్షార్హులే. ఇలాంటి వికృత సంఘటనలకు అడ్డుకట్ట కట్టాల్సిందే.

- అమరజ్యోతి

ఈ నగ్నత అలవాటు కానుందా?!

కలిసి కట్టుగా ఎదుర్కొందాం

'జాతికి గ్రహణం పట్టిన వేళ, మాతృభూమి మొర పెట్టిన వేళ' అని కవి వాపోయినట్లుగా నేటి అరాచకాల అత్యాచారాల భారతం కల్లోల పరుస్తుండటం పెను విషాదం. రాజకీయాలు, మతం జతకట్టి ఆదివాసీ, దళిత, మైనారిటీ సమూహాలపై చేస్తున్న దాడులు, లౌకిక ప్రజాస్వామ్య వాదులపై బెదిరింపులు, నిర్బంధాలు పతనమైన సాంస్కృతిక విలువల శిథిలావస్థను చూపుతు న్నాయి. భరతమాతకు వారసులైన మహిళలను అవమానించడం, హింసించడమే మతధర్మం, దేశభక్తి, అసలు రాజకీయమని పాలకులు పెద్దలు నిరూపించదల్చుకుంటె అదే పెద్ద సంక్షోభం. కలిసికట్టుగా ఎదుర్కొందాం మనమందరం.

- అనిశెట్టి రజిత

దాడి జరిగేది ముందు స్త్రీపైనే

మనకి మణిపూర్ ఉదంతం కొత్తా కాదు. రేపు జరగదు అన్న నమ్మకమూ లేదు. ఏ సమూహంలో అయినా దాడి జరిగేది ముందు స్త్రీ పైనే. స్త్రీని గౌరవించ మని పదేపదే చెప్పేది ఈ దేశమే, దాడి చేసేదీ ఈ దేశమే. అయితే ఏ స్త్రీని దెబ్బ కొడుతుంది? ఏ స్త్రీ దాడికి గురవుతూనే ఉంది? ఏ స్త్రీ నిరాకరణకి లోనవుతూనే ఉంది? అన్న ప్రశ్నలు వేసుకున్నప్పుడు ఏ స్త్రీలు క్షేమంగా ఉన్నారో తెలుస్తుంది. నిమ్న జాతి స్త్రీలపై హింసను ఆపండి అని ఎవరిని బతిమిలాడితే ఈ ఘోరాలు ఆగుతాయో!

- మానస ఎండ్లూరి

రేపు మన వరకు రావొచ్చు

భారతదేశ ప్రథమ పౌరురాలు ఒక గిరిజన మహిళ. గిరిజన స్త్రీల మాన ప్రాణాల మీద అమానుష కరంగా హత్యాచారాలు నోరు మెదపక పోవడం దుర దృష్టకరం. గిరిజన స్త్రీలపైన సాముహిక అత్యా చారాలు, హత్యలు జరగ డానికి కారణం జాతి, కుల, మత, లింగ, వివ క్షత. వీటి వల్ల హింసకు గురవ్వడం ఒక ఎత్తు అయితే, వనరుల కోసం జరిగే హింస మరొక ఎత్తు. ఇక్కడ వేటాడబడేది, బలయ్యేది, బాధితులుగా మిగిలేది కేవలం స్త్రీలు మాత్రమే. నిన్న గుజరాత్, రాజస్థాన్, చత్తీస్ గడ్‌లలో, ఈ రోజు మణిపూర్లో, రేపు మన వరకు కూడా వ్యాపించే ప్రమాదమున్నది. ఈ మారణ హోమాలను సృష్టించి, మతోన్మాదులను, నర హంతకులను పెంచి పోషిస్తున్నది ఎవరు? పాలకులు కాదా. పైకి మాత్రం 'బేటీ బచావో బేటీ - బేటీ పడావో' వంటి అమలు చేయని నినాదాలు బాగా ఇస్తారు.

- లావుడ్య సుజాత



ప్రజలను వంచిస్తూనే ఉన్నారు

మణిపూర్లో మహిళలపై అఘాయిత్యాలు, సామూహిక లైంగికదాడులు చేస్తున్నా అధికార యంత్రాంగం ఎలాంటి చర్యలు తీసుకోలేదు. అయితే ఇది కొత్తగా జరిగినది కాదు. అమృతోత్సవం జరుపుకుంటున్న దేశంలో ఏదో ఒక ఆరని చిచ్చు రగులుకుంటూనే ఉంది. సమాజంలో ఎక్కడ ఏ ఘర్షణ జరిగినా బలయ్యేది ప్రధానంగా మహిళే. ఒక వర్గాన్ని అవమానించాల్సి వచ్చినప్పుడల్లా మరో వర్గం మహిళ వివస్త్ర కావాల్సిందేనా? కులాన్నో మతాన్నో తాడుగా పేని మెడకి తగిలించి దేశమంతా ప్రదర్శించి భయభ్రాంతులను చేయాల్సిందేనా? ఇక్కడ స్త్రీలు పూజింపబడతారని భుజాలు చరుచుకుంటునే ఉన్నాం. స్త్రీని పూజించనక్కర్లేదు, ఒక మనిషిగా చూడండి. స్వార్థంతో ఈ తరహా విద్వేషాలను రగిలించి ప్రజల్ని రక్షిస్తామని మోసగించకండి. ఎప్పటికప్పుడు ప్రజలను వంచిస్తూనే ఉన్నారు. మహిళలకు రక్షణగా ఏ చట్టాలూ, న్యాయాలూ నిలబడడం లేదు.

- శీలా సుభద్రాదేవి

సిగ్గుమాలిన సంఘటన

సమాజంలో నిరంతరం దళితులు, మైనారిటీలు, ఆదివాసీలపై, స్త్రీలపై జరుగుతున్న దాడులు, అత్యాచారాలు, వేధింపులు, అవమానాలకు అంతే లేకుండా పోయింది. అట్లాంటి అతి దారుణమైన సంఘటనయే మణిపూర్‌లో జరిగింది. ముగ్గురు మహిళలను నగ్నంగా ప్రదర్శించి, వారిలో ఒక మహిళపై అత్యాచారం చేసి వాళ్ళను, వాళ్ళ కుటుంబాలను శారీరకంగా, మానసికంగా హింస కు గురి చేశారు. స్త్రీలు భరతమాత ప్రతినిధుల నడం ఉట్టి మాటల్లోనే అనడానికి ఈ సిగ్గుమాలిన సంఘటనలే నిదర్శనం. పేరుకేనా లౌకికరాజ్యం, ప్రజాస్వామ్యం, సమాన హక్కులు, దేశభక్తి. మణిపూర్‌తో సహా అంతటా పీడిత వర్గాలపై జరుగుతున్న అఘాయిత్యాలు, అన్యాయాలను ప్రశ్నించడం, సంఘటితమై ఖండించడం మనందరి కనీస బాధ్యత.

- డా. కొమర్రాజు రామలక్ష్మి

ఒక విరోధాభాస

మండుతున్న మణిపూర్లో మానవ హక్కులు మంట గలిపి మైనారిటీలు, స్త్రీలు, పిల్లల మీద అమానవీయమైన దాడులను ఖండిస్తున్నాను. నిన్న గుజరాత్ నేడు మణిపూర్. మనం ఇలాగే మౌనం వహిస్తే రేపు మరొకరు. వీటికి రాజకీయ నాయకులు, పోలీసుల మౌనం శోచనీయం. మూకుమ్మడిగా మతోన్మాదంతో స్త్రీల మీద దాడులకు, అత్యాచారాలకి దిగుతున్నారు. అటు మణిపూర్ రాష్ట్ర ముఖ్యమంత్రి, హోంమంత్రిగానీ ఇటు రాష్ట్రపతి, ఇతర కేంద్ర ప్రభుత్వం నోరు మెదపక పోవడం బాధాకరం. ఒక గిరిజన మహిళ రాష్ట్రపతిగా వున్న దేశంలో గిరిజన స్త్రీలనే ఇలా నగ్నంగా ఊరేగించడం ఒక విరోధాభాస.

- డి. లక్ష్మీ సుహాసిని

సేకరణ: కె. ఎన్. మల్లీశ్వరి
ప్రజాస్వామిక రచయిత్రుల వేదిక

నెరవేరిన ప్రతిపక్షాల లక్ష్యం

(మొదటిపేజీ తరువాయి)

నిర్వహించిన స్పీకర్ సభను మధ్యాహ్నం 12 గంటలకు వాయిదా వేశారు. అంతరం ప్రారంభమైన సభలో అవిశ్వాస తీర్మానంపై చర్చ కొనసాగింది. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సహా పలువురు అధికార,ప్రతిపక్ష సభ్యులు మాట్లాడిన తరువాత ప్రధాని మోడీ సమాధానం ఇచ్చారు. అనంతరం మూజువాణి ఓటుతో అవిశ్వాస తీర్మానాన్ని తిరస్కరించారు.

ప్రతిపక్ష ఎంపీల వాకౌట్

అవిశ్వాస తీర్మానంపై ప్రధాని మంత్రి నరేంద్ర మోడీ సమాధానం ఇచ్చినప్పుడు ప్రతిపక్షాలు వాకౌట్ చేసి నిరసన తెలిపాయి.. గురువారం ప్రతిపక్ష ఎంపీలు లోక్‌సభ నుంచి రెండు సార్లు వాకౌట్ చేశారు. తొలుత కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మాట్లాడుతుండగా ప్రతిపక్ష ఎంపీలు లోక్‌సభ నుంచి వాకౌట్ చేయగా, తరువాత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సమాధానం ఇచ్చిప్పుడు వాకౌట్ చేసి నిరసన తెలిపారు.

చర్చలో పాల్గొనని టీడీపీ

అవిశ్వాస తీర్మానంపై జరిగిన చర్చలో టీడీపీ మినహా అన్ని పార్టీలు పాల్గొన్నాయి. ప్రధాని మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ ఎంపీ గౌరవ్ గొగోయ్ ప్రతిపాదించిన ఈ అవిశ్వాస తీర్మానంపై మూడు రోజుల పాటు జరిగిన చర్చలో టీడీపీ నుంచి ఒక్కరూ కూడా మాట్లాడలేదు. ఒక్కొక్క ఎంపీ ఉన్న పార్టీల సభ్యులు కూడా చర్చలో పాల్గొన్నారు. కానీ ముగ్గురు సభ్యులున్న టీడీపీ నుంచి చర్చలో ఎవ్వరూ పాల్గొలేదు. ఇటీవల లోక్‌సభ, రాజ్యసభల్లో కీలకమైన ఢిల్లీ పౌర సేవల బిల్లుపై జరిగిన చర్చలో కూడా టీడీపీ నుంచి ఎవరూ పాల్గొనలేదు.

కాగా అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టిన కాంగ్రెస్ ఎంపీ గౌరవ్ గొగొయ్ మీడియాతో మాట్లాడుతూ..తాము మణిపూర్ కు న్యాయం చేయాలనే డిమాండ్‌తో పాటు ప్రదాని మోడీని సభ రప్పించటానికే ఈ అవిశ్వాసం తీర్మానాన్ని ప్రవేశపెట్టినట్టు తెలిపారు.

వీఆర్‌ఏల సర్దుబాటు నిలిపివేత

(మొదటిపేజీ తరువాయి)

పలువురు వీఆర్‌ఎలు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. గురువారం హైకోర్టులో విచారణ జరిగింది. పిటిషనర్ల వాదనతో ప్రాథమికంగా ఏకీభవించిన హైకోర్టు జీవోలను సస్పెండ్ చేస్తూ జులై 24కి ముందు స్థితిని కొనసాగించాలని ఆదేశించింది. ముఖ్యమంత్రి కేసీఆర్, ఎన్నికల కమిషన్‌ను ప్రతివాదుల జాబితా నుంచి తొలగించాలని పిటిషనర్లను హైకోర్టు ఆదేశించింది. పూర్తి వివరాలతో కౌంటర్లు దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ తదుపరి విచారణను నాలుగు వారాలకు వాయిదా వేసింది.

ఎందుకింత కక్ష?

(మొదటిపేజీ తరువాయి)

చేశారు. దాడులు జరుగుతున్నంత కాలం పుర్కాయస్థ, గీతా హరిహరన్‌లను గృహనిర్బంధంలోనే ఉంచారు. బయటికి వెళ్లేందుకు అనుమతి నిరాకరించారు. కనీసం ఫోన్‌ను ఉపయోగించేందుకు కూడా అనుమతించలేదు.

విదేశీ నిధులు, మనీ లాండరింగ్ ఆరోపణలపై దాడులు జరిగాయంటూ ఈడీ అధికారులను ఉటంకిస్తూ మీడియాలో వార్తలు వచ్చాయి. అయితే తమపై వచ్చిన ఆరోపణలను న్యూస్‌క్లిక్ తోసిపుచ్చింది. అవి నిరాధారమైన ఆరోపణలని, ప్రజలను తప్పుదోవ పట్టించేలా ఉన్నాయని తెలిపింది. ఎడిటర్స్ గిల్డ్, కమిటీ టూ ప్రొటెక్ట్ జర్నలిస్ట్స్ (సీపీజే), ప్రెస్ క్లబ్ ఆఫ్ ఇండియా (పీసీఐ) తదితర సంస్థలు, ప్రజాస్వామ్య వాదులు ఆ దాడులను తీవ్రంగా ఖండించారు. అయినా కుక్క తోక వంకర అన్న సామెతను నిజం చేస్తూ ఇప్పుడు మరోసారి దాడులకు తెగబడ్డారు.

ఏం చేస్తోంది?

అసలు న్యూస్‌క్లిక్ పోర్టల్ మీద ఎందుకింత కక్ష? ఎందుకంటే వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా రైతులు జరిపిన ఆందోళనలపై ఆ పోర్టల్ పలు కథనాలు ప్రచురించింది. దాని నివేదికలు, విశ్లేషణాత్మక వీడియోలు లక్షలాది మంది పాఠకులను కదిలించాయి. ఇది సహజంగానే ప్రభుత్వానికి కంటగింపుగా మారింది. న్యూస్‌క్లిక్ పోర్టల్ భావ ప్రకటనా స్వేచ్ఛకు పెద్దపీట వేస్తోంది. ప్రజల హక్కుల పరిరక్షణ కోసం ఉద్యమిస్తోంది. ప్రభుత్వంపై విమర్శనాత్మక కథనాలు ప్రచురించేందుకు ప్రధాన స్రవంతి మీడియా వెనుకాడుతుంటే న్యూస్‌క్లిక్ వంటి స్వతంత్ర సంస్థలు వాస్తవాలను వెలుగులోకి తెస్తున్నాయి. ప్రభుత్వ దుర్నీతిని ఎండగడుతున్నాయి.

ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పాఠకులకు చేరవేస్తున్నాయి. అందుకే న్యూస్‌క్లిక్‌పై మోడీ ప్రభుత్వం కన్నెర్ర చేస్తోంది. ఆర్థిక అవకతవకలకు పాల్పడిందంటూ తప్పుడు ఆరోపణలతో వేధింపులకు పాల్పడుతోంది. సామాజిక కార్యకర్త తీస్తా సెతల్వాడ్‌ను ఎలా వేధించారో, అమ్నెస్టీ ఇంటర్నేషనల్ సంస్థ ప్రతిష్ఠను దెబ్బ తీసేందుకు ఈడీ, ఇతర సంస్థలను ఎలా ప్రయోగించారో అందరికీ తెలిసిందే. చివరికి అమ్నెస్టీ మన దేశంలో తన దుకాణాన్ని మూసేసింది. ఇప్పుడు న్యూస్‌క్లిక్‌ను కూడా అణగదొక్కాలని ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది. క్షేత్రస్థాయిలో జరుగుతున్న అకృత్యాలు, అరాచకాలను ప్రధాన మీడియా దాచి పెడుతుంటే న్యూస్‌క్లిక్ మాత్రం నిర్భయంగా సమాజానికి చేరవేస్తోంది.

పించన్ నిధులు ప్రచారానికి!

(మొదటిపేజీ తరువాయి)

సమాచారం, విద్య, కమ్యూనికేషన్ కార్యకలాపాల కోసం కేటాయించిన రూ.2.83 కోట్లను మంత్రిత్వ శాఖలోని ఇతర పథకాలకు మళ్లించడంతో ఆయా కార్యకలాపాలపై లబ్దిదారులకు అవగాహన కల్పించలేకపోయారు.

ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్, ఒడిశా, జమ్మూకాశ్మీర్, బీహార్, గోవా రాష్ట్రాలకు అదనంగా రూ.57.45 కోట్లను మళ్లించారని కూడా కాగ్ తెలిపింది. ఉదాహరణకు ఐజీఎన్‌ఓఏపీఈఎస్ కింద రూ.42.93 కోట్ల కేంద్ర, రాష్ట్రాల వాటాను 2018-19లో ఐజీఎన్‌డీపీఎస్ కింద పింఛన్ల చెల్లింపుల కోసం బీహార్‌కు మళ్లించారు. అదే విధంగా రాజస్థాన్‌లో జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద 12,347 లబ్దిదారులకు సంబంధించిన నిధులను దారిద్ర్యరేఖకు దిగువనున్న వారు, ఆస్థా కార్డుదారుల ఎల్ఐసీ బీమా ప్రీమియంల చెల్లింపుల కోసం వినియోగించారు.

ఆయుష్మాన్ భారత్‌లో...

తమిళనాడులో ఆయుష్మాన్ భారత్-పీఎం జన్ ఆరోగ్య యోజన (ఎబీ-పీఎంజేఏవై) పథకం కింద నమోదైన 1,285 మంది లబ్దిదారులను '000000000000' ఆధార్ నెంబర్‌తో అనుసంధానం చేశారన్న విషయం మీకు తెలుసా? పోనీ ఈ పథకంలో చేర్చిన 43,187 కుటుంబాలలో సభ్యుల సంఖ్య 11 నుండి 200 వరకూ ఉన్న విషయమైనా తెలుసా? పార్లమెంటుకు సమర్పించిన నివేదికలో కాగ్ ఈ కుటుంబాల సమాచారాన్ని విశ్లేషించగా అసలు విషయం బయటపడింది. 'కుటుంబంలో ఇలా అవాస్తవ సంఖ్యలో సభ్యులు ఉండడాన్ని గమనిస్తే లబ్దిదారుల నమోదు ప్రక్రియలో సరైన పద్ధతులు పాటించలేదని అర్థమవుతుంది. అదీకాక మార్గదర్శకాలలో కుటుంబానికి స్పష్టమైన నిర్వచనం ఇవ్వకపోవడాన్ని కూడా లబ్దిదారులు అవకాశంగా తీసుకున్నారు' అని కాగ్ తెలిపింది. మరీ ఆశ్చర్యకరమైన విషయమేమంటే ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ చనిపోయిన రోగి, అదే సమయంలో వేర్వేరు ఆస్పత్రులలో చేరాడు. ఇది ఎలా సాధ్యం? పైగా ఓ ఆస్పత్రిలో పడకల సంఖ్య కంటే చేరిన రోగుల సంఖ్యే ఎక్కువగా నమోదైంది.

లబ్దిదారుల నమోదులో పొరబాటు జరిగిన మాట నిజమేనని జాతీయ ఆరోగ్య సంస్థ అంగీకరించింది. సమాచారంలో వ్యత్యాసాలను ఎప్పటికప్పుడు రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల దృష్టికి తెచ్చామని తెలిపింది. అయితే ప్రజారోగ్యం అనేది రాష్ట్రానికి సంబంధించిన అంశం కాబట్టి అంతిమ నిర్ణయం తీసుకునేది వారేనని స్పష్టం చేసింది. లబ్దిదారుల ఎంపిక కోసం రాష్ట్రాలు తమ సొంత ఐటీ వేదికలను ఉపయోగించుకుంటాయని చెప్పింది.

ఇదిలావుంటే ఏడున్నర లక్షల మంది లబ్దిదారులను ఒకే ఫోన్ నెంబర్ '9999999999'తో అనుసంధానం చేశారు. పైగా దానిలో పది అంకెలు ఉన్నాయి. దీనికి ఆరోగ్య సంస్థ వివరణ ఇస్తూ పథకం ప్రారంభంలో లబ్దిదారులను గుర్తించే సమయంలో మొబైల్ నెంబర్ ఇవ్వడాన్ని తప్పనిసరి చేయలేదని, దీంతో క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపే వారు పది అంకెల నెంబరును నమోదు చేశారని తెలిపింది.

అర్వింద్‌వి దిగజారుడు మాటలు

(మొదటిపేజీ తరువాయి)

చైర్మెన్ బాజిరెడ్డి గోవర్ధన్, మాజీ ఎమ్మెల్సీ గంగాధర్‌గౌడ్‌లతో కలిసి హైదరాబాద్‌లోని బీఆర్ఎస్ఎల్పీ కార్యాలయంలో గురువారం ఆమె విలేకరుల సమావేశం నిర్వహించారు. తాను నిజామాబాద్ ఎంపీగానే పోటీ చేసి గెలుస్తానని కవిత ధీమా వ్యక్తంచేశారు. నిజామాబాద్ నుంచి కోరుట్లకు పారిపోతున్నాడనీ, కోరుట్ల ఎమ్మెల్యేగా పోటీచేస్తానని అందుకే అంటున్నారని ఎద్దేవా చేశారు. కాళేశ్వరంపై బీజేపీ ఎంపీ తప్పుడు ప్రచారం చేశారని, దీనిపై తమ పార్టీ ఎంపీలు సభాహక్కుల ఉల్లంఘన నోటీసు ఇచ్చారని గుర్తుచేశారు. బండి సంజయ్‌కు ఎక్కడ ఏం మాట్లాడాలో తెలియదన్నారు. 24 గంటల కరెంటు లేదంటున్న ఆయన కరీంనగర్ బీజేపీ ఆఫీస్ కరెంటు స్విచ్‌లో వేలు పెట్టి చూడాలని చురకలంటించారు. సీఎంకు సవాల్ విసిరే స్థాయి అర్వింద్‌కు లేదన్నారు. ఎమ్మెల్యేలు బాజిరెడ్డి గోవర్ధన్, గణేష్‌బిగాల మాట్లాడుతూ పదేండ్ల కింద నిజామాబాద్ జిల్లా ఎట్లుందో ఇప్పుడు ఎలా ఉందో ప్రజలందరికీ తెలుసన్నారు. అర్వింద్ ఎంపీగా గెలవడంతో నిజామాబాద్ ఇరవై ఏండ్లు వెనక్కి పోయిందన్నారు. ఈ సారి ఆయనకు డిపాజిట్ కూడా దక్కదన్నారు. చిల్లర రాజకీయాలు మానుకోవాలని కోరారు. నోరు అదుపులో పెట్టుకోవాలని ఒళ్ళు దగ్గర పెట్టుకోవాలని హెచ్చరించారు.

బుద్వేల్ భూముల వేలంలో ఆదాయం రూ.3625.73 కోట్లు

(మొదటిపేజీ తరువాయి)

వేయగా.. ప్రభుత్వానికి రూ.3,625.73 కోట్ల ఆదాయం చేకూరింది. ఎకరం ధర అత్యధికంగా రూ.41.25 కోట్లు పలకగా, అత్యల్పంగా రూ.33.25 కోట్లు పలికింది.

రాజేంద్రనగర్‌లోని బుద్వేల్‌లో ఔటర్ రింగ్ రోడ్డు పక్కన 100 ఎకరాల్లో 14 భారీ ప్లాట్లను హెచ్ఎండీఏ అభివృద్ధి చేసింది. ఎకరం భూమి కనీస నిర్దేశిత ధర రూ.20 కోట్లుగా నిర్ణయించింది. ఈ లెక్కన 100 ఎకరాలకు రూ.2 వేల కోట్ల ఆదాయం వస్తుందని అంచనా వేసింది. కానీ ప్రభుత్వ అంచనాలకు మించి ధర పలికింది. భూములపై హైకోర్టులో విచారణ సందర్భంగా హెచ్ఎండీఏ అడ్వకేట్స్ పూర్తి రికార్డులను కోర్టుకు అందజేసి వాదనలు వినిపించారు.

దీంతో ఈ భూముల వేలంపై స్టే ఇచ్చే ందుకు హైకోర్టు నిరాకరించింది. పెద్ద సంఖ్యలో కొనుగోలుదారులు వేలం లో పాల్గొని విజయవంతం చేశారని హెచ్ఎండీఏ అధికారులు తెలిపారు.

గ్రూప్-2 అభ్యర్థులపై లాఠీచార్జీ

- ఎల్లుండి ఉద్యమం ఉధృతం చేస్తాం : అభ్యర్థుల హెచ్చరిక
- ప్రభుత్వం త్వరగా నిర్ణయం తీసుకోవాలి : కోదండరామ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్సీ) ఆధ్వర్యంలో ఈనెల 29,30 తేదీల్లో నిర్వహిస్తున్న గ్రూప్-2 రాతపరీక్షలను వాయిదా వేయాల్సిందేనని అభ్యర్థులు డిమాండ్ చేశారు. వరుస పరీక్షలు వద్దని, సన్నద్ధమయ్యేందుకు తగిన సమయమివ్వాలని కోరుతున్నారు. అయితే వాటిని వాయిదా వేయాలని కోరుతూ వారు చేపట్టిన టీఎస్‌పీఎస్సీ కార్యాలయం ముట్టడి ఉద్రిక్తతకు దారితీసింది. వివిధ జిల్లాల నుంచి వేలాదిగా అభ్యర్థులు తరలొచ్చారు. గ్రూప్-2 వాయిదా వేయాలంటూ ప్లకార్డులు పట్టుకుని పెద్దఎత్తున నినాదాలు చేశారు. టీఎస్‌పీఎస్సీ కార్యాలయంలోకి వెళ్లేందుకు యత్నించారు. ఈ సమయంలో పోలీసులకు, అభ్యర్థులకు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. దొరికిన వారిని దొరికినట్టుగానే అరెస్టు చేసి గోషామహల్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ప్రభుత్వం దిగొచ్చి పరీక్షలను వాయిదా వేసే వరకు నిరసనను విరమించేది లేదని అభ్యర్థులు స్పష్టం చేశారు. అయితే అభ్యర్థులు భారీగా హాజరు కావడంతో పోలీసులు వారిని చెదరగొట్టేందుకు లాఠీచార్జీ చేశారు. కొందరు అభ్యర్థులకు స్వల్పంగా గాయాలయ్యాయి. దీంతో అక్కడ పరిస్థితి ఘర్షణ వాతావరణానికి దారితీసింది. శాంతియుతంగా నిరసన చేపట్టిన అభ్యర్థులపై పోలీసులు లాఠీచార్జీ చేయడాన్ని పలువురు ఖండించారు. ఈ ఆందోళనకు టీజేఎస్ అధినేత కోదండరామ్, టీపీసీసీ అధికార ప్రతినిధి అద్దంకి దయాకర్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు బల్మూరి వెంకట్ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. టీఎస్‌పీఎస్సీ వద్ద నిర్వహించిన నిరసనలో వారు పాల్గొన్నారు.



టీఎస్‌పీఎస్సీ నిర్ణయమే కీలకం...

టీఎస్‌పీఎస్సీ కార్యదర్శి అనితా రామచంద్రన్, సభ్యుడు లింగారెడ్డిని ఏడుగురు గ్రూప్-2 అభ్యర్థులు కలిసి పలు విషయాలను చర్చించారు. ఈనెల ఒకటి నుంచి 23 వరకు గురుకుల బోర్డు పరీక్షలు, వచ్చేనెల 12 నుంచి అక్టోబర్ మూడో తేదీ వరకు జేఎల్ పరీక్షలతోపాటు, వచ్చేనెల 15న టెట్ రాతపరీక్షలున్నాయని అభ్యర్థులు వివరించారు. ఈ రెండు పరీక్షల వల్ల గ్రూప్-2 రాతపరీక్షలకు సన్నద్ధమయ్యేందుకు సమయం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. పరీక్షకు పరీక్షకు మధ్య కాలవ్యవధి ఉండేలా చర్యలు తీసుకుంటామనీ, అభ్యర్థులు అన్ని పరీక్షలకు సన్నద్ధమయ్యేలా వెసులుబాటు కల్పిస్తామంటూ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించారని గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో ఈనెల 29,30 తేదీల్లో నిర్వహించే గ్రూప్-2 రాతపరీక్షలను వాయిదా వేయాలని కోరారు. టీఎస్‌పీఎస్సీ చైర్మెన్ బి జనార్ధన్‌రెడ్డి అందుబాటులో లేరనీ, అభ్యర్థుల ఆందోళనకు సంబంధించిన సమాచారాన్ని ఆయనకు పంపించామని కార్యదర్శి అనితా రామచంద్రన్ అభ్యర్థులతో చెప్పారు. చైర్మెన్ వచ్చాక రెండు రోజుల్లో (48 గంటల్లో) నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. దీంతో అభ్యర్థులు ఆందోళనను విరమించారు.

ఆందోళనకు అనుమతి ఇచ్చిన డీసీపీ వెంకటేశ్వర్లు

టీఎస్‌పీఎస్సీ వద్ద గ్రూప్-2 అభ్యర్థుల ఆందోళనకు పోలీసుల అనుమతి లేదు. వారితో సెంట్రల్ జోన్ డీసీపీ వెంకటేశ్వర్లు మాట్లాడారు. ఆందోళన ఆపేయాలనీ, లేదంటే అందరినీ అరెస్ట్ చేస్తామంటూ హెచ్చరించారు. ఉదయం వచ్చిన కొందరు అభ్యర్థులను ముందస్తుగా అరెస్ట్ చేశామనీ, ఈ ఆందోళన విరమించకపోతే మిగతా వారినీ అరెస్ట్ చేస్తామని చెప్పారు. శాంతియుతంగా ధర్నా చేసుకుంటామమంటూ ఈ సందర్భంగా కోదండరాం చేసిన విజ్ఞప్తి మేరకు గంటపాటు అనుమతి ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం, టీఎస్‌పీఎస్సీపై నమ్మకం లేదని అభ్యర్థులు అన్నారు. మంత్రి కేటీఆర్ వచ్చి భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేదంటే గ్రూప్-2 రాతపరీక్షలను వాయిదా వేస్తున్నట్టు లిఖితపూర్వకంగా ప్రకటన ఇవ్వాల్సిందేనని పట్టుపట్టారు. అభ్యర్థులను చెదరగొట్టేందుకు పోలీసులు యత్నించారు. అయినా వెళ్లకపోవడంతో లాఠీచార్జీ చేశారు.

రెండు నెలలు వాయిదా వేయాలి : కోదండరామ్

గ్రూప్-2 రాతపరీక్షలను రెండు నెలలపాటు వాయిదా వేయాలని కోదండరామ్ ఆందోళన సందర్భంగా డిమాండ్ చేశారు. అభ్యర్థుల న్యాయమైన డిమాండ్‌పై రాష్ట్ర ప్రభుత్వం త్వరగా నిర్ణయం తీసుకోవాలని కోరారు. వరుసగా పరీక్షలను నిర్వహించడం వల్ల అభ్యర్థులు మానసికంగా ఒత్తిడికి లోనవుతారని అన్నారు. అభ్యర్థుల కోరిక మేరకు రెండు నెలల సమయమిచ్చి గ్రూప్-2 పరీక్షలను నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దీనిపై సీఎం కేసీఆర్ వెంటనే స్పందించి సానుకూల నిర్ణయం తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రియాజ్, పిల్లి సుధాకర్, విద్యార్థి జన సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మానసపల్లి అరుణ్ కుమార్, గోపి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

నేడు రాజకీయ నాయకులకు వినతిపత్రాలు

గ్రూప్-2 రాతపరీక్షలను వాయిదా వేయాలంటూ జిల్లాల్లో రాజకీయ పార్టీల నాయకులను శుక్రవారం కలిసి వినతిపత్రాలను సమర్పించాలని అభ్యర్థులు నిర్ణయించారు. శనివారం రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కలెక్టరేట్ల వద్ద శాంతియుతంగా నిరసన కార్యక్రమాలను చేపట్టి, కలెక్టర్లకు వినతిపత్రాలను సమర్పించనున్నారు. రాష్ట్ర ప్రభుత్వం, టీఎస్‌పీఎస్సీ నుంచి సానుకూల స్పందన రాకపోతే ఆదివారం నుంచి ఉద్యమాన్ని ఉధృతం చేయాలని అభ్యర్థులు భావిస్తున్నారు. అన్ని రాజకీయ పార్టీలనూ ఏకం చేసి అఖిలపక్షం ఆధ్వర్యంలో వివిధ దశల్లో ఉద్యమించేందుకు కార్యాచరణ రూపొందిస్తున్నారు.



పక్కా మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్

మహేష్ బాబు, త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబినేషన్‌లో రూపొందున్న మూడవ చిత్రం 'గుంటూరు కారం'. హారిక అండ్ హాసిని క్రియేషన్స్ పతాకంపై నిర్మాత ఎస్.రాధాకృష్ణ (చినబాబు) ఈ సూపర్ కాంబినేషన్‌లో ఈ చిత్రాన్ని భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు. మహేష్ బాబు పుట్టినరోజు సందర్భంగా స్టైలిష్ మాస్ అవతార్‌లో కనిపిస్తున్న మహేష్ సూపర్ మాస్ పోస్టర్‌లను చిత్ర బృందం విడుదల చేసింది.

ఈ పోస్టర్లలో మహేష్‌బాబు లుక్‌ని చూసి ఆయన అభిమానులు ఫుల్ ఖుషీ అవుతున్నారు. ఇప్పటికే సూపర్ స్టార్ కృష్ణ జయంతి సందర్భంగా మాస్ స్ట్రైక్ పేరుతో విడుదల చేసిన గ్లింప్స్ అద్భుతమైన స్పందనతో వైరల్‌గా మారింది. గ్లింప్స్‌కి తమన్ అందించిన నేపథ్య సంగీతం విశేషంగా ఆకట్టుకొని సినిమాపై అంచనాలను మరింత పెంచింది. అత్యంత విజయవంతమైన కలయికగా పేరు తెచ్చుకున్న త్రివిక్రమ్-తమన్ కాంబినేషన్ పై ఉన్న అంచనాలను దృష్టిలో పెట్టుకుని, తమన్ ఈ చిత్రానికి కూడా అద్భుతమైన సంగీతాన్ని అందించడానికి కృషి చేస్తున్నారు. ఈనెల ద్వితీయార్థంలో ఈ సినిమా షూటింగ్‌ని పునఃప్రారంభించనున్నారు. వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా జనవరి 12న ప్రపంచవ్యాప్తంగా భారీస్థాయిలో విడుదల చేయడానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. శ్రీలీల కథానాయికగా నటిస్తుండగా, మీనాక్షి చౌదరి మరో కథానాయికగా మహేష్‌బాబు సరసన మెరవబోతున్నారు.

నవచిత్రం

జైలర్.. బ్లాక్‌బస్టర్ హిట్


దిల్‌రాజు, సునీల్ నారంగ్

రజనీకాంత్ నటించిన యాక్షన్ ఎంటర్‌టైనర్ 'జైలర్'. నెల్సన్ దర్శకత్వంలో సన్ పిక్చర్స్‌పై కళానిధి మారన్ ప్రతిష్టాత్మకంగా నిర్మించిన ఈ చిత్రాన్ని తెలుగులో ఏషియన్ మల్టీప్లెక్స్ ప్రైవేట్ లిమిటెడ్, శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ గ్రాండ్‌గా విడుదల చేశాయి. గురువారం ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం అన్ని వర్గాల ప్రేక్షకులని అలరించి బ్లాక్ బస్టర్ విజయాన్ని అందుకుంది. ఈ నేపథ్యంలో నిర్వహించిన ఈ చిత్ర సక్సెస్‌మీట్‌లో నిర్మాత దిల్ రాజు మాట్లాడుతూ, 'జైలర్ చిత్రాన్ని తెలుగు రాష్ట్రాల్లో ఏషియన్ మల్టీప్లెక్స్ కలసి మేం విడుదల చేశాం. ప్రేక్షకులు, మీడియా, ఇండస్ట్రీ అన్ని వైపుల నుంచి రజనీకాంత్‌కి మళ్ళీ బ్లాక్ బస్టర్ హిట్ దక్కిందని చెబుతున్నారు. థియేటర్స్ నుంచి వస్తున్న రెస్పాన్స్ చూసి ఆంధ్రలో చాలా సెంటర్స్‌లో మాట్నీ నుంచి అదనంగా థియేటర్స్ యాడ్ అవుతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా ఈ చిత్రానికి యునానిమస్‌గా బ్లాక్‌బస్టర్ టాక్ వచ్చింది. ఏషియన్ మల్టీప్లెక్స్ ప్రైవేట్ లిమిటెడ్, మేము మొదటిసారి కలిసి విడుదల చేయడం, ఇంత పెద్ద విజయం సాధించడం చాలా ఆనందంగా ఉంది' అని అన్నారు.

'ఈ చిత్ర రైట్స్‌ని ఇచ్చిన సన్ పిక్చర్స్, కళానిధి మారన్‌కి ధన్యవాదాలు. ఈ సినిమా చాలా పెద్ద సూపర్ హిట్. సన్ పిక్చర్స్‌తో భవిష్యత్తులోనూ కలిసి పని చేయాలని కోరుకుంటున్నాం. ఇంత పెద్ద విజయాన్ని అందించిన ప్రేక్షకులకు కృతజ్ఞతలు' అని మరో నిర్మాత సునీల్ నారంగ్ చెప్పారు.

మంచి సోషల్ మెసేజ్‌తో గాండీవధారి అర్జున



వరుణ్ తేజ్ హీరోగా నటిస్తున్న హై వోల్టేజ్ యాక్షన్ అండ్ ఎమోషనల్ థ్రిల్లర్ 'గాండీవధారి అర్జున'. ప్రవీణ్ సత్తారు దర్శకత్వం వహిస్తున్నారు. సాక్షి వైద్య హీరోయిన్. ఈ చిత్రాన్ని ప్రపంచ వ్యాప్తంగా ఈనెల 25న భారీ రేంజ్‌లో విడుదల చేస్తున్నారు. ఈ నేపథ్యంలో గురువారం ఈ చిత్ర ట్రైలర్ రిలీజ్ ఈవెంట్‌ని మేకర్స్ ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా వరుణ్ తేజ్ మాట్లాడుతూ, 'మా సినిమా ట్రైలర్ అందరికీ నచ్చే ఉంటుందని అనుకుంటున్నాను. ప్రవీణ్ సత్తారు ఈ కథ చెప్పినప్పుడు బాగా నచ్చేసింది. ఓ ప్రాబ్లెమ్ గురించి సినిమా తీస్తున్నప్పుడు ఓ నటుడిగా ఇలాంటి సినిమా చేయటం నా బాధ్యతగా అనిపించింది. ట్రైలర్ చూసి యాక్షన్ మాత్రమే ఉంటుందని అనుకోవద్దు. దానికి మించి సినిమాలో చాలానే ఉన్నాయి. మంచి ఎమోషన్స్ ఉంటాయి. దేశానికి వచ్చే సమస్య ఏంటనేది చూపించాం. థియేటర్స్‌లో మీరు చూస్తే మన చుట్టూ ఇలా జరుగుతుందా అని అనుకుంటారు. అయితే ఇదేమీ స్పై మూవీ కాదు. ఇప్పటి వరకు నేను చేసిన సినిమాలకు పూర్తి భిన్నమైన సినిమా ఇది. ఈ సినిమా షూటింగ్‌ను ఎక్కువ భాగం విదేశాల్లో చేశాం. కథ డిమాండ్ మేరకే అలా చేయాల్సి వచ్చింది. ఫారిన్ కంట్రీస్‌లో షూటింగ్ చేయటం కొత్తేమీ కాదు. ఇందులో నేను బాడీగార్డ్ రోల్ చేశాను. అలాగనీ ఇదేమీ స్పై మూవీ కాదు. ఓ వారంలో జరిగే కథ ఇది. ' అని అన్నారు.'ఈ సినిమాలో మంచి సోషల్ మెసేజ్ ఉంది. యూరప్, అమెరికాల్లో షూటింగ్ చేశాం. సినిమా చాలా బాగా వచ్చింది. ప్రేక్షకులందరికీ నచ్చుతుందని అనుకుంటున్నాం. వరుణ్ తేజ్‌తో మేం చేసిన తొలి సినిమా 'తొలి ప్రేమ' మంచి హిట్ అయ్యింది. సాయితేజ్‌తో చేసిన 'విరూపాక్ష' కూడా మంచి హిట్ అయ్యింది. ఇప్పుడు 'గాండీవధారి అర్జున' కూడా మంచి హిట్ అవుతుంది' అని నిర్మాత బి.వి.ఎస్.ఎన్.ప్రసాద్ చెప్పారు.

దర్శకుడు ప్రవీణ్ సత్తారు మాట్లాడుతూ, "ట్రైలర్ మాదిరిగానే సినిమా కూడా బావుంటుంది. సినిమాలో మంచి ఎమోషన్స్ ఉంటాయి. భూమిపై ఉన్న వనరులను మన ఇష్టానుసారం వాడేస్తున్నాం. భవిష్యత్ తరాల గురించి మనం ఆలోచించటం లేదు. గ్లోబల్ వార్మింగ్ గురించి జనరలైజ్ చేసి సినిమాను తెరకెక్కించాం' అని తెలిపారు.

'ఇందులో నటించే అవకాశం ఇచ్చిన బాపినీడుకి, బి.వి.ఎస్.ఎన్.ప్రసాద్‌కి, అలాగే డైరెక్టర్ ప్రవీణ్ సత్తారుకి థ్యాంక్స్. నన్ను అద్భుతంగా సిల్వర్ స్క్రీన్‌పై చూపించారు. వరుణ్ తేజ్ మంచి కోస్టార్. సినిమాను థియేటర్స్‌లో చూసి ఎంజాయ్ చేయండి' అని హీరోయిన్ సాక్షి వైద్య చెప్పారు. ఆర్ట్ డైరెక్టర్ కామేష్ మాట్లాడుతూ, 'ఈ 'సినిమాలో వర్క్ చేయటం హ్యాపీగా ఉంది. ఆర్ట్ డైరెక్షన్‌కి మంచి స్కోప్ ఉన్న స్క్రిప్ట్ ఇది' అని అన్నారు.

భిన్న కాంబినేషన్‌లో నయా సినిమా షురూ


సిద్దు జొన్నలగడ్డ, అల్లు అరవింద్

'డీజే టిల్లు' వంటి బ్లాక్ బస్టర్‌తో తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు సొంతం చేసుకున్న హీరో సిద్దు జొన్నలగడ్డ. ఆయన హీరోగా ప్రముఖ నిర్మాణ సంస్థ ఎస్‌వీసీసీ బ్యానర్‌పై రూపొందుతున్న 37వ సినిమా గురువారం లాంఛనంగా ప్రారంభమైంది.

బాపినీడు.బి సమర్పణలో బొమ్మరిల్లు భాస్కర్ దర్శకుడిగా ఈ సినిమాను సీనియర్ నిర్మాత బి.వి.ఎస్.ఎన్.ప్రసాద్ నిర్మిస్తున్నారు. హీరోపై చిత్రీకరించిన ముహూర్తపు సన్నివేశానికి నిర్మాత అల్లు అరవింద్ క్లాప్ కొట్టగా, మరో నిర్మాత దిల్ రాజు కెమెరా స్విచ్ ఆన్ చేశారు. ఈ కార్యక్రమానికి మైత్రీ మూవీ మేకర్స్ రవిశంకర్, యువీ క్రియేషన్స్ వంశీ, దామోదర్ ప్రసాద్, నందినీ రెడ్డి, రాధా మోహన్, కార్తీక్ వర్మ, సుబ్బు, మిర్యాల రవీందర్ రెడ్డి, కోన వెంకట్, నీరజ కోన తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్మాత బి.వి.ఎస్.ఎన్.ప్రసాద్ మాట్లాడుతూ, 'భాస్కర్ డైరెక్టర్‌గా సిద్ధు జొన్నలగడ్డతో మా బ్యానర్‌లో సినిమా చేయటం ఎంతో హ్యాపీగా ఉంది. అన్ని వర్గాల ప్రేక్షకులను మెప్పించే సినిమా ఇది. హీరోయిన్, ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలను త్వరలోనే తెలియజేస్తాం' అని చెప్పారు. ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ: సాయి ప్రకాష్, పొడక్షన్ డిజైనర్: అవినాష్ కొల్ల.

2019 ప్రపంచకప్ మిగిల్చిన గాయాలు ఇంకా తాజాగానే ఉన్నాయి. నం.4 బ్యాటర్ ఎంపికలో సెలక్షన్ కమిటీ, జట్టు మేనేజ్‌మెంట్ చేసిన తప్పిదం అత్యుత్తమ జట్టుకు టైటిల్‌ను దూరం చేసింది. నాలుగేండ్లు గడిచినా.. భారత క్రికెట్‌లో ఎటువంటి మార్పు లేదు. మిడిల్ ఆర్డర్ బ్యాటింగ్‌లో అత్యంత కీలకమైన నాల్గో స్థానంలో ఎవరు ఆడతారనే ప్రశ్నకు సమాధానమే కరువైంది. శ్రేయస్ అయ్యర్, కెఎల్ రాహుల్ గాయాల నుంచి కోలుకుంటున్న క్రమంలో.. ఆసియా సహా వరల్డ్‌కప్‌కు యువ బ్యాటర్ తిలక్ వర్మను నం.4 బ్యాటర్‌గా ఎంచుకోవాలనే డిమాండ్లు ఆసక్తి రేపుతున్నాయి. ఈ సందర్భంలో.. భారత కెప్టెన్ రోహిత్ శర్మ నం.4 బ్యాటర్‌పై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

ఏండ్లుగా వేధిస్తున్న సమస్య!

- నం.4 బ్యాటర్‌పై రోహిత్ శర్మ
- ఆసక్తికరంగా ఆసియా కప్ సెలక్షన్

నవతెలంగాణ-ముంబయి



యువరాజ్ తర్వాత!

'భారత జట్టులో నం.4 బ్యాటర్ సమస్య ఇప్పటిది కాదు. యువరాజ్ సింగ్ వీడ్కోలు అనంతరం ఆ స్థానంలో సరైన ఆటగాడే కరువయ్యాడు. సుదీర్ఘ కాలంగా ఈ సమస్య భారత్‌ను వేధిస్తుంది. యువీ తర్వాత నాల్గో స్థానంలో కొంతమందికి అవకాశాలు కల్పించినా.. ఎవరూ నిలదొక్కుకోలేదు. కొంతకాలంగా భారత్‌కు నం.4 బ్యాటర్‌గా శ్రేయస్ అయ్యర్ ఆడుతున్నాడు. నిజానికి శ్రేయస్ ఆకర్షణీయ గణాంకాలు నమోదు చేశాడు. దురదృష్టశావత్తు అతడు గాయపడ్డాడు. దీంతో ఈ సమస్య మళ్లీ మొదటికొచ్చింది. ఈ స్థానంలో కొత్తవారికి అవకాశాలు ఇవ్వటం నిత్యకృత్యంగా మారింది' అని రోహిత్ శర్మ అన్నాడు.

ఊహాకందని గాయాలు

'గత నాలుగైదేండ్లలో గాయపడే క్రికెటర్ల సంఖ్య, శాతం విపరీతంగా పెరిగింది. ఇది మరీ ఎక్కువ. కీలక ఆటగాళ్లు గాయాలతో అందుబాటులో లేనప్పుడు.. ఇతర క్రికెటర్లతో ప్రయోగాలు చేయటం మినహా మరో మార్గం లేదు. నం.4 స్థానంలో సైతం జరుగుతున్నది అదే. నేను కెప్టెన్ కాకముందు సైతం ఇదే పరిస్థితి. నేను జట్టులో సీనియర్ సభ్యుడిగా పరిస్థితులు చూస్తూనే ఉన్నాను. గాయాలు, ఫామ్, ఫిట్‌నెస్ వంటి కారణాలతో ఎంతో మంది క్రికెటర్లు జట్టులో వచ్చి వెళ్లారు' అని రోహిత్ తెలిపాడు.

ఎవరికీ గ్యారంటీ లేదు

'భారత జట్టులో ఏ ఆటగాడు ఆటోమెటిక్ సెలక్షన్ కాదు. కెప్టెన్‌గా నా ఎంపిక సైతం అంతే. ఎవరికీ జట్టులో చోటు గ్యారంటీ లేదు. ఏది ఏమైనా.. నీకు జట్టులో చోటు ఖాయమైని మేము ఎవరితోనూ చెప్పము. విండీస్‌తో వన్డే సిరీస్ సహా ఇటీవల బాగా ఆడుతున్న కొంత మంది క్రికెటర్లకు జట్టులో తమ చోటుపై నమ్మకం ఉండొచ్చు. ఆసియా కప్‌కు జట్టును ఎంపిక చేసేందుకు రానున్న రోజుల్లో సెలక్షన్ కమిటీ సమావేశం ఉంటుంది. అక్కడ పలు స్థానాలకు ఆటగాళ్లకు ఎంపికపై ఆసక్తికర చర్చ ఉంటుంది. నిజాయితీగా చెబుతున్నా.. ఏ ఆటగాడు సైతం జట్టులో ఆటోమెటిక్‌గా చోటు సాధించలేడు. ప్రతి ఒక్కరు తమ స్థానం కోసం పోటీపడాల్సిందే' అని రోహిత్ కుండబద్దలు కొట్టాడు.

ఫిట్‌గా ఉంటే హ్యాపీ!

'శ్రేయస్ అయ్యర్, కెఎల్ రాహుల్ నాలుగు నెలలుగా ఎటువంటి క్రికెట్ ఆడలేదు. ఎన్‌సీఏలో రిహాబిలిటేషన్‌లో ఉన్నారు. పూర్తి ఫిట్‌నెస్ సాధించేందుకు, మ్యాచ్‌కు ఫిట్‌గా ఉండేందుకు ఆ ఇద్దరు ఎంతో శ్రమిస్తున్నారు. ఇప్పుడే జట్టుపై ఏ నిర్ణయానికి రాలేదు. ఏం జరుగుతుందో చూద్దాం. శ్రేయస్, రాహుల్ అనుకున్న సమయానికి ఫిట్‌నెస్ సాధించటమే ప్రధానం, అదే మాకు హ్యాపీ' అని కెప్టెన్ పేర్కొన్నాడు.

కూర్పు కుదరాలి

'2023 వన్డే వరల్డ్‌కప్ ముంగిట ఆసియా కప్ సవాల్ ఉంది. ఆసియా కప్‌లో నాణ్యమైన జట్లను ఎదుర్కొనే అవకాశం లభించింది. ఆసియా కప్‌లో పరీక్షించాల్సిన పేర్లు కొన్ని ఉన్నాయి. ప్రపంచకప్‌లో ఏ కాంబినేషన్లతో వెళ్లటం సరైనదో చూడాలి. ఆసియా కప్, ప్రపంచకప్ నెగ్గటమే మా లక్ష్యం. కానీ ఇదే సమయంలో సమాధానం దొరకాల్సిన ప్రశ్నలు సైతం ఉన్నాయి. ఆసియా కప్‌లో నాణ్యమైన జట్లపై ఒత్తిడిలో ఆడాలని కోరుకుంటున్నాను' అని రోహిత్ శర్మ తెలిపాడు.

హైదరాబాద్ డబుల్ హ్యాట్రిక్

న్యూఢిల్లీ : ప్రొ పంజా లీగ్‌లో కిరాక్ హైదరాబాద్ డబుల్ హ్యాట్రిక్ సాధించింది. గురువారం కోచి కెడి'ఎస్‌పై 12-11తో గెలుపొందిన కిరాక్ హైదరాబాద్ వరుసగా ఆరో విజయం నమోదు చేసింది. ఓవరాల్‌గా సీజన్లో 9 మ్యాచుల్లో ఏడింట గెలుపొందిన కిరాక్ హైదరాబాద్ సెమీఫైనల్ బెర్త్ దాదాపు ఖాయం చేసుకుంది.

ఐస్ స్కేటర్లకు శాట్స్ చైర్మెన్ అభినందన



హైదరాబాద్ : ఐస్ స్కేటింగ్ ఆసియా చాంపియన్‌షిప్స్‌కు ఎంపికైన తెలంగాణ ఐస్ స్కేటర్లను శాట్స్ చైర్మెన్ డాక్టర్ ఆంజనేయ గౌడ్ అభినందించారు. ఆదిత్య, శివ, విష్ణులు ఆగస్టు 31 నుంచి బ్యాంకాక్‌లో జరుగనున్న ఆసియా చాంపియన్‌షిప్స్‌లో పాల్గొననున్నారు. అంతకుముందు, దక్షిణ కొరియాలో శిక్షణ శిబిరానికి హాజరు కానున్నారు.

ఆటలు

25 నుంచి వరల్డ్‌కప్ టికెట్లు


- ఐదు దశల్లో భారత్ మ్యాచ్‌ల టికెట్లు



న్యూఢిల్లీ : 2023 ఐసీసీ వన్డే వరల్డ్‌కప్‌లో తొమ్మిది మ్యాచులను రీ షెడ్యూల్ చేసిన ఐసీసీ, బీసీసీఐ.. అభిమానులు ఎదురుచూ స్తున్న టికెట్ల అమ్మకాల షెడ్యూల్‌ను ప్రకటించింది. అక్టోబర్ 5న వరల్డ్‌కప్ ఆరంభ మ్యాచ్ జరుగనుండగా.. సరిగ్గా 41 రోజుల ముందు టికెట్లు అందుబాటులోకి రానున్నాయి. భారత్ మినహా ఇతర జట్ల మ్యాచుల (వార్మప్, మెయిన్) టికెట్లు ఆగస్టు 25 నుంచి అందుబాటులోకి వస్తాయి. ఇక భారత్ మ్యాచుల టికెట్లు ఐదు దశల్లో వెబ్‌సైట్‌లో ఉంచనున్నారు. ఆగస్టు 30న వార్మప్ మ్యాచులు (గువహటి, తిరువనంతపురం), 31న ఆస్ట్రేలియా, అఫ్గనిస్థాన్, బంగ్లాదేశ్ మ్యాచుల టికెట్లు.. సెప్టెంబర్ 1న న్యూజిలాండ్, ఇంగ్లాండ్, శ్రీలంకతో మ్యాచుల టికెట్లు.. 2న దక్షిణాఫ్రికా, నెదర్లాండ్స్ మ్యాచ్ టికెట్లు.. 3న పాకిస్థాన్‌తో మ్యాచ్ టికెట్లు అమ్మకానికి పెట్టనున్నారు. ప్రపంచకప్ సెమీఫైనల్, ఫైనల్ టికెట్లు సెప్టెంబర్ 15 నుంచి అభిమానులకు అందుబాటులోకి రానున్నాయి. ఈ మేరకు ఐసీసీ గురువారం ఓ ప్రకటనలో తెలిపింది.

సింధుకు తొలి రౌండ్లో బై

- ప్రపంచ చాంపియన్‌షిప్స్ డ్రా విడుదల



కౌలాలంపూర్ : బిడబ్ల్యూఎఫ్ ప్రపంచ చాంపియన్‌షిప్స్‌లో భారత్ నుంచి 16 మంది షట్లర్లు పోటీపడుతున్నారు. మహిళల సింగిల్స్‌లో పి.వి సింధు, మెన్స్ సింగిల్స్‌లో ప్రణయ్, శ్రీకాంత్, లక్ష్యసేన్ బరిలో నిలువగా.. మిగతా షట్లర్లు డబుల్స్ విభాగాల్లో ఆడనున్నారు. 2019 చాంపియన్ సింధుకు తొలి రౌండ్లో బై లభించగా.. క్వార్టర్స్ దారిలో ఒకుహర, రచనోక్ సహా వరల్డ్ నం.1 అన్ సెయాంగ్ ఎదురు కానున్నారు. మెన్స్ సింగిల్స్‌లో ప్రణయ్, సేన్, శ్రీకాంత్‌లకు కఠిన డ్రా ఎదురైంది. ఆరంభం నుంచీ నాణ్యమైన షట్లర్లతో పోటీపడనున్నారు. మెన్స్ డబుల్స్‌లో సాత్విక్, చిరాగ్ జోడి.. ఉమెన్స్ డబుల్స్‌లో ట్రెసా, గాయత్రిలకు సైతం తొలి రౌండ్లో బై లభించింది. మిక్స్‌డ్ డబుల్స్‌లో సిక్కిరెడ్డి, రోహన్ పోటీపడుతున్నారు. ప్రపంచ చాంపియన్‌షిప్స్ ఆగస్టు 21 నుంచి 27 వరకు డెన్మార్క్‌లోని కోపెన్‌హేగన్‌లో జరుగనున్నాయి. 55 దేశాల నుంచి 375 మంది షట్లర్లు ఐదు విభాగాల్లో మెడల్స్ వేటలో పోటీపడుతున్నారు.

శతజయంతికైనా కాళోజీ పనులు పూర్తయ్యేనా..?



ఎనిమిదేండ్లుగా నత్తనడక

- రూ.70కోట్లకు పెరిగిన అంచనా వ్యయం
- సెప్టెంబర్ 9 నాటికి పూర్తిచేయాలని ప్రభుత్వం ఆదేశం

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

రవీంద్రభారతిని తలదన్నేలా కాళోజీ కళాక్షేత్రాన్ని నిర్మిస్తామని చెప్పిన సీఎం.. ఎనిమిదేండ్లయినా పూర్తి కాకపోవడం విమర్శలకు తావిస్తోంది. ప్రజా కవి కాళోజీ నారాయణరావు పేరిట హన్మకొండలో నిర్మిస్తున్న కాళోజీ నారాయణరావు కళా వేదిక నిర్మాణం పనుల్లో తాజాగా వేగం పెరిగింది. సెప్టెంబర్ 9వ తేదీన ప్రజా కవి కాళోజీ నారాయణరావు శతజయంతోత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఆ లోపు పనులు పూర్తి చేయాలని మంత్రి కేటీఆర్ దిశానిర్దేశం చేశారు. ఎనిమిదేండ్లుగా కాని పనులు నెలలోపులోనే మిగతా పనులు ఎలా పూర్తవుతాయన్నది ప్రశ్న. 2014లో సీఎం కేసీఆర్ రూ.50 కోట్ల అంచనా వ్యయంతో ఈ కళా వేదిక నిర్మాణానికి శంకుస్థాపన చేయగా, 2016లో పనులు ప్రారంభించారు. రవీంద్రభారతిని తలదన్నేలా కాళోజీ కళాక్షేత్రాన్ని నిర్మిస్తామని ఆనాడు సీఎం ప్రకటించారు. తొలుత ఏడాదిలోపు పనులు పూర్తి చేస్తామని ప్రకటించినా.. అనంతరం 2018లో ఈ పనులు పూర్తి చేస్తామన్నారు. అయినా ఇప్పటికీ పనులు పూర్తి కాలేదు. దీనికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి నిధులు విడుదల కాకపోవడమే ప్రధాన కారణం. తొలుత తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (టీఎస్‌టీడీసీ)కు కళా వేదిక పనులు అప్పగించగా.. నిధులు లేక చేతులెత్తేయడంతో కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (కుడా) నుంచి రూ.10 కోట్లు కేటాయించారు. ఇప్పుడు కుడాకే నిర్మాణ బాధ్యతలు అప్పగించారు. కాగా, నిధుల లేమితో పనులు ఆలస్యం అవ్వడంతో ప్రస్తుతం అంచనా వ్యయం రూ.70కోట్లకు పెరిగింది.

ఇటీవల జరిగిన వర్షాకాల శాసనసభ సమావేశాల ముగింపు రోజు.. ఉమ్మడి వరంగల్ జిల్లా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో మంత్రి కేటీఆర్ సమావేశం నిర్వహించి కాళోజీ కళావేదికను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. సెప్టెంబర్ 9వ తేదీన ప్రజాకవి కాళోజీ జయంతి సందర్భంగా శతజయంతోత్సవాలను ఏడాది పాటు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తున్నట్టు సమాచారం. ఈ నేపథ్యంలో అదేరోజూ కళా వేదికను ప్రారంభించాలన్న కేటీఆర్ ఆదేశంతో జిల్లా అధికార యంత్రాంగం యుద్ధప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని కసరత్తు చేస్తోంది. ప్రజాకవి కాళోజీ పేరును తెలంగాణ ఉద్యమంలో వినియోగించుకున్న సీఎం కేసీఆర్ తన మాటను నేటికీ నిలబెట్టుకోకపోవడంతో కళాకారులు, కవులు, మేధావులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (టీఎస్‌టీడీసీ) ఆధ్వర్యంలో 4.5 ఎకరాల్లో రూ.50 కోట్లతో 2016 జనవరిలో పనులు ప్రారంభమయ్యాయి. 4 అంతస్తుల్లో 32 వేల చదరపు అడుగుల విస్తీర్ణంతో నిర్మాణం చేపట్టాల్సి ఉంది. ఇందులో ఆర్ట్ గ్యాలరీ, లైబ్రరీ, మ్యారేజీ హాలు, లెక్చర్ హాలు, గ్రీన్ రూమ్, రిహార్సల్స్ రూమ్‌తో పాటు 1100 మంది సీటింగ్ కెపాసిటీతో ఆడిటోరియం నిర్మాణానికి డిజైన్ చేశారు.

రూ.70 కోట్లకు పెరిగిన అంచనా వ్యయం

2014లో రూ.50 కోట్ల అంచనా వ్యయంతో పనులు ప్రారంభం కాగా, నిర్మాణంలో తీవ్ర జాప్యం జరగడంతో తాజాగా దీని అంచనా వ్యయం రూ.70 కోట్లకు పెరిగింది. టీఎస్‌టీడీసీ ఆధ్వర్యంలో తొలుత శ్రీకో ప్రాజెక్ట్స్ లిమిటెడ్ కంపెనీ ఈ పనులు చేపట్టగా.. రాష్ట్ర ప్రభుత్వం రూ.10 కోట్లు విడుదల చేసింది. అనంతరం కాంట్రాక్టర్ చేసిన పనులకు ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడంతో అర్ధాంతరంగా పనుల నుంచి తప్పుకోవడంతో పనులు నిలిచిపోయాయి. కరోనాతో మరో రెండేండ్లు ఆగిపోవడంతో ప్రతిష్టంభన నెలకొంది. కరోనా తర్వాత బృందావన్ కన్‌స్ట్రక్షన్స్ కంపెనీ ఈ పనులు చేపట్టింది. ఈ దశలో 'కుడా' నుంచి రూ.10 కోట్లు కళావేదిక పనులకు బదిలీ చేయడంతో మళ్లీ పనులు ప్రారంభమయ్యాయి. దాంతో ఆ నిర్మాణాన్ని పూర్తి చేసే బాధ్యతను కూడాకే ప్రభుత్వం అప్పగించింది. రాష్ట్ర ప్రభుత్వం కేవలం రూ.10 కోట్లు ఇచ్చి చేతులు దులుపుకోవడంతో 'కుడా' కూడా ఈ ప్రాజెక్టును పూర్తి చేయడానికి ధైర్యం చేయలేక వెనక్కు తగ్గినట్టు సమాచారం. తాజాగా కాళోజీ శతజయంతి నిర్వహించనుండటంతో కళావేదిక ప్రాజెక్టును సత్వరమే పూర్తి చేయకపోతే ఎన్నికల ముందు విమర్శలకు గురికావాల్సి వస్తుందని ప్రభుత్వం వడివడిగా పనులు చేపట్టినట్టు విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

Printed And Published By Nandayala Narsimha Reddy On Behalf Of Navatelangana Printers Private Limited, Printed At Nava Telangana Printers Private Limited Near Manair Hanuman Temple, Godavarikhani Bypass Road, Housing Board Colony, Karimnagar-505001, Telangana State, Published At Navatelangana Printers Private Limited, Near Manair Hanuman Temple, Godavarikhani Bypass Road, Housing Board Colony, Karimnagar-505001, Telangana State. Editor : R.Sudha Bhaskar. TEL TEL/2015/60887.